RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 21 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, మే, 6, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## భారత్-పాక్ ఉద్రిక్తతలు.. ప్రధాని మోడీతో

# రక్షణశాఖ కార్యదర్శి కీలక భేటీ



- భారత్- పాకిస్తాన్ మధ్య భగ్గుమంటున్న సంబంధాలు..
- ప్రధాని మోడీతో రక్షణ శాఖ కార్యదర్శి కీలక సమావేశం..
- రెండు రోజుల వ్యవధిలోనే 3వ సారి రక్షణశాఖతో ప్రధాని మోడీ భేటీ..
- పహల్గామ్ దాడి అనంతరం భద్రతా పరిస్థితి, సైనిక సన్నద్ధతపై చర్చ
- పశ్చిమ సరిహద్దుల్లో తాజా పరిస్థితిని వివరించిన రక్షణ కార్యదర్శి
- పాకిస్తాన్ నుంచి కొనసాగుతున్న కాల్పుల విరమణ ఉల్లంఘనలు
- ఇప్పటికే పాక్‌పై పలు దౌత్యపరమైన చర్యలు చేపట్టిన భారత్

**న్యూఢిల్లీ,మే,5:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్- పాకిస్తాన్ దేశాల మధ్య సంబంధాలు భగ్గుమంటున్నాయి. అలాగే, తదుపరి చర్యలపై కేంద్ర ప్రభుత్వం పలు కీలక సమావేశాలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ భేటీ అయ్యారు. ఈ సమావేశంతో కేవలం రెండు రోజుల వ్యవధిలోనే ప్రధాన మంత్రి- రక్షణ శాఖ ఉన్నతాధికారుల మధ్య జరిగిన మూడవ అత్యున్నత స్థాయి మీటింగ్ అని చెప్పొచ్చు. అయితే, పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భం గా ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళా లకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు ప్రధాని మోడీ. లక్ష్యాలు, దాడి సమయం త్వరలోనే నిర్ణయిస్తామని సీసీఎస్ తెలిపింది. తాజాగా, యూపీలోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యా సాలను కొనసాగించింది. ఇక, వరుసగా నౌకాదళాధి పతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి, తర్వాత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్.. మోడీతో సమావేశం నిర్వహించారు.

## సమరం కాదు.. సమయ స్ఫూర్తి అవసరం

- 'సమరం' అంటూ పోరాటానికి దిగుతారంటే ఆ పోరాటం ఎవరి మీద?
- విషయం ఏమైనా ఉంటే చర్చకు రండి, ప్రజల మీద యుద్ధం చేయవద్దు - సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మే,5, తెలంగాణ పత్రిక:** హైదరాబాద్‌లో ప్రముఖ ఛానెల్ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేసారు. ముఖ్యంగా ఉద్యోగ సంఘాల నేతల హెచ్చరికలపై తీవ్రంగా స్పందించారు. ఉద్యోగ సంఘాల నేతలు ప్రకటించిన ఆందోళనలపై ఆగ్రహంవ్యక్తం చేసిన సీఎం,ఈ సమరాలు ప్రజల మీదే అవుతాయని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు మూడున్నర లక్షల మంది, మీరు చేపట్టిన సమరం 97 శాతం ప్రజల మీదేనా?అంటూ ప్రశ్నించారు.ఉద్యోగులకు జీతాలు లేకపోతే ప్రభుత్వం ముందుగానే చొరవ తీసుకుని చెల్లింపులు ప్రారంభించిందని అన్నారు. పదవీకాలాన్ని 61ఏళ్లకు పెంచాం,కానీఅందుకు అనువైనలాభాలు ఇవ్వకుండాఉండేందుకు కాకుండా, ఉద్యోగుల ప్రయోజనాల కోణంలోనే ఆ నిర్ణయంతీసుకున్నాంఅని వివరించారు.ఉద్యోగులకు బకాయిలుగాఉన్న 9వేల కోట్ల రూపాయలను గత ప్రభుత్వాల వల్ల పెండింగ్ అయ్యాయని ఆయన గుర్తు చేశారు.

## తెలంగాణలో మరిన్ని జాతీయ రహదారులు

2లక్షల కోట్ల రూపాయల పనులు చేపడతాం - ఎక్కడైతే చీకటి ఉందో అక్కడ దీపం వెలిగించాలి - కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**సిర్పూర్ కాగజ్‌నగర్,మే05 :** కొమరంభీం జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్‌లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర మంత్రినితిన్ గడ్కరీ అందరికీ నమస్కారం.. బాగున్నారా.. అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. పండిట్ దీన్ దయాళ్ గారి సామాజిక చింతన మాకు ఆదర్శం.. మీజిల్లాకు రావడం చాలా ఆనందంగా ఉంది నాకు మీసమస్యలువినే అవకాశం కలిగింది.. ఎక్కడైతే చీకటి ఉందో అక్కడ దీపం వెలిగించాలి..గడ్చిరోలి జిల్లాలో ఒకప్పటి పరిస్థితి వేరు కానీ ఇపుడు పరిస్థితులు మారుతున్నాయి..పేదవారికి కూడు, గూడు, గుడ్డఅవసరం మేము దానికోసం పని చేస్తాం..ప్రతి యువకుడు ఉపాధి పొందాలి.. నేను అగ్రికల్చర్ సైన్సులో పని చేసినందుకు 13 డాక్టరేట్ పొందాను.. ఏ ఊరిలో అయితే బావిలో ఒక గంట నీరు వచ్చేదో అదే ఊరిలో ఇపుడు 12 గంటలు నీరు సరఫరా అవుతుంది.. డబ్బులు డిపాజిట్ చేసినట్టు నీరు కూడా డిపాజిట్ చేయవచ్చు.



## రాష్ట్ర ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదు...

# సర్వే మాత్రమే జరిపింది: బండి

**గోదావరిఖని,మే,5, తెలంగాణ పత్రిక:** గోదావరిఖనిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటనలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వివిధఅంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా నక్సల్స్, కాంగ్రెస్ పార్టీ వైఖరి, కులగణన తదితర అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మంత్రి బండి సంజయ్ మాట్లాడు తూ.. నక్సల్స్ సానుభూతిపరులు హరగోపాల్, వరవరరావు సాధించిందేమిటి? అంటూ ప్రశ్నించారు. వారు దశాబ్దాలుగా నక్సల్స్ పక్షాన నిలబడి, అమాయకుల చావులకు కారణమైన విధానాలకుమద్దతు ఇస్తున్నారు. ఆ చావులకు మీరు ఏమి సమాధానం చెబుతారు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, మావోయిస్టులపై కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న వైఖరిని ఆయన తీవ్రంగా విమర్శించారు.



## ఉజ్జయిని మహాకాళేశ్వర ఆలయంలో అగ్నిప్రమాదం..

**ఉజ్జయిని,మే05:** మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని లో నెలకొన్ని ప్రపంచ ప్రఖ్యాత మహాకాళేశ్వర్ ఆలయంలో సోమవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం చెలరేగింది. దట్టమైన పొగలు సుమారు కిలోమీటరు వరకూ వ్యాపించడంతో చుట్టుపక్కల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఆలయ శంఖ ద్వారం, సిసీటీవీ కంట్రోల్ రూమ్‌కు పైనున్న రూఫ్ వద్ద మంటలు చెలరేగగా, ఆప్రాంతంలో ఏర్పాటు చేసిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ సిస్టమ్ పూర్తిగా మంటల్లో కాలిపోయింది. హుటాహుటిన నాలుగు అగ్నిమాపక శకటాలు ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేశాయి. మంటలు పూర్తిగా చల్లారారని, ప్రమాదంలో ఎవరూ మరణించినట్టు సమాచారం లేదనిఅధికారులు తెలిపారు.అగ్నిమాపక శకటాలు సుమారు 20 నిమిషాల్లో మంటలను అదుపు చేశాయి. ఆలయం సీసీటీవీ కంట్రోల్ రూమ్‌పైన ఉంచిన బ్యాటరీ నుంచి మంటలు వచ్చాయని, బ్యాటరీ తీవ్రంగా వేడెక్కడం, లోపం తలెత్తడంతో మంటలు వచ్చినట్టు తెలుస్తోందని ఆలయ నిర్వహకులు ప్రథమ్ కౌశిక్ తెలిపారు. ఎయిర్ క్వాలిటీ మేనిజేమెంట్ సిస్టం పూర్తిగా ధ్వంసమైనట్టు చెప్పారు.

## ఉగ్రవాదాన్ని పెంచి పోషించే పాక్: నిర్మలా సీతా రామన్



**న్యూఢిల్లీ,మే05:** పెహల్‌గామ్ దాడి తర్వాత ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌పై భారత్ తీవ్ర ఆగ్రహంతో ఉంది. దాయాది దేశానికి తగిన బుద్ధి చెప్పాలని భావించిన భారత ప్రభుత్వం అందుకు తగినట్టుగానే కఠిన చర్యలు తీసుకుంది. ఇదే సమయంలో అంతర్జాతీయ వేదికపైనా పాక్ బుద్ధిని బయటపెట్టాలని, ఎప్పటికప్పుడు కుట్రకు దిగే పాక్‌ను అన్ని రకాలుగా ఒంటరిని చేసేందుకు అవసరమైన నిర్ణయాలు తీసుకుంటోంది పరమేశ్వరన్ అయ్యర్‌ను తాత్కాలికంగా బాధ్యతలు చేపట్టాలని కోరింది. తాజాగా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ సైతం ఆసియా అభివృద్ధి బ్యాంక్(ఏడీబీ) అధ్యక్షుడిని కలిసి పాక్‌కు అందించే నిధుల్లో కోత విధించాలని కోరినట్టు సోమవారం ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఏడీబీ అధ్యక్షుడు మసాటో కందాతో పాటు, ఇటాలియన్ ఆర్థిక మంత్రి జియాన్‌కార్లో గియోర్గెట్టిని కూడా కలిసిన నిర్మలా సీతారామన్, ఇదే అంశంపై భారత్ డిమాండ్‌ను వినిపించారు.


## సిరిసిల్లలో కంపించిన భూమి




- కరీంనగర్ సహా పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు.. ఉలిక్కిపడ్డ జనం
- తెలంగాణలోని పలు ఉత్తర జిల్లాల్లో భూప్రకంపనలు
- కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, నిర్మల్, పెద్దపల్లిలో ప్రభావం
- కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో జనం ఆందోళన
- భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన స్థానికులు

# వక్ఫ్ చట్టంపై పిటిషన్లు..

## విచారణ వాయిదా వేసిన సుప్రీంకోర్టు..




**న్యూఢిల్లీ,మే05:** కేంద్రం కొత్తగా తీసుకువచ్చి వక్ఫ్ (సవరణ) చట్టం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈ కేసు విచారణను మే 15న జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఎదుట ప్రస్తావించాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. త్వరలోనే జస్టిస్ బీఆర్ గవాయ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పిటిషన్లు కొత్త సీజేఐ ధర్మాసనం ఎదుట విచారించాలని నిర్ణయించింది.

## అందాల భామలను కాదు ..

# అన్నదాతలను ఆదుకోండి

## హరీశ్ రావు చురకలు..



**హైదరాబాద్, మే,5, తెలంగాణ పత్రిక:** అకాల వర్షాలతో మార్కెట్లో వంద లారీలు ధాన్యం తడిసిపోయి ఉన్నాయని, వడ్ల కుప్పల మీదనే రైతులు ప్రాణాలు వదులుతున్నారని మాజీ మంత్రి, బిఆర్ ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఇప్పటికే ఐదుగురు రైతులు ధాన్యపు కుప్పల మీదనేప్రాణాలు వదిలారన్నారు. ఇవి సాధారణ మరణాలు కావని, ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. సిద్ధిపేట మార్కెట్ యార్డ్ లో పర్యటించారు. తడిచిన దాన్యాన్ని పరిశీలించారు. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ, తడిచిన ధాన్యం వెంటనే కొనాలని డిమాండ్ చేశారు.


## తెలంగాణ ప్రభుత్వానికి షాక్..




## సమ్మెలోకి ప్రభుత్వ ఉద్యోగులు..!?

- పెండింగ్ బిల్లులు, పీఆర్సీ,పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్.
- పెండింగ్ లో ఉన్న 57 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి...

## రాజీవ్ యువ వికాసం





సిబిల్ లేకపోతే లోన్ రానట్లేనా..?

## ఇప్పుడిప్పుడే ఆర్టీసీ

# కోలుకుంటోంది

## సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడుతారు: మంత్రి పొన్నం



**హైదరాబాద్,మే,5, తెలంగాణ పత్రిక:** మినిస్టర్ క్వార్టర్స్‌లో రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. ఆర్టీసీ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి పొన్నం ఆర్టీసీ సమస్యలపై ఆర్టీసీ సంక్షేమం కోరే ఎవరైనా ఈరోజు, రేపు ఎప్పుడైనా కలిసి సమస్యలు చెప్పుకోవచ్చు మీకు ఎప్పుడు అందుబాటులోనే ఉంటానని తెలిపారు. ఆర్టీసీ సమస్యలు వినడానికి నేను కానీ మా ముఖ్యమంత్రి కార్యాలయం తలుపులు కూడా ఎప్పుడూ తెరిచే ఉంటాయని తెలిపారు.ఆర్టీసీ సంస్థ పరిరక్షణ,కార్మికుల సంక్షేమం ,ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యత ఇస్తుంది. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది.. సమస్యలు తొలుగుతున్నాయి. సమ్మె చేయవద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నానని వెల్లడించారు. ఆర్టీసీకి 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశాం.. ఒక్కటైన ఇబ్బంది పెట్టమా.. ఆర్టీసీ సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడుతారు.. గత 10 సంవత్సరాలుగా ఆర్టీసీని నిర్వీర్యం చేశారు.. ఒక్క బస్సు కొనుగోలు చేయలేదు, ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదు, సీసీఎస్, పీఎఫ్ డబ్బు లు వాడుకున్నారు.. టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు 2013 నుంచి చెల్లించాల్సిన బాండ్ మొత్తం రూ.400 కోట్లు చెల్లించింది.2017 పే స్కేల్ 21% శాతం ఇచ్చింది. సంవత్సరానికి 412 కోట్లు భారం పడుతుంది. పిఎఫ్ ఆర్గనైజేషన్ సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న 1039 కోట్లు చెల్లించాం.. నెలవారీ కంట్రిబ్యూషన్ జనవరి-2024 నుంచి క్రమం తప్పకుండా చెల్లించబడుతుంది..

## దేశంలో కనెక్టివిటీ పెంచడమే మోడీ సర్కార్ లక్ష్యం..

### - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**సిర్పూర్ కాగజ్‌నగర్,మే,5, తెలంగాణ పత్రిక:** దేశంలో రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అంకిత భావంతో పని చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కొమురం భీం అసిఫాబాద్ జిల్లాలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ పర్యటిస్తున్నారు. జిల్లాలో రూ.3,900 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీ పెంచడమే మోడీ సర్కార్ లక్ష్యమని అన్నారు.

## బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ కి వినతిపత్రం



కథలాపూర్ తెలంగాణ పత్రిక మే 05 భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను భారతదేశం నుండి బహిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో కథలాపూర్ తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు,బద్రి సత్యం,బండ అంజయ్య,జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్, నరెడ్ల రవి,మహేష్,మల్యాల శ్రీనివాస్,దండిక లింగం,కాసోజి ప్రతాప్,తెడ్డు మహేష్,మల్యాల శ్రీకర్,ప్రమోద్,రాజేష్,శివ,సంతారం,కంటే రాజం శ్రీకాంత్,వెంకటేష్,వినయ్ పాల్గొన్నారు.

## మందమర్రి లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్( ఏటీసీ)ని సందర్శించిన ఎంపీ



మందమర్రి టౌన్ మే05 (తెలంగాణ పత్రిక) పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంచిర్యాల జిల్లా కలెక్టర్ తో కలిసి మందమర్రిలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ని సందర్శించారు. సెంటర్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ముఖాముఖి చర్చలు జరిపారు. విద్యార్థుల అవసరాలు, సమస్యలు, కేంద్రంలోని ప్రత్యేకతలను ఎంపీ సమీక్షించారు. టెక్నికల్ శిక్షణ, ఉపకరణాల అందుబాటుపై అధికారులు ఇచ్చిన వివరాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యున్నతికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు ముందుంటానని ఎంపీ హామీ ఇచ్చారు. గ్రామీణ యువతకు ఆధునిక శిక్షణ అందించడంలో ఏటీసీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. పరిశ్రమలఅనుగుణంగా శిక్షణ మార్గదర్శకాలు రూపుదిద్దుతాయని తెలిపారు. ఈ సందర్శనలో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులకు ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు కలెక్టర్ మాట్లాడుతూ, 55 మంది వివిధ సమస్యలపై ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ డిఆర్ఓ పద్మజ రాణి ఆర్డీవో రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. 55 వచ్చిన ఫిర్యాదుల్లో వెంటనే ఆర్డీవోలు గాని తాసిల్దార్లు గాని ఉన్నత అధికారులు ఆ యొక్క సమస్య ఏంది అనేది పరిష్కరించాలని ఆమె తెలిపారు. ఇలాంటి సమస్యకైనా ఒక పరిష్కారం దొరుకుతుందని అలాంటి పరిష్కారాలు చేసినట్లయితే ప్రజలకు ఉన్నత అధికారులపై నమ్మకం పెరుగుతుందని ఆమె తెలిపారు. ఇదివరకు పెండింగ్ లో ఉన్నటువంటి ప్రజావాణి సమస్యలను కూడా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు.

## వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ప్రారంభించిన వెల్దుర్తి విద్యాధికారి యాదగిరి

వెల్దుర్తి, మే 05, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల విద్యాధికారి యాదగిరి సమ్మర్ క్యాంప్ ప్రారంభించారు. 15 రోజులపాటు నిర్వహించే సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు యోగ, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్, కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. 6 నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, కంప్యూటర్ ఆపరేటర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు



# అక్రమంగా మట్టి దందా చేస్తున్న మట్టి వ్యాపారులు పట్టించుకోని సంబంధిత అధికారులు





(తెలంగాణ పత్రిక రేగోడు మే 5) అక్రమంగా చెరువుల మట్టినీ తవ్వి మట్టిని అమ్ముకుంటున్న అక్రమార్కులు. రేగోడు మండలంలోని మంబోజి చెరువు లోంచి అక్రమంగా మట్టిని జెసిబి ద్వారా తవి ట్రాక్టర్లులలో నింపుతూ మట్టిని అమ్ముకుంటున్న అక్రమార్కులు చెరువులోని మట్టిని తవ్వాలంటే తాసిల్దార్ ఇరిగేషన్ ఏఈ అధికారులకు మట్టి కావాలనుకుంటున్న రైతులు అధికారులకు దరఖాస్తు చేసుకొని అధికారులు దగ్గర పర్మిషన్ తీసుకొని మట్టి తవుకోవాల్లసి ఉంటుంది, కానీ ఇక్కడ మాత్రం ఎలాంటి అధికారులకు దరఖాస్తు లేకుండానే ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండానే అక్రమ మట్టి తవ్వకాల వ్యాపారులు మాత్రం ఇష్ట రాజ్యాంగ చెరువులోని మట్టిని తవ్వుతూ అక్రమ మట్టి వ్యాపారం చేస్తున్నారు. ఈ అక్రమంగా మట్టి తవ్వకాలు చాలా రోజులుగా నడుస్తున్నప్పటికీ అధికారులు మట్టుకు చూసి చూడనట్లు వ్యవరిస్తున్నారు. దీంతో అక్రమ మట్టి వ్యాపారస్తులు మాత్రం తమకు ఎవరు ఏమి చేయరు అని ఉద్దేశంతో రైతులకు మట్టిని అమ్ముకుంటూ లక్షల రూపాయల కొద్దీ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వ ఆదానికి గండి పడుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ మట్టి వ్యాపారలపై చర్యలు తీసుకోవాల్సి %శీ%ది ఎంతైనా ఉంది. ఈ విషయంపై తాసిల్దార్ దత్తు రెడ్డిని, ఇరిగేషన్ ఏఈ రఘుపతిని తెలంగాణ పత్రిక విలేఖరి వివరణ కోరగా మాకు ఎవరు దరఖాస్తు చేసుకోలేదు ఎలాంటి పర్మిషన్ ఏమి ఇవ్వలేదు అక్రమంగా చెరువుల నుండి మట్టి తవ్వితే చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ దత్తు రెడ్డి, ఇరిగేషన్ ఏఈ రఘుపతి తెలిపారు.

# రోహింగ్యా మరియు పాకిస్తానీయులను వెంటనే దేశం నుంచి తరిమి వేయండి...

### - ముధోల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా మండల తాహసిల్దార్లకు బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేత

నిర్మల్ జిల్లా లోకేశ్వరం (బైంసా-ముధోల్) మే 05 (తెలంగాణ పత్రిక): నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఆదేశాల మేరకు జిల్లాలో ఆయా ప్రాంతాలలో వలస పొందుతున్న రోహింగ్యా మరియు పాకిస్తానీయులను గుర్తించి వెంటనే దేశం నుంచి వారి వారి స్వస్థలాలకు పంపి వేయాలని కోరుతూ ముధోల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా మండలాల బిజెపి అధ్యక్షుల ఆధ్వర్యంలో స్థానిక తాహసిల్దార్ కార్యాలయాలలో సోమవారం వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.. గత నెల ఏప్రిల్ 25న కాశ్మీర్లోని పహల్గాం ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రమూక విచక్షణారహితంగా జరిపిన కాల్పులలో సుమారు 26 మంది దేశ పౌరులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఈ దాడితో దేశం మొత్తం ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురైందన్నారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం వివిధ కఠిన నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఫారినర్స్ చట్టం 1946 ప్రకారం రోహింగ్యా మరియు పాకిస్తానీలను దేశం నుంచి పంపివేయాలని నిర్ణయించడం జరిగిందని తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు పూర్తయిన నేపథ్యంలో దేశంలో వివిధ రకాలుగా వలసపొందుతున్న రోహింగ్యా మరియు పాకిస్తానీయులను ప్రభుత్వ యంత్రాంగం గుర్తించి తక్షణమే వారి వారి స్వస్థలాలకు పంపివేయాలని బిజెపి ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, కో కన్వీనర్ సుమన్ కుమార్ తో పాటు ముధోల్, బైంసా, లోకేశ్వరం, బాసర్, తానూర్, కుబీర్, కుంటాల మండలాల బిజెపి అధ్యక్షులు కోరి పోతున్న,రావుల రాము (పట్టణ), సిరం సూష్మారెడ్డి (భైంసా రూరల్), భోద్కే సాయన్న, పుట్నాల సాయినాథ్,లక్ష్మణ్ రెడ్డి, ఏశాల దత్తాత్రి, పసుల నవీన్ బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# పహల్గం ఉగ్రదాడి కలచివేసింది - సర్ధార్

### - దేశవ్యాప్తంగా ప్రతి ఇంటి నుంచి ఆర్ధిక సహాయాన్ని అందించాలి



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 5: మాజీ మేయర్ , తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ ... ఏప్రిల్ 22న 2025 కశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రవాదులు పర్యాటకులపై జరిపిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో భారతదేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ దాడి అనంతరం భారత ప్రభుత్వం పాకిస్తాన్ పై కఠిన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. కరీంనగర్ నగరంలో ఉన్న సిక్కు కమ్యూనిటీ తరపున తమ వంతు కృషిగా ప్రతి ఇంటి నుంచి ఆర్థిక సహాయాన్ని అందించమని అన్నారు. ఈ దాడి పై సర్దార్ రవీందర్ సింగ్ ఆగ్రహంగా స్పందించారు. పర్యాటకుల్ని ఉగ్రవాదులు కాల్చి చంపడాన్ని ఆయన అమానవీయ చర్యగా ఖండించారు. ఈ దాడి సమాజానికి, దేశానికి సవాలుగా ఉన్నప్పటికీ, ఉగ్రవాదుల హత్యా మానవత్వాన్ని చీల్చివేయడమేనని చెప్పారు. మన వీర సైనికులు ఎల్లప్పుడూ దేశ భౌతిక స్వరూపాన్ని కాపాడుతుంటే, రుషులు, జ్ఞానులు దేశ ఆధ్యాత్మిక రూపాన్ని పరిరక్షిస్తున్నారు. ఒక వైపు మన సైనికులు యుద్ధ భూమిపై పోరాడుతుంటే, సాధువులు జీవన భూమిపై పోరాడుతున్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం నా బాధ్యత. దేశంపై దాడికి ప్రయత్నించేవారికి తగిన రీతిలో బదులివ్వడం నా విధి అని పేర్కొన్నారు. దేశంలో ఉన్న 140కోట్ల మంది జనులకు మన భారతమాత కన్నా తల్లి రుణం తీర్చుకునే భాగ్యం కలిగిందని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు తమ వంతు కృషిగా సహాయంగా ఒక్క రోజు వేతనాన్ని , ప్రతి ఇంటి నుంచి దేశం కోసం మన తల్లికోసం ఆర్థిక సహాయాన్ని అందించాలని ఆయన కోరారు. మనం చేసే ఈ చిన్న ప్రయత్నం తరాలు గుర్తుండిపోయేలా ఉండాలని అన్నారు.

# అక్రమ చొరబాటు దారులను తరిమివేయాలని బీజేపీ పార్టీ వినతి పత్రం అందజేత

నిర్మల్ జిల్లా: ( జిల్లా ప్రతినిధి:-సాయన్న ) సారంగాపూర్ మండలం: మే 5 (తెలంగాణ పత్రిక ) బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆదేశాల మేరకు సారంగాపూర్ మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ లక్ష్మి కాంత రావ్ కి పాకిస్తాన్,బంగ్లాదేశ్ దేశాల నుండి భారతదేశం లోకి అక్రమంగా చొరబడిన రోహింగ్యాలను గుర్తించి వెంటనే వారిని వారి దేశాలకు పంపించేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం వినతి పత్రం అందజేశారు.మండల నాయకులు మాట్లాడుతు తెలంగాణల రాష్టం లో వివిధ ప్రాంతంలో స్థిరపడినట్లు కేంద్ర హెూంశాఖ నుండి సమాచారం రావడం జరిగిందని అదేవిధంగా కొందరు పాకిస్తానీలు గ్రామాలలో ఆశ్రయం పొందుతున్నట్లు సమాచారం ఉందని వారి ఆధార్ కార్డు తీసుకొని పూర్తి సమాచారం తెలుసుకొని మన ప్రాంతానికి చెందినవారు అవునా కాదా అని నిర్ధారణ చేసుకొని వారి ప్రాంతానికి పంపాలని, అలాగే వీసా ముగిసిన వారిని కూడా తక్షణమే పాకిస్తాన్ పంపివేయాలని వారు ఇక్కడ ఉండడం వలన మత కల్లోలాలు సృష్టించే ప్రయత్నం చేస్తారని వెంటనే తహసిల్దార్, మండల ప్రజా పరిషత్ అధికారి కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేసి సర్వే నిర్వహించి వేరే దేశాలలో నుండి వచ్చిన వారైతే వెంటనే వారి దేశాలకు పంపివేయాలని మండల బిజెపి పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కాల్వ నరేష్,సాహెబ్ రావు,గంగా రెడ్డి, కరిపే విలాస్,చెన్నే రాజేశ్వర్,సామల వీరయ్య, ఎల్లన్న,కరుణ సాగర్ రెడ్డి,నారాయణ,కోరిపెల్లి రాజు,తిరుమల చారి,అల్లాడి నర్సయ్య,గంగాధర్,సాధు రామ్ రెడ్డి,లింగరెడ్డి,దోకూరు భీమాలింగం,ముక్కెర ప్రమోద్,నర్సయ్య,భూమేష్,సాయన్న,జాదవ్ వినోద్, రాథోడ్ ఉమేష్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కేటీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగి వెంకటరెడ్డి మనవరాలు, పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి మే 5 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ అయ్యప్ప నగర్ నివాసి శ్యామల వెంకటరెడ్డి, మనమరాలు ( నిహారిక వెంకట నవీన్) ల కుమార్తె మొదటి పుట్టినరోజు సందర్భంగా జరిగిన వేడుకల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. ,వెంకటరెడ్డి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బంధుమిత్రులు కె సూర్యనారాయణ రెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సందుపట్ల శ్రీనివాస రెడ్డి, మెట్టు వీరారెడ్డి, బొల్లెపల్లి రాంబాబు, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు నల్లమల్ల సత్యం, ఉండేటి శాంతి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులకు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చాలు అందించిన జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



తెలంగాణ పత్రిక, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ,ప్రతినిధి: జిల్లాలోని కాగజ్ నగర్ ఎక్స్ రోడ్డు వద్ద 3 వేల 900 కోట్ల రూపాయల వ్యయంతో మంచిర్యాల నుండి వాంకిడి మండలం గోయగాం గ్రామ సరిహద్దు వరకు నిర్మించిన 4 వరుసల జాతీయ రహదారి ప్రారంభోత్సవానికి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లను జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్ లతో కలిసి స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, రోడ్డు భవనాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల ద్వారానే ఇందిరమ్మ ఇళ్లను ఎంపిక చేయాలని ఎంపీడీవో కు వినతిపత్రం



ఇల్లంతకుంట మే 5 తెలంగాణ పత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల ఎంపీడీవో కు ఇందిరమ్మ ఇళ్లను గ్రామసభల ద్వారానే ఎంపిక చేయాలని సోమవారం వినతి పత్రం అందజేసిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేర%శీ% నర్సయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ముందు ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిరుపేదలైన అర్హులకు మాత్రమే అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు మండలంలోని కొన్ని గ్రామాల్లో పూర్తి స్థాయిలో విచారణ చేయకుండా నిరుపేదలను వదిలేసి ఇల్లు ఉన్నవారికి మళ్ళీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారని ఇల్లు పూర్తిగా లేని నిరుపేదలకు కనీసం అర్హత జాబితాలో పేర్లు కూడా రావడం లేదని అన్నారు కనీసం గుంట భూమి కూడా లేని పేదలను అర్హత జాబితాలో పేర్లు లేవు కానీ ఎకరాల వ్యవసాయ భూములు ఉన్న వారి పేర్లు మాత్రం అర్హత జాబితాలో ఉన్నాయన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేయడం వల్ల రాజకీయ రంగు పులుము కుటుందని కావున గ్రామ సభల ద్వారా మాత్రమే నిజమైన నిరుపేదలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామసభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## మూకుమ్మడిగా సిద్దులకుంట గ్రామస్తుల చలో కలెక్టరేట్

సోన్ మండల రిపోర్టర్ . మే 4 (తెలంగాణ పత్రిక) మండలంలోని సిద్దుల కుంట గ్రామానికి చెందిన సుమారు 1400 వందల మంది రైతులు సోమవారం కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్ళినారు గ్రామంలోని సర్వే నంబర్లు 420/45/2,420/92/1,420/102. లోని సుమారు 14 ఎకరాల భూములను గ్రామానికి చెందిన కొందరు అక్రమంగా దొంగ డి వన్ పట్టాలను సృష్టించుకుని చలామణి అవుతూ పైగా గ్రామంలో ప్రశ్నిం చిన వారిని సైతం నానా దుర్భాషలాడుతూ తిడుతున్నారని వీడిసి ఆధ్వర్యం లో గ్రామంలోని అన్ని కులాల వారు కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చి వినతి పత్రం సమర్పించారు వారిపై పెట్టిన కేసులను కూడా వెంటనే ఎత్తివేయాలని గ్రామస్తులకు సాధ్యమైనంత తొందరగా న్యాయం చేయాలని విన్నవించారు. కలెక్టర్ హామీ ఇవ్వడంతో గ్రామస్తులు వెనదిరిగారు.



# సంపాదకీయం

## మధ్యతరగతి ఎందుకు కొనలేకపోతున్నది?

దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన మధ్యతరగతి నేడు కొనుగోలు తగ్గించుకుంటున్నది. గత అనేక దశాబ్దాలుగా ప్రభుత్వ విధాన నిర్ణయాలను తీవ్రంగా ప్రభావితం చేసిన ఈ వర్గం నేడు ఆ ప్రభుత్వాల విధానాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. పెరుగుతున్న ఖర్చులు–తరుగుతున్న ఆదాయాలతో ఆందోళన చెందుతున్నది. తమ గురించి, తమ పిల్లల భవిష్యత్ గురించి వేదనకు గురౌతున్నది. తమ దగ్గర వున్న కొద్దిపాటి డబ్బును ఖర్చు చేయడానికి భయపడుతున్నది. వీటన్నిటి ప్రభావం రియల్ ఎస్టేట్ వ్యాపారం, సరుకులు, వాహనాల కొనుగోలు రూపాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ తరగతితో శక్తికి మించి అప్పులు చేయించి లాభపడిన వ్యాపార సంస్థలు నేడు వ్యాపార లావాదేవీలు తగ్గిపోయాయని గగ్గోలు పెడుతున్నాయి. ఈ స్థితి నుండి తమను పాలకులు బయట వేస్తారనే విశ్వాసం కోల్పోయి, అతీతశక్తులను ఆరాధించడం పెరిగింది. గత మూడు దశాబ్దాల్లో ప్రపంచీకరణ విధానాలతో వేగంగా విస్తరించిన మధ్యతరగతి నేడు జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక, రాజకీయ పరిస్థితుల వల్ల తీవ్ర ఆందోళనకు గురౌతున్నది. ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ అంచనా ప్రకారం, రాబోయే పది సంవత్సరాల్లో మన దేశంలో మధ్యతరగతి కుటుంబాలు రెట్టింపు అవుతాయి. 2024లో 35 కోట్లుగా వున్న ఈ తరగతి 2034 నాటికి 69 కోట్లకు పెరుగుతుందని తెలిపింది. అందుకే దేశాభివృద్ధిలో ఈ తరగతి వినిమయం చాలా కీలకమవుతుంది. కార్పొరేట్ వ్యాపార సంస్థలు వీరిని ఆకర్షించి వ్యాపారాన్ని పెంచుకోవడానికి, ఊహల పల్లకిలో పెట్టి పాలకులు లాభపడడానికి, అసత్యాలు, అర్ధసత్యాలతో సంచలనాత్మక ప్రసారాలతో రేటింగ్ పెంచుకోవడానికి మీడియా నిత్యం అనేక ప్రయత్నాలు చేస్తుంటుంది. తమ అభివృద్ధికి అమెరికా డాలర్లను కొలమానంగా భావించే కొద్దిమంది మధ్యతరగతి వారు తమ పిల్లల భవిష్యత్ గురించి నేడు ట్రంప్ విధానాలతో భయాందోళన చెందుతున్నారు. దేశంలో 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఉద్యోగ భద్రత లేకపోవడం, ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం, ధరలు పెరగడంతో మధ్యతరగతి ఖర్చు చేయడానికి భయపడుతుంది. తమ ఆదాయంలో ఎక్కువ భాగం అప్పుల వడ్డీలు, ఇఎంఐ లు చెల్లించడానికే సరిపోయే స్థితికి చేరింది. గత 25 సంవత్సరాల్లో వస్తువుల వాడకం, గృహ నిర్మాణం ద్వారా విస్తరించిన వినిమయ మార్కెట్ నేడు మందగించింది. ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్ నిర్వహించిన సర్వే ప్రకారం దేశంలోని మొత్తం కుటుంబాల్లో 67 శాతం మంది వ్యక్తిగత రుణాలు తీసుకున్నారని, వీరిలో 53 శాతం మంది 30 ఏళ్ళ లోపు వారని తెలిపింది. ఇందులో అత్యధికులు ఐటి ఉద్యోగులు. వీరే నయా మధ్యతరగతివారు. రేపు లేదన్నట్లు ఖర్చు చేయగల ఖరీదైన వినిమయదారులు. రిజర్వుబ్యాంకు రిపోర్టు ప్రకారం 2018లో మధ్యతరగతి వారు తమ ఆదాయంలో 30.4 శాతం అప్పుల చెల్లింపులకు ఖర్చు చేస్తుండగా, నేడు సుమారు 41 శాతం ఖర్చు చేస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున అప్పుల చెల్లింపులు వుండడంతో కొత్త సరుకులను కొనడం పట్ల ఆసక్తి చూపడంలేదు. దీని ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థ మీద తీవ్రంగా ఉంది. తయారీ రంగం విస్తరించకపోవడం, కొత్త ఉపాధి అవకాశాలు తగ్గడం, మధ్యతరహా వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ లాంటి రంగాలు కష్టాల్లో కూరుకుపోయాయి. హిందుస్తాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా సంస్థలు పట్టణాల్లో కొనుగోలు తమ అంచనాల కంటే ఎక్కువగా తగ్గిందని ప్రకటించాయి. దేశంలో అతి పెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకీ పట్టణాల్లో తమ అమ్మకాలు 2 శాతం తగ్గాయని ప్రకటించింది. ఈ సంవత్సరం జనవరి నుండి, ద్విచక్ర వాహనాల అమ్మకాలు 9 శాతం తగ్గాయి. మోటార్ సైకిల్ అమ్మకాలు 13 శాతం, మోపెడ్ అమ్మకాలు 18 శాతం తగ్గాయి. నెస్లే ఇండియా ప్రతినిధి సురేష్ నారాయణన్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అమ్మకాలు మందగించడం వెనుక 'తగ్గుతున్న మధ్యతరగతి' ఒక ముఖ్య కారణంగా చెప్పారు. 'ఒకప్పుడు రెండంకెలుగా ఉన్న ఆహార, పానీయాల రంగంలో వృద్ధి ఇప్పుడు 1.5 నుండి 2 శాతానికి పడిపోయింది' అని ఆయన పేర్కొన్నారు. నెలకు రూ.40,000 నుండి రూ.55,000 వరకు సంపాదించే వారు ఒక్కొక్కరు 5–6 రకాల రుణాలు రూ.6 లక్షల నుండి రూ.30 లక్షల వరకు తీసుకుంటున్నట్లు ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల నివేదిక తెలిపింది. వీరు పొందుతున్న ఆదాయంలో సుమారు 50 శాతం పైగా వడ్డీల చెల్లింపులకే సరిపోతుందట! దిగువ మధ్యతరగతి తమ దగ్గర వున్న బంగారాన్ని బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం పెరిగింది. ఈ తరహా రుణాలు 2024–25 ఆర్థిక సంవత్సరంలోనే 71 శాతం పెరిగాయి. అంతకు ముందు సంవత్సరంలో 17 శాతం పెరిగాయి. మార్చి 2020లో అప్పుల్లో వున్న కుటుంబాలు దేశ జాతీయోత్పత్తిలో 35 శాతం వుండగా, జూన్ 2024 నాటికి 43 శాతానికి పెరిగాయని రిజర్వుబ్యాంకు తెలిపింది. ఒకవైపు మధ్యతరగతి వాస్తవ పరిస్థితి దిగజారుతుంటే దేశ తలసరి ఆదాయం 2,841 డాలర్లు (సుమారు రూ. 2,52,000) కు చేరుకుందని, 2047 నాటికి రూ.15 లక్షలకు చేరుకుంటుందని ప్రధాని ఆర్థిక సలహాదారు నాగేశ్వరన్ ప్రకటిస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం అనుసరించిన విధానాల ఫలితంగా దేశంలో 1900 సంస్థలను ప్రభుత్వ రంగం నిర్వహించింది. ఇందులో లక్షల మంది ఉద్యోగాలు పొందారు. రైల్వే, రోడ్లు, ఓడరేవులు, ఇనుము, ఉక్కు, అల్యూమినియం, రెవిన్యూ, రక్షణ, శాంతిభద్రతలు, విద్యా, వైద్యం, పోస్టల్, టెలికం లాంటి అనేక ప్రజా సర్వీసులు ఇలా అనేక రంగాలను ప్రభుత్వం నిర్వహించింది. వీటితో పాటు ప్రాజెక్టులు, మందులు, ఎరువుల పరిశ్రమలను ప్రభుత్వమే స్థాపించింది. బ్యాంకు, ఇన్సూరెన్స్‌లను జాతీయం చేసుకుంది. వీటన్నిటివల్ల స్థిరమైన వేతనాలు, చౌకగా విద్య, వైద్యం, రవాణా, గృహ వసతి లాంటి సదుపాయాలు పొందిన మధ్యతరగతి విస్తరించింది. వారి కొనుగోలుశక్తి పెరిగింది. ఇందుకు అవసరమైన సరుకులను ఉత్పత్తి చేయడం కాకుండా దిగుమతి చేసుకోవడంతో 1990 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో పడింది. దీనికి పరిష్కారం సరళీకరణ, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ విధానాలను ఆచరించడమేనని గత ముప్ఫై సంవత్సరాలుగా పాలకులు చెబుతూ వచ్చారు. నేడు మధ్యతరగతి ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు ఈ మూడు విధానాలే కారణం. 1991 తర్వాత అనుసరించిన ఆర్థిక విధానాల వల్ల ఈ తరగతి వేగంగా విస్తరించింది. ఈ తరగతి అభివృద్ధిలో అప్పటి వరకు కీలక పాత్ర పోషించిన ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరిస్తూ, ప్రైవేటు రంగంలోని సర్వీసు రంగాల లాంటి వాటి ద్వారా అభివృద్ధి సాధించాలనుకోవడం ఇందులోని తీవ్ర వైరుధ్యం. కొత్త రంగాల్లో వేతనాల్లో పెరుగుదల వున్నప్పటికీ అంతకు ముందు పొందిన అనేక రకాల సేవలు, భద్రత సదుపాయాలు కోల్పోయారు. జాతీయ, అంతర్జాతీయ వ్యాపార సంస్థలు ఈ నయా మధ్యతరగతిలో విపరీతమైన వస్తు వ్యామోహాన్ని పెంచాయి. భద్రతతో కూడిన స్థిరమైన ఆదాయం లేకుండానే కృత్రిమ వినిమయంతో, అలవాట్లను మార్చగలిగాయి. తమను తాము ఉన్నత తరగతివారు ఏదు రూపాల్లో ప్రదర్శించుకుంటున్నారని మార్కెట్ నిపుణులు అంచనా వేశారు. అవి, అవసరాలతో సంబంధం లేకుండా కొత్త వస్తువులను యథేచ్ఛగా కొనడం, ఆధునిక గృహ నిర్మాణాలు, అందులో అతి ఖరీదైన వస్తువులు ఏర్పాటు చేయడం పెరిగింది (హౌసింగ్ రుణాలు 2023లో 37.9 శాతం నుండి 2024లో 41, 2025 మొదటి అర్ధ భాగంలో 43.5 శాతానికి పెరిగాయి.).

# కంకర క్రషర్ మిషన్ల యజమానులపై చర్యలు తీసుకోవాలి



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..... సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కంది మండలం నిద్దనూరు గ్రామంలోని కమ్మరోనికుంట, తూముకుంట, గట్టుమీద కుంటలను, ధ్వంసం చేసిన క్రషర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని వాటిని వెంటనే పునరుద్ధరించాలని చర్యలు తీసుకోవాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు తంబళ్ల దుర్గాప్రసాద్ ఈరోజు జేసీ చంద్రశేఖర్ కు ఫిర్యాదు చేశారు. గిద్దలూరు వ్యాతోలు వంటి గ్రామాల్లో జరుగుతున్నటువంటి మైనింగ్ పనులను ఆపడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అలాంటప్పుడు తూటాలు పెట్టి పేల్చడంతో పాటు ఆ శబ్దాలకు నిరసనూరు విలేజ్ లో ఉన్నటువంటి కొన్ని ఇల్లు కూడా కూలిపోవడం జరుగుతుందని వారు తెలిపారు. గుట్టకు గుట్ట అయిపోయిన గాని ఎవరు పట్టించుకోవడంలేదని ఇలాంటప్పుడు చెరువులు కూడా మాయం చేస్తున్నారని జిల్లా అధ్యక్షులు కొమ్మల దుర్గాప్రసాద్ తెలిపారు. అధికారులు అసలు ఏం చేస్తున్నట్లు అని ఆయన మండిపడ్డారు. కూతవీడు దూరంలో ఉన్న చిన్న విలేజ్లో ఇద్దరు ఎన్ని ఫిర్యాదులు చేసినా క్రషర్ మిషన్లను ఆపలేకపోతున్నారని మైనింగ్ అధికారులు ఏమైనా వీళ్ళకు అందిస్తున్నారని అనుమానాలు ఊర్లో అందరికీ కలుగుతున్నాయి. అలాంటప్పుడు ఏమి లేనప్పుడు కలెక్టర్ గాని ఎస్పీలు గాని అందరూ సంగారెడ్డి లోనే ఉంటారు కాబట్టి ఇలాంటి కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయి అనేది అర్థం కాని పరిస్థితిలో ఉంది. దీనికి సంబంధించి అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కు విరాట్ చేయడం జరిగినది. త్వరలోనే ఈ యొక్క పరిష్కారాన్ని పరిష్క రాణి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కోరడం జరిగినది.

# తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వడ్డేబోయిన వెంకటేష్ ఎన్నిక



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 05:హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం టి హాల్లో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం శనివారం రోజున జరిగింది.యాదాద్రి భువనగిరి జిల్లాల్లో రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పనిచేస్తు వారి హక్కుల సాధన కోసం నిర్విరామంగా పనిచేస్తున్నటువంటి జిల్లా కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్ ని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ తీర్మానంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య ప్రకటించడం జరిగింది . ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నందున రాష్ట్ర కమిటీకి జిల్లా కమిటీ నుండి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు చేసినటువంటి అర్హత కలిగినటువంటి అదేవిధంగా లాండ్రీలకు,ఇస్త్రీ షాపులకు ప్రభుత్వ అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకం సంబంధించినటువంటి బకాయిలు పెండింగ్లో అధిక మొత్తంలో బిల్లులు వస్తున్నాయని అట్టి బిల్లులు వృత్తిదారులు చెల్లించాలని కరెంట్ అధికారులు చేస్తున్న వేధింపుల వెంటనే ఆపి పాత బకాయి బిల్లులు ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ప్రవేశపెట్టిన మోడరన్ మేకనైజ్ లాండ్రీ పథకం రాష్ట్ర వ్యాప్తంగా 141 మున్సిపాలిటీల లో సుమారు రూ.200 కోట్లతో నిర్మాణం చేపట్టినటువంటి ఆధునాతన దోబిఘాట్ల పథకం ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేసిందని వెంటనే ఆ పథకం ద్వారా మంజూరైన పనులు జరిగి వివిధ రూపాల్లో బిల్డింగ్ల నిర్మాణం వరకు జరిగాయని వాటికి వెంటనే నిధులు కేటాయించి పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు.ఇటీవల నిజామాబాద్ జిల్లాతో పాటు మరికొన్ని జిల్లాలో వీడీసీల పేరుతో గ్రామ అభివృద్ధి కమిటీల్లో వృత్తిదారులపై సాగిస్తున్న దౌర్జన్యాలను, సాంఘిక బహిష్కరణలను ఆపాలని వీడిసిల వేధింపుల నుంచి కాపాడేందుకు ప్రభుత్వం తగిన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రజక వృత్తిదారులకు ప్రభుత్వం వెంటనే రక్షణ చట్టం చేయాలని దాడులు ,దౌర్జన్యాల నుంచి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్న వడ్డేబోయినా వెంకటేష్ ని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన నందున వారు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు

# తాటి మాను వాగు ఆయకట్ట

# డ్యాము గేటు,మట్టి కట్ట ధ్వంసం

## - దీని వైపు చూసిన నాధుడే లేడు

## - వరదలకు నీళ్లు నిలువక పొలాలు గుంతలు



వనపర్తి జిల్లా పెబ్బేరు 05 మే( తెలంగాణ పత్రిక):పెబ్బేరు మున్సిపల్ పట్టణ పరిధి 4వ వార్డ్ చెలిమిళ్ళ సమీపాన "తాటి మాను వాగు" ఆయకట్టు డ్యాము కలదు అది పాతది దాదాపుగా 45 సంవత్సరాల కిందట కట్టబడి దీనస్థితిలో ఉంది కట్ట కింద రంధ్రాలు పడి నీళ్లు నిలువ లేకుండా వృధాగా పోతుంది. అదేవిధంగా ఒకపక్క గేటువాళ్లు పూర్తిగా ధ్వంసం అయిపోయింది.రైతులకు నీళ్లు అందకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. అదే ఆయకట్టును 2016లో చిన్న నీటి పారుదల శాఖ మిషన్ కాకతీయ ఫేస్ 11 పునరుద్ధరణ కోసం చేపట్టిన కొందరు కాంట్రాక్టర్లు కలిసి పనిచేయగా ఒకపక్క గేటు వాళ్ళు కట్టి,మరో పక్క గేటు అప్పటి మట్టి కట్ట పెద్ద గండి పడింది. వాళ్ళు దాని పునరుద్ధరణ చేయకుండా వదిలేయడంతో అది వాన వరదలకు పూర్తిగా ధ్వంసం మై పోయింది. అంతేకాక అరకొర పనులు చేసి వారి డబ్బులు వాళ్ల వసులు చేసుకున్నారు. అంతేకాక ఆయకట్టు డ్యాం వెనకాల ఇసుక మేద నిండుకుని నీళ్లు నిలవకుండా బయటికి వెళ్తున్నాయి. పొలాలకు నీళ్లు వెళ్లే కాలువలకు గండ్లు పడ్డాయి. అదేవిధంగా దీని కింద దాదాపుగా 70 ఎకరాల దాకా సేద్యము రైతులు చేస్తున్నారు.పొలాలు కూడా చాలా భయంకరంగా గుంతలు ఓడికలు కొట్టి వ్యవసాయానికి పనికి రాకుండా పొలాలు నాశనం అయ్యాయి. గతంలోనీళ్లు నిల్వ ఉండేవి రైతులు ఎండాకాలం కూడా పంటలు పండించుకునే వాళ్ళు, ఇప్పుడు సెలివే నీళ్లు ఊటకు మోటర్లు వేసుకుని పంటలు పండించుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం ఎమ్మెల్యే మెగా రెడ్డి కి పలుమార్లు ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దయచేసి సంబంధిత అధికారులు,లిఫ్ట్ ఇరిగేషన్ వాళ్ల కానీ రెవెన్యూ డిపార్ట్మెంట్,వాళ్ళు అగ్రికల్చర్ అధికారులు,ముఖ్యముగా కాంట్రాక్టర్లు స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి దయచేసి ఈ ఆయకట్ట పూర్తిగా పునరుద్ధరణ చేసి రైతులను గట్టెక్కియాల్సిందిగా కోరుచున్నాము. రైతులు దేవన్న గౌడ్, రవీందర్ గౌడ్, నరేష్ రెడ్డి,సుధాకర్, తోళ్ళ సాయబు , బైనీ బాలస్వామి, బైని రామకృష్ణ తదితర రైతులు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు




రాయికల్ మే 5 (తెలంగాణ ప్రతిక): రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పొలాస శాస్త్రవేత్తలు దత్తత గ్రామమైన అల్లీపూర్ రైతులకు వివిధ రకాల పంటలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ రవి మాట్లాడుతూ అవసరం లేకుండా పురుగు మందులను వాడొద్దని తెలిపారు .రెండు మూడు రకాల రసాయన పురుగు మందులను పంటకు ఒకేసారి స్ప్రే పంపులో కలుపుకొని పిచికారి చేయవద్దని అన్నారు సేంద్రియ పద్ధతిలో పంటలు పండించాలని కోరారు రైతులు వారి గట్లపై పండ్ల చెట్లు మరియు వివిధ రకాల చెట్లను పెంచుకున్నట్లయితే అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని యూరియా వాడకాన్ని తగ్గించుకొని పెట్టుబడి ఖర్చును తగ్గించు కోవా లని అన్నారు పంట మార్పిడి చేసినట్లయితే భూసారం పెరిగి అధిగ దిగుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు సాగునీటిని ఆదా చేసుకొని భావితరాలకు కాపాడాలని సూచించారు . శాస్త్రవేత్త బి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి రైతు విత్తనాలను వారి యొక్క పొలంలో నుంచే తీసుకోవాలని అలా తీసుకోవడం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని అన్నారు రైతులు పురుగుల మందు విత్తనాలు తీసుకున్న సమయంలో రసీదును భద్రపరచుకోవాలని పంట నష్టం జరిగినట్టయితే రసీదు ద్వారా నష్టపరిహారాన్ని పొందే అవకాశం ఉంటుందని అన్నారు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు సూచించిన మేరకే రసాయనిక ఎరువులను వాడాలని అన్నారు . మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ మాట్లాడుతూ రైతులు వరి మొక్కజొన్న ఇతరత్రా కాకుండా పామాయిల్ పంటను వేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు భూదార్ కార్డు కొరకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేయించుకోవాలని రైతులకు తెలిపారు . ఫాక్స్ చైర్మన్ రాజలింగం మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతిలో పండించుకోవాలని సేంద్రియ పద్ధతిలో రైతులు పంటలు వివిధ రకాల కూరగాయలు పండించుకొని ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు సమావేశ శాస్త్రవేత్తలురైతులు కలిసి రైతు వేదిక ముందర మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ రాజలింగం, వ్యవసాయ విస్తరణ అధికారి సృజన ,ఎఫ్ఈఓ అధ్యక్షుడు అత్తినేని శంకర్, మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, ఎఫ్ ఈ ఓ డైరెక్టర్లు అత్తినేని రాజన్న, బొజ్జ దేవేందర్ రావు, ఓరుగంటి రాజలింగం, ఎంబారి వెంకట్ రెడ్డి, పుప్పాల రాజారెడ్డి, వ్యవసాయ కళాశాల విద్యార్థులు,రైతులు పాల్గొన్నారు

# వెన్నెల గద్దర్ ను కలిసిన సామాజిక సేవా కార్యకర్త సుధీర్ కుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 05తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్ ను ఆలేరుకు చెందిన సామాజిక సేవా కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ సోమవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జ్ఞాపికను అందజేశారు.తెలంగాణ ప్రాంతంలో కలలకు నిలయమైన నియోజకవర్గ కళాకారులకు, గాయకులు, రచయితలకు ప్రభుత్వపరంగా తగిన అవకాశాలను కల్పించాలని ఆయన ఈ సందర్భంగా ఆమెకు విజ్ఞప్తి చేశారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జువ్వడి కృష్ణారావు



మల్లాపూర్ మే 5 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం వెంకటరావుపేట గ్రామానికి చెందిన మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమాలుద్దీన్ సమీప బంధువు రంజాన్ తల్లి ఇటీవల మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు గ్రామంలో మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు వెంట జిల్లాకాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ఏలాల జలపతి రెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పోతుశేఖర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి జమాలుద్దీన్ ఎండి రఫీ నానం రాకేష్ కంచె రాజు మిట్టపల్లి జలపతి రెడ్డి సంజీవ్ రాజేందర్ అఖిన్ నాయక్ తదితరులు ఉన్నారు

# చిన్నారులను ఆశీర్వదించిన మట్టా దయానంద్



తల్లాడ, మే 05 (తెలంగాణ పత్రిక)తల్లాడ మండలం, కేశవాపురం గ్రామంలో సోమవారం జరిగిన వడ్లమూడి రామారావు – సామ్రాజ్యం మనుమరాలు చి. నాగ సాన్విక ఓణిల వేడుకలో, చి. హరినాథ్ పంచల వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని వారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శిక్షణ కార్యక్రమం ప్రారంభం :ప్రధానోపాధ్యాయులు ఏ భద్రమ్మ



నర్సంపేట మే 05 (తెలంగాణ పత్రిక) జడ్.పి.హెచ్.ఎస్ మల్లంపల్లి పాఠశాల యందు వేసవి ఉచిత శిక్షణ కార్యక్రమము ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ శిక్షణా కార్యక్రమం తేదీ 5 .5. 2005 నుండి 19 .5 .2005 వరకు నిర్వహించబడును ఈ శిక్షణ కార్యక్రమంలో డ్రాయింగ్, డాన్స్ క్రాఫ్ట్ కరాటే, గేమ్స్ స్పోర్ట్స్ స్పోకెన్ ఇంగ్లీష్ మొదలగునవి నేర్పబడును. సోమవారం రోజు నిర్వహించబడిన కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గ్రామ కార్యదర్శి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ భద్రమ్మ ఉపాధ్యాయులు కృపాల్,దేవేందర్, తాజుద్దీన్ ,కిషన్ , పద్మశ్రీ వాలంటీర్స్ పాల్గొనడం జరిగింది.

# కుమారుడి వివాహానికి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన కాంగ్రెస్ నేత బోరంపేట కృష్ణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 5 ( తెలంగాణ పత్రిక)ఈనెల 8వ తేదీ గురువారం నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో జరిగే తన కుమారుడు బోరంపేట విశ్వతేజ్ వివాహానికి సీఎం రేవంత్ రెడ్డి ని సోమవారం కలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోరంపేట కృష్ణ శుభలేఖ అందజేసి వివాహానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధికి బాటలు

## రహదారుల అనుసంధానానికి మరిన్ని నిధుల మంజూరుకు కృషి



### కేంద్ర రహదారుల రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి



తెలంగాణ పత్రిక, కొమురం భీం- ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధి బాటలు వేయడం జరుగుతుందని, రహదారుల అనుసంధానానికి మరిన్ని నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని కేంద్ర రహదారుల రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి అన్నారు. సోమవారం జిల్లాలోని కాగజ్ నగర్ ఎక్స్ రోడ్డు వద్ద మంచిర్యాల నుండి ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు వరకు 3 వేల 900 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 4 వరుసల జాతీయ రహదారిని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఆదిలాబాద్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గొడం నగేష్, గడ్డం వంశీకృష్ణ, ఉమ్మడి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్, సిర్పూర్, ఆదిలాబాద్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాల శాసనసభ్యులు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, పాయల శంకర్, వెద్మ బొజ్జు, రామారావు పటేల్, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జాతీయ రహదారుల శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారుల శాఖ మంత్రి మాట్లాడుతూ జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధికి బాటలు పడతాయని, రహదారుల అనుసంధానానికి మరిన్ని నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆర్థికంగా, సామాజికంగా కొంత వెనుకబడి ఉందని, ఈ ప్రాంతంలో జాతీయ రహదారుల ఏర్పాటుతో పరిశ్రమలు రావడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. జాతీయ రహదారుల అనుసంధానం ద్వారా పారిశ్రామిక అభివృద్ధి, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రయాణ సమయం ఆదా, వాహనాల క్షేమం, తక్కువ సమయంలో సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని తెలిపారు. రాష్ట్రంలోని 32 జిల్లాల కేంద్రాల నుండి రాష్ట్ర రాజధానికి జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తున్నామని, వచ్చే 3 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. సమృద్ధిగా నీరు, విద్యుత్ సౌకర్యం, రవాణా



సదుపాయం, సరైన సమాచార వ్యవస్థ ఉన్నట్లయితే ఆ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారం ద్వారా ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, జాతీయ రహదారుల నిర్మాణంలో అవసరమైన మట్టిని చెరువులు, సాగునీటి ప్రాజెక్టుల నుండి ఉచితంగా తీసుకోవడం ద్వారా ఆయా ప్రాంతాల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. 4 వరుసల రహదారిని 6 వరుసల రహదారిగా విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.




మంచిర్యాల- తెలంగాణ/మహారాష్ట్ర సరిహద్దు వరకు జాతీయ రహదారి 363 లో 94.6 కిలోమీటర్ల పొడవుతో 3 వేల 526 కోట్ల రూపాయల వ్యయంతో 4 వరుసల రహదారి నిర్మాణం చేపట్టడం జరిగిందని, నిర్మల్-ఖానాపూర్ సెక్షన్ లో జాతీయ రహదారి 61 లో 17.79 కిలోమీటర్ల పొడవుతో 127 కోట్ల రూపాయల వ్యయంతో 2 వరుసల పేవ్డ్ షోల్డర్ తో రహదారి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. నాగపూర్ - హైదరాబాద్ సెక్షన్ లో జాతీయ రహదారి 44 లో 1 కిలోమీటర్ పొడవుతో 29 కోట్ల రూపాయల వ్యయంతో అండర్ పాస్ నిర్మాణం, 2 కిలోమీటర్ల పొడవుతో 18 కోట్ల రూపాయల వ్యయంతో సర్వీసు రోడ్లు, జంక్షన్లు అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టులు, రైల్వే, ఎరువుల కర్మాగారం, కాజీపేటలో రైల్వే కోచ్ల తయారీ, పసుపు బోర్డు ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి నితిన్ గట్కరి సహకారంతో రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయడం జరిగిందని, పెండింగ్ లో ఉన్న అటవీ శాఖ అనుమతులు పొందిన తర్వాత రహదారుల విస్తరణకు మరిన్ని చర్యలు తీసుకుంటామని, ఆ దిశగా కేంద్రమంత్రి దృష్టి సారించి త్వరగా అనుమతులు లభించే విధంగా సహకరించాలని కోరారు. రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ-శిశు సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కొంత వెనుకబడి ఉందని, జిల్లాలో ఎక్కువగా అటవీ ప్రాంతాలలో నివసిస్తున్నారని తెలిపారు. ఈ గ్రామాలలో అటవీశాఖ అనుమతులు లేకపోవడంతో రహదారుల నిర్మాణం పనులు పెండింగ్ లో ఉన్నాయని, అనుమతుల ప్రక్రియ త్వరగా పూర్తిచేసి రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాలను కలుపుతూ రహదారుల నిర్మాణం చేపట్టడం ద్వారా గ్రామాల అభివృద్ధికి బాటలు పడతాయని అన్నారు. ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడెం నాగేష్ మాట్లాడుతూ ఆదిలాబాద్ నుండి ఉట్నూర్, ఆసిఫాబాద్ మీదుగా గచ్చిరోలి జిల్లా అల్లాపెల్లి వరకు జాతీయ రహదారి నిర్మాణం చేసి అనుసంధానం చేయడం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పెండింగ్ పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సిర్పూర్ శాసనసభ్యులు హరీష్ బాబు మాట్లాడుతూ మంచిర్యాల నుండి వాంకిడి మండలం సరిహద్దు వరకు జాతీయ రహదారి నిర్మించడం ద్వారా నగర్ నుండి మంచిర్యాల, జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు చాలా సౌకర్యంగా ఉంటుందని, ప్రయాణంలో సమయం ఆదా అవుతుందని తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మించాలని, తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవలక్ష్మి మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణం పనులలో కొంత పని మిగిలి ఉందని, గ్రామాల సర్వీస్ రోడ్లను త్వరగా పూర్తిచేయాలని కోరారు. ఆసిఫాబాద్ నుండి ఉట్నూర్ వరకు గల రోడ్డును జాతీయ రహదారిగా ప్రకటించాలని కోరారు. అంతకుముందు హెలికాప్టర్ ద్వారా హెలిపాడ్ కు చేరుకున్న కేంద్రమంత్రికి రాష్ట్ర మంత్రులు, శాసనస భ్యులు, అధికారులుస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి. డి.వి.శ్రీ నివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు ఎస్. పి. ప్రభాకర్ రావు, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, ఆసిఫాబాద్ ఎ.ఎస్.పి. చిత్తరంజన్, కాగజ్ నగర్ డివిజన్ అటవీ అధికారి సుశాంత్ బొగాడే, జాతీయ రహదా రుల సంస్థ అధికారులు శివశంకర్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





నిర్మల్ జిల్లా: ప్రతినిధి:-సాయన్న ( తెలంగాణ పత్రిక) మే 05:భూసమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని అమలు చేస్తూ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. కుంటాల మండలంలోని ఓల గ్రామంలో సోమవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి చర్చించి వారి సమస్యలపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించడం, వారి సందేహాల నివృత్తి చేయడమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూమిపై పూర్తి హక్కులను కల్పించేందుకు ప్రభుత్వం చట్టాన్ని అమలు చేస్తోందన్నారు. కుంటాల మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు, విస్తీర్ణం లోపాలు, వారసత్వ భూములు, భూ స్వభావం, నిషేధిత జాబితాలోని భూములు, సర్వే నంబర్ల లోపాలు, పట్టా పాస్ బుక్కుల లేని భూములు, సాదాబైనామాలు, హద్దుల సమస్యలు, పార్ట్-బి భూములు, భూ సేకరణ కేసులపై దరఖాస్తులు స్వీకరించి, భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ ప్రకారం విచారణ జరిపి పరిష్కరిస్తామని వివరించారు. వివిధ కారణాల వలన రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు సమర్పించలేని వారు తర్వాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ధరణి పోర్టల్ ద్వారా ఆన్లైన్‌లో అప్లై చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రింట్ చేసిన ప్రొఫార్మాల ఆధారంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, క్షేత్రస్థాయి విచారణకు వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని సూచించారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్‌ల ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి, సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి, తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు. ఈ సదస్సులో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసీల్దార్ కమల్ సింగ్, తహసీల్దార్ ప్రత్యేక అధికారులు ఏజాజ్ అహ్మద్, ప్రవీణ్ కుమార్,రెవెన్యూ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ బంగ్లాదేశ్ అక్రమవలస దారులను రోహింగ్యాలను వెంటనే వారి దేశాలకు పంపించాలి: భారతీయ జనతా పార్టీ



పాలకుర్తి,మే5(తెలంగాణ పత్రిక):భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మారం రవికుమార్ అధ్యక్షతన మండల తహసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి హేందర్ మాట్లాడుతూ పాలకుర్తి మండల ప్రాంతంలో కూడా అక్రమంగా వలస వచ్చు భారత పౌరసత్వం లేకుండానే సంక్షేమ పథకాలు పొందుతున్న పాకిస్తాన్,బంగ్లాదేశ్ పౌరులు మరియు రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని వారి వల్ల రాష్ట్ర , దేశ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని కాబట్టి వారిని గుర్తించి వెంటనే వారి దేశాలకు పంపించాలని డిమాండ్ చేశారు వారు స్థానికుల సహాయంతో తప్పుడు పత్రాలు సమర్పించే ఆధార్ కార్డు రేషన్ కార్డులు పొంది ఉన్నారని వారిని గుర్తించాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు వెంటనే వారి సంక్షేమ పథకాలను రద్దు చేసి ఈ విదేశీ అక్రమ వలసదారులపై వెంటనే విచారణ జరిపి, వారిని గుర్తించడముతోపాటు, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి వారిని తక్షణమే వెనక్కి పంపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కి విన్నపించడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కదుదుల నిరంజన్ రెడ్డి,జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ ,మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు,మండల ఉపాధ్యక్షులు బోనగిరి శ్రీనివాస్, ఈర్ల రాజు,పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్, బీజేవైఎం జిల్లా నాయకులు పూజారి మహేష్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు మామిండ్ల వెంకన్న, గిరిజన మోర్చ మండల అధ్యక్షులు ,లకావత్ రవి, మైనారిటీ మోర్చా అధ్యక్షులు ఎండీ నజీర్,మండల,సీనియర్ నాయకులు పెద్దపల్లి సుధాకర్ పాల్గొన్నారు

## ప్రజావాణితో సమస్యలు పరిష్కారం

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా- మొత్తం 167 దరఖాస్తుల స్వీకరణ



సిరిసిల్ల, మే05,(తెలంగాణ పత్రిక) ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 167 దరఖాస్తులు వచ్చాయి. సిపిఓకు 1, జిల్లా వ్యవసాయ అధికారి 1,జిల్లా పౌర సరఫరాల అధికారి 5, జిల్లా విద్యాధికారి 3, జిల్లా వైద్యాధికారి 10, మైనార్టీ సంక్షేమ అధికారి 1, డి ఆర్ డి ఓ 3, జిల్లా సంక్షేమ అధికారి 4, ఈ డీ ఎం 1, గృహ నిర్మాణ శాఖకు 6, ఎల్డీఎం 4, సెస్ కార్యాలయం 4, మెడికల్ కాలేజీ 1, ఎంపీడీవో ఇల్లంతకుంట 2, గంభీరావుపేట 5, కోనరావుపేట 2, ముస్తాబాద్ 3, తంగళ్ళపల్లి 12 , వేములవాడ రూరల్ 1.ఎల్లారెడ్డిపేట 4, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల 11,మున్సిపల్ కమిషనర్ వేములవాడ 3,ఆర్డీవో సిరిసిల్ల 6 ఆర్డీవో వేములవాడ 4, ఎస్డి సి 16, ఎస్పీ కార్యాలయం 3.తహసిల్దార్ బోయిన్పల్లి 5, చందుర్తి 3, ఇల్లంతకుంట 8.గంభీరావుపేట 3, కోనరావుపేట 3,ముస్తాబాద్ 2, సిరిసిల్ల 3, తంగలపల్లి 9, వీర్నపల్లి 1, వేములవాడ 4,వేములవాడ రూరల్ 2, ఎల్లారెడ్డిపేటకు 6డీసీఎంఎస్ కు 1 వచ్చాయి.ప్రజావాణిలో డీఆర్డీ ఓ శేషాద్రి పాల్గొన్నారు.

## ఆధునిక సమాజంలోనూ మానవాళికి విముక్తి మార్గం మార్క్సిజమే

### - వర్తమాన కాలానికి మార్క్సిజం ఓ ఆధునిక సిద్ధాంతం -సిపిఎం జాతీయ నాయకులు బి వెంకట్



కొత్తగూడెం టౌన్ మే05( తెలంగాణ పత్రిక)

ప్రస్తుత ఆధునిక సాంకేతిక సమాజంలోనూ మానవాళి విముక్తికి మార్క్సిజమే మార్గమని సిపిఎం జాతీయ నాయకులు బి వెంకట్ అన్నారు. స్థానిక మంచి కంటి భవన్లో శ్రామిక వర్గ సిద్ధాంతకర్త కమ్యూనిస్టు పితామహుడు కారులు మార్ఛ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మార్క్స్ చిత్రపటానికి బి వెంకట్ పూలమాలవేసి నివాళులర్పించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో మొట్టమొదట శ్రామిక వర్గ సిద్ధాంతాన్ని అందించి శ్రామిక వర్గం వర్గ పోరాటాల ద్వారా తమ విముక్తిని సాధించాలని చెప్పిన శ్రామిక వర్గ సిద్ధాంతకర్త మార్క్స్ అని ఆయన కొనియాడారు. సంపద సృష్టికర్తలు శ్రామికులేనని శ్రామికుల శ్రమ ద్వారానే పెట్టుబడిదారులకు లాభాలు వస్తాయని అది అదనపు శ్రమ ద్వారా మాత్రమే వస్తుందని కార్మికుల శ్రమ దోపిడీ గురించి వివరించి తన పెట్టుబడి గ్రంథం ద్వారా పెట్టుబడిదారుల దోపిడీ మరియు కార్మిక వర్గ విముక్తికి చేయాల్సిన పోరాటాల గురించి వివరించాడని అన్నారు. కుహనా ఆర్థికవేత్తలు మార్క్సిజం ఆధునిక సాంకేతిక కాలానికి వర్తించదని ఇది పాతకాలంనాటి సిద్ధాంతం అని చెబుతున్నారని కానీ ఇది వాస్తవం కాదని ఆయన అన్నారు. అమెరికా లాంటి బడా పెట్టుబడిదారి దేశాలే తమ దేశంలో వచ్చిన ఆర్థిక సంక్షోభాలకు పరిష్కార మార్గాలను మార్క్స్ రాసిన క్యాపిటల్ గ్రంథం చదివి తెలుసుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రపంచ దేశంలోనే యువత పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయం సోషలిజమేనని అభిప్రాయపడుతున్నట్లు తెలియజేశారు. అందుకని మార్క్సిజం వర్తమాన కాలానికి సంబంధించిన ఆధునిక సిద్ధాంతం అని పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపించిన ఏకైక సిద్ధాంతం మార్క్స్ చెప్పిన సోషలిస్టు సిద్ధాంతమేనని అది నేటి ప్రపంచానికి రుజువు అవుతుందని ఆయన అన్నారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి దోపిడీ రూపాన్ని మార్చిన నేటి సమాజంలో మార్క్సిజాన్ని వర్తమాన కాలానికి అన్వయించి కార్మిక వర్గం తమ శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎప్పటికైనా శ్రామిక వర్గ విముక్తికి మార్గం మార్క్సిజమేనని ఇది ఆచరణకు నిలబడే సిద్ధాంతమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ వేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు రమేష్ నాయకులు డి వీరన్న సందకూరి లక్ష్మి నందిపాటి రమేష్ నాగకృష్ణ వీరభద్రం రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్క్సిజం అజేయం..మానవాళి విముక్తికి మార్గం

## - లిబరేషన్ జిల్లా కార్యదర్శి సాంబయ్య-

## పాలకుర్తిలో కారల్ మార్క్స్ మహనీయుడికి నివాళులు



పాలకుర్తి,మే5(తెలంగాణ, పత్రిక): ప్రపంచ మానవాళి విముక్తికి మార్క్సిజమే ప్రత్యామ్నాయమని, మార్క్సిజం అజేయమని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జనగామ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అన్నారు. సోమవారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో లిబరేషన్ జెండా గద్దే వద్ద కారల్ మార్క్స్ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ గతిని మార్క్సిజం మార్చి వేసిందని, కమ్యూనిస్టు ప్రణాళిక, పెట్టుబడి గ్రంథాలు కార్మిక లోకాన్ని మేల్కొల్పాయని ఆయన గుర్తు చేశారు. మార్క్సిజానికి కాలం చెల్లిందన్న పెట్టుబడిదారి దేశాలు నేడు సంక్షోభం నుంచి బయటపడినందుకు మార్క్స్ రచనలను అధ్యయనం చేస్తున్నారని అన్నారు. దోపిడి నుంచి ప్రజలను విముక్తి చేసే గొప్ప సిద్ధాంతాన్ని మార్క్స్ అందించారని, ఈ మానవ సమాజం ఉన్నత కాలం ఆ సిద్ధాంతం సజీవంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆ సిద్ధాంత వెలుగులో ప్రపంచంలో కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఏర్పడ్డాయని, అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టులు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. నేడు భారతదేశంలో ఫాసిస్టు శక్తుల చేతిలో పరిపాలన ఉందని, ప్రజలు అనేక రకాలుగా దోపిడీకి గురవుతున్నారని, ఫాసిస్ట్ శక్తులను ఎదిరించి నిలబడేది ఎర్రజెండాయేనని అన్నారు. మార్క్స్ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, కార్మిక వర్గ శ్రేయ రాజ్యం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఏ. రజిత, జీడి సోమయ్య, మహంకాళి శ్రీనివాస్, కొనకటి కలింగరాజు, సారయ్య, బాబు, మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

# 27 సంవత్సరాలుగా పట్టాలు అందని ఎసి రెడ్డి నగర్ వాసులు

**- తక్షణమే పట్టాలివ్వాలని తహసిల్దార్ కార్యాలయం ముందు లిబరేషన్ ఆధ్వర్యంలో ధర్నా- ఏళ్ల తరబడి కాలయాపన చేయడం తగదు- ఓటు బ్యాంకుగా వాడుకున్న గత పాలకులు- సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి జి సాంబయ్య**



పాలకుర్తి,మే5(తెలంగాణ, పత్రిక): దాదాపు మూడు దశాబ్దాలుగా ఇండ్ల పట్టాలకు ఎసి రెడ్డి నగర్ వాసుల నోచుకోలేదని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జనగాం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అన్నారు. సోమవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పాలకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో ఏసి రెడ్డి నగర్ కాలనీ నుంచి గుడివాడ చౌరస్తా, రాజీవ్ చౌరస్తా మీదుగా తాహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా నిర్వహించి అధికారులకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య పాల్గొని మాట్లాడారు. ఇల్లు లేని నిరుపేదలు 1998లో గుడిసెలు వేసుకొని ఇండ్లు నిర్మాణం చేసుకున్నారని, దాదాపు మూడు దశాబ్దాలు కావస్తున్నప్పటికీ నేటికీ ఇండ్ల పట్టాలు ఇవ్వకపోవడం విచారకరమన్నారు. అనేక ఏళ్లుగా పేద ప్రజలు ఇండ్ల పట్టాల కోసం ఎదురు చూశారని, గత పాలకులు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం గుడిసేవాసుల్ని ఉపయోగించుకున్నారని గుర్తు చేశారు. అనేక పోరాటాల ద్వారా ఇండ్ల నిర్మాణంతోపాటు కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు, ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. సగం మంది కాలనీవాసులకి 2005లో స్థానిక గ్రామపంచాయతీ ఇంటి నెంబర్లు ఇచ్చారని, మిగతా వారికి ఇవ్వలేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మిగతా వారికి ఇంటి నెంబర్లు వేయాలని, కాలనీవాసులందరికీ హక్కు పత్రాలు కల్పించాలని ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతోజు రజిత, జిల్లా కమిటీ సభ్యులు జీడి సోమయ్య, మండల కార్యదర్శి కొనకటి కలింగరాజు, నాయకులు మహంకాళి శ్రీనివాస్, తూర్పాటి సారయ్య, గాయాల బాబు, ఏసి రెడ్డి నగర్ కాలనీవాసులు, అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు శేరు మల్లికాంబ, మామిండ్ల జయమ్మ, శెవ్వ బుచ్చమ్మ, సూరమ్మ, లచ్చమ్మ, ఇందిర, సుజాత, మంజుల, రమ, రజిత, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఘన్ముక్ల మోడల్ స్కూల్ లో ఇంటర్ ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల...

## మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మోయిజ్ బేగ్...



వీణవంక ప్రతినిధి,మే 5( తెలంగాణ పత్రిక): తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీ, ఘన్ముక్ల, వీణవంక మండలం లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేయబడిందని, ప్రిన్సిపల్ మో యిజ్ బేగ్ మాట్లాడుతూ.. టెన్త్ పాస్ అయిన విద్యార్థులు ఆన్లైన్ దరఖాస్తుల సమర్పణ కోసం, డబ్ల్యు డబ్ల్యు డాట్. టీఎస్ మోడల్ స్కూల్స్. డాట్ కం లోఆన్లైన్ దరఖాస్తు సేవ 05మే 2025 నుండి 20 మే 2025 వరకు అందుబాటులో ఉంటుందని,ఎంపికైన విద్యార్థుల జాబితా 26 మే 2025న సంస్థ నోటీసు బోర్డులో ప్రదర్శించబడుతుందని, సర్టిఫికెట్ల ధృవీకరణ, ప్రవేశ ప్రక్రియ పూర్తి చేయడం 27నుండి31మే 2025 వరకు పూర్తవుతుం దని,సీట్ల కేటాయింపు ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలలో మెరిట్, రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా ఉంటుందని,ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్బుక్‌లు, ఈఏపి సెట్/నీట్ కోచింగ్, కెరీర్ కౌన్సెలింగ్, బాలికలకు హాస్టల్ సౌకర్యం, వృత్తిపరమైన కోర్సులు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, వివిధ సహ–పాఠ్య కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశాలు లభిస్తాయని,ఒక ఉన్నత సంస్థలో భాగమయ్యే అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, టెన్త్ పాస్ అయిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఓ ప్రకటనలో కోరారు.

# ప్రజావాణిలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని పిర్యాదు..



కోటగిరి తెలంగాణ పత్రిక మే5.కోటగిరి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కనుండి ప్రభుత్వ ఉన్నత సెకండరీ పాఠశాల నుండి ఖబ్రస్థాన్ పక్కనుండి ఎక్లాస్పూర్ వెళ్లే రోడ్డును 33 ఫీట్ల సీసీ రోడ్ నిర్మాణం చేపట్టాలని సోమవారం నాడు స్థానిక నాయకులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్థానిక తహసీల్దార్ కు , పంచాయతీ రాజ్ ఏఈకి, కోటగిరి జీపీ ఈవో వినతి పత్రం అందజేశారు. అధికారులు పట్టించుకోవటంలేదని గవర్నమెంట్ స్కూల్ నుండి హాస్పిటల్ వరకు ఉన్న ఈ రోడ్డు గతంలో పోతంగల్ కు వెళ్లే ప్రధాన దారిగా ఉండేదన్నారు . కొందరు ఖబ్రస్తాన్ స్థలాన్ని కబ్జా చేయటానికి ప్రయత్నిస్తున్నారన్నారు . 33 ఫీట్ల రోడ్డు కబ్జాకు గురై ప్రస్తుతం పదిఫీట్లు మాత్రమే ఉందని ఆరోడ్డుకు వెంటనే సరిహద్దులను నిర్ణయించి 33ఫీట్ల సీసీ రోడ్డు వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు .కొత్తపల్లి, ఎక్లాస్ పూర్,బీసీ కాలనీ,మిర్జాపూర్ కాలనీ,పోచారం కాలనీ ప్రజలు ఆరోడ్డు గుండానే నిత్యం ప్రయాణిస్తుంటారని ,ఆయా గ్రామాల పాఠశాల విద్యార్థులు గవర్నమెంట్ స్కూల్ కు వచ్చేందుకు ,పాలిటెక్నిక్ కాలేజ్కు వెళ్లే స్టూడెంట్లు నిత్యం ఈ రోడ్డు ద్వారానే ప్రయాణిస్తుంటారని పేర్కొన్నారు. 33 ఫీట్ల రోడ్డు కబ్జాకు గురై పక్కనే ఖబ్రస్తాన్ ఉండటంతో ప్రస్తుతం అడవిని తలపిస్తుందన్నారు. వెంటనే స్పందించి ఎన్ఆర్ఈజీఎస్, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏముల నవీన్ పత్తి సతీష్ మామిడి శ్రీనివాస్ వడ్ల శ్యాం మహేష్ రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# మేమెంతో మాకంత వాటా" సాధించేవరకు పోరాటం

# బిసి మేల్కొలుపు - రథ యాత్ర ప్రారంభం

## - బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్





తెలంగాణ పత్రిక , కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, ప్రతినిధి: జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకు అంత వాటా నినాదంతో బీసీ మేల్కొల్పు యాత్ర కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, వాంకిడిలో ప్రారంభం అయింది, స్థానిక అంబేద్కర్ భవన్లో ప్రజా సంఘాలు, కుల సంఘాలు సమావేశమై అనంతరం బీసీ మేల్కొల్పు యాత్ర జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు సరియైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా పేదవారుగా ఉన్నారని నిజానికి ఈ దేశానికి మూల నివాసులైన ప్రజలు మెజారిటీ ప్రజలు బీసీలనీ, ఈ స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ ప్రజల లక్ష్యాలను పక్కనపెట్టి కార్పొరేటీకరణకు, పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించాలని, జనాభా ప్రాతిపదికన వాటాను అందించాలని తద్వారా బీసీల అభివృద్ధి సాధించి ప్రతి పౌరుడు అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది కాబట్టి దేశ అభివృద్ధికి దోహదపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, గతంలో బీసీల ప్రాథమిక హక్కుయైన కుల గణన సాధన కోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్న ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, బీసీల అభివృద్ధి కోసం మండల కమిషన్ చేసిన సిఫారసులను తుంగలో తొక్కారని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీలకు స్వాతంత్రం పోయిందని కాబట్టి విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటాను సాధించినప్పుడే నిజమైన విముక్తిని సాధిస్తామని బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, బీసీ ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాద్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు చేయబోయే బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఈ యాత్ర అలంపూర్ లో ముగుస్తుందని తెలిపారు. అదేవిధంగా మాలి సంఘం ఉపా అధ్యక్షులు గుర్నులే నారాయణ, బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు అశోక్,అరె సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాం,మాజీ సింగల్ విండో చైర్మెన్ జాబురే పెంటు,, ఎస్ ఎస్ డి జిల్లా బాధ్యులు సందేర్వాలి సంఘం జిల్లా అధ్యక్షులు మెంగాజీ,నాయకులు జైరాం,విజయ్, గాండ్ల సంఘం నాయకులు బండే తుకారాం,పద్మశాలి సంఘం అధ్యక్షులు ఒడ్డేపల్లి సతీష్, ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్జ్, బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసభట్టు మధుసూదన్ రాజు, రాష్ట్ర నాయకులు జినుకల లక్ష్మణరావు, గజవెల్లి మనోహర్, చిలుకమారి శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా, అధ్యక్షులు చిదురాల సతీష్,ఇప్పకాయల సాగర్, మిట్ట లక్ష్మన్, క్యాతం మహేందర్,

# విశిష్ట గుర్తింపు కార్డు కోసం రైతులు వివరాలు నమోదు చేసుకోవాలి....

## నంగునూరు మండల వ్యవసాయ శాఖ అధికారి గీత



నంగునూరు, మే 05(తెలంగాణ పత్రిక):రైతులకు 11 అంకెలతో ఆధార్ తరహాలో విశిష్ట గుర్తింపు కార్డులు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతుల నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) ప్రాజెక్టులో రైతులందరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.గీత సూచించారు. సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతుల పేర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ ఆధార్ సంఖ్యతో అనుసంధానమైన పట్టాదారు పాసు పుస్తకంలోని భూ యాజమాన్య వివరాలను తమ కార్యాలయంలో అన్ లైన్ లో నమోదు చేస్తామని తెలిపారు. ఇందు కోసం రైతులు స్వయంగా తమ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు అనుసంధానమైన ఫోన్ తీసుకుని రావాలని చెప్పారు. వివరాలను నమోదు చేసే సమయంలో ఆధార్ కు ఫోన్ నంబరుకు మూడు సార్లు ఓటీపీ వస్తుందని చెప్పారు. వివరాల నమోదు విజయవంతంగా పూర్తయిన తరువాత రైతులకు గుర్తింపు కార్డును కేటాయిస్తారని చెప్పారు. ఈ నెంబర్ తో భవిష్యత్తులో రైతులకు వివిధ వ్యవసాయ పథకాలను కేంద్ర ప్రభుత్వం వర్తింప జేసే అవకాశం ఉందన్నారు. రైతులు జూన్ 5వ తేదీ వరకు తమ వివరాలను నమోదు చేయించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి సాయి వర్మ, రైతులు కత్తుల రాజిరెడ్డి, డాకూరి కోటేశ్వర్ రెడ్డి, సొప్పరి రాములు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తి ఎంజీ ప్రియదర్శి అకాల మరణం పట్ల ఐలు జిల్లా కమిటీ సంతాపం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 05:తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి ఎంజీ ప్రియదర్శి అకాల మరణం న్యాయ రంగానికి తీరని లోటు అని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి వెంకటరెడ్డి అన్నారు. ఆమె జిల్లా న్యాయమూర్తిగా ఉన్న సమయంలో ఎనలేని సేవలందించి, న్యాయవ్యూహాలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తేవడంలో తనదైన ముద్ర వేసారు. ఇటీవల కాలంలో ఆమె హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతిని పొందడం న్యాయ రంగానికి గర్వకారణంగా నిలిచిన సందర్భంలోనే, ఆమె అకాల మరణం వార్త అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసిందని, అన్నారు. గౌరవ న్యాయమూర్తిగా ఆమె చేసిన సేవలు,ఆమె తీర్పులు న్యాయవ్యవస్థ పట్ల నమ్మకాన్ని బలపరిచినవే కాక, సమాజంపై సానుకూల ప్రభావం చూపినవిగా నిలిచాయి. ఈ సందర్భంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరఫున ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము. ఆమె న్యాయ సేవలు చిరస్మరణీయమవుతాయని ,న్యాయవాదుల హృదయాల్లో ఆమె స్మరణ శాశ్వతంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా గౌరవాధ్యక్షులు కుక్కదువ్వ సోమయ్య,అధ్యక్షులు బోల్లెపల్లి కుమార్,ఉపాధ్యక్షులు తడక మోహన్,పాల్వంచ జగతయ్య, ఎండీ నేహాల్,సహాయ కార్యదర్శి శ్రీహరి,సీసా శ్రీనివాస్,చింతల రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

# జనగణన ,కులగణనతో వెనుకబడిన అన్ని వర్గాల వారికి న్యాయం


## జనగణన దేశ అభివృద్ధికి మార్గదర్శిని, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనం...బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్



నర్సంపేట మే 05 (తెలంగాణ పత్రిక): మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ జనగణన తో పాటు కులగణన చేయాలని తలపెట్టిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి వరంగల్ రోడ్ సర్కిల్ లో గల అమరవీరుల స్థూపం దగ్గర నర్సంపేట పట్టణ బీజేపీ నాయకులతో కలిసి పాలభీషేకం చేసిన బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మాట్లాడుతూ.. మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ తలపెట్టిన జనగణనతో పాటు కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు,జనగణన కులగణన సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో ముఖ్యమైన విషయమని, 1972 ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి 10 ఏళ్లకోసారి 15 సార్లు కొనసాగించారని, చివరిగా 2011 లో చేపట్టగా తరువాత కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని వెల్లడించారు, ఈ వివరాలు సేకరించడం ద్వారా వెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం, రిజర్వేషన్ల విధానం, వనరుల పంపిణీ, విద్యా ,ఉద్యోగం ఎన్నో ఇతర ప్రయోజనాలు ఉన్నాయన్నారు, కులాల వాస్తవ జనాభా, ఆర్థిక పరిస్థితి, వారు ఏ ప్రదేశాలలో ఉన్నారో తెలుసుకుని, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయవచ్చన్నారు, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో డేటా సేకరణ చాలా సులువని, జనగణన ఒక దేశం అభివృద్ధికి మార్గదర్శిని అని అలాగే, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమని అన్నారు, మనందరం ఇందులో భాగస్వాములవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్,రూరల్‌మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ,బిజెపి నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శులు చేను నరేష్, సామల ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు పొనుగోటి రవీంద్ర చారి, దుగ్యాల సమ్మయ్య, ఠాకూర్ శివాంజన్ సింగ్, నూనె రంజిత్, రూరల్ నాయకులు బట్టు మదన్, తాళ్లపల్లి రాము, బూసాని సుదర్శన్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్, కార్యదర్శి చిలువేరు అన్వేష్, నర్సంపేట యువ మోర్చా అధ్యక్షులు తప్పెట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణంపై కార్ల్ మార్క్స్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 05 మే( తెలంగాణ పత్రిక) 'ప్రకృతిలో భాగంగానే మనిషి మనుగడ సాగిస్తున్నాడు. కాబట్టి ప్రకృతి మనిషి దేహమే. మానవజాతి అంతరించిపోకుండా ఉండాలంటే మనిషి ప్రకృతితో నిరంతరం సంభాషిస్తూ ఉండాలి. సంబంధం కలిగి ఉండాలి. మనిషి భౌతిక, మానసిక జీవితం ప్రకృతితో ముడిపడి ఉంటుందని అంటున్నామంటే ప్రకృతి తనతో తాను ముడిపడి ఉందని అర్థం, ఎందుకంటే మనిషి ప్రకృతిలో భాగమే'. 'చేప' సారాంశం నీటిలో దాని అస్తిత్వమే. 'మంచి నీటి చేప' సారాంశం నది లోని నీరు. ఒకసారి ఆ నదిని పరిశ్రమ అవసరాల కోసం వినియోగించడం మొదలు పెట్టాక, పరిశ్రమల నుండి వెలువడే రసాయనాలతో, వ్యర్థ పదార్థాలతో, మరపడవలతో ఆ నది కలుషితం అయిన తర్వాత, లేదా ఆ నది నీటిని వేరే అవసరాల కోసం పక్కకు మళ్లించిన తర్వాత చేప అస్తిత్వానికి అవసరమైన మాధ్యమం లేకుండా పోతుంది. అంటే చేప తన అస్తిత్వాన్ని కోల్పోతుంది'. 'లండన్ లోని 45 లక్షల మంది ప్రజలు తమ విసర్జనలతో థేమ్స్ నదిని కలుషితం చేయడం మినహా చేయగలిగిందేమీ లేదు. దాని మూల్యం మాత్రం భారీగా ఉంటుంది'. 'ఒక సమాజం మొత్తంగానీ, ఒక యావత్తు దేశం గానీ, లేదా భూమిపై ఉన్న మొత్తం సమాజాలన్నీ కలుపుకున్నాగానీ వారు భూమికి యజమానులు కారు. కేవలం ఆ భూమిపై గల వనరులను వినియోగించుకోవడం, దాని ప్రయోజనాలు పొందడం మాత్రమే వారు చేయాలి. తమ తరువాతి తరాలకు ఈ భూమిని మరింత మెరుగైన స్థితిలో అప్పచెప్పడం వారి బాధ్యత.' 'భూమి–ప్రకృతితో మానవుల సంబంధాలు ఒక హేతుబద్ధమైన పద్ధతిలో (సమ సమాజంలో –అను) పునఃనిర్మించబడిన తరువాత బానిసత్వ వ్యవస్థ మాదిరిగానో, భూస్వామ్య పెత్తందారీ విధానం మాదిరిగానో, వ్యక్తిగత ఆస్తి అనే అర్థంలేని ప్రాతిపదికనో కాకుండా... మనిషికి, భూమికి మధ్య సాన్నిహిత్యం పెరుగుతుంది. ఎందుకంటే ఈ వ్యవస్థలో భూమి సరుకుగా పరిగణించబడదు గనుక! 150 సంవత్సరాల క్రితమే మార్క్స్ వివిధ సందర్భాలలో వ్యక్తం చేసిన పై అభిప్రాయాలు ఎంత ముందుచూపుతో ఉన్నాయో చూడండి! మానవ సమాజం ప్రకృతి నుండి వేరుపడితే కలిగే హానికర పర్యవసానాల గురించి మార్క్స్ చేసిన హెచ్చరికలు సరైనవేనని నేడు జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.



## ఉప్పల్ రింగ్ రోడ్డులో గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 5 (తెలంగాణ పత్రిక)తుమాటి గోపికృష్ణారెడ్డి తండ్రి శ్రీనివాసరెడ్డి, వయసు 27 సంవత్సరాలు, వృత్తి హాస్టల్ బిజినెస్, నివాసం ప్రేమలత అపార్ట్మెంట్ డిమార్ట్– అన్నోజిగూడ, స్వగ్రామం కోదాడ సూర్యాపేట జిల్లా సోమవారము ఉదయము సుమారు 1: 40 గంట నిమిషాలకు అతడి యొక్క టూవీలర్ గ్లామర్ బైక్ పైన చైతన్యపురి నుండి అన్నోజిగూడ కు వస్తూ మార్గమధ్యంలో నాగోల్ మెట్రో స్టేషన్ పిల్లర్ నెంబర్ 819 దగ్గర యూటర్న్ తీసుకుంటుండగా ఉప్పల్ నుంచి నాగోలు వెళ్తున్నటువంటి గుర్తు తెలియని ఒక లారీ డ్రైవర్ లారీని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ గోపికృష్ణారెడ్డి బైకును ఢీకొట్టగా అతడు రోడ్డుపై పడిపోవడంతో లారీ అతని తొక్కించుకుంటూ సుమారు 10 మీటర్ల దూరం ఈడ్చుకొని వెళ్ళింది అందువల్ల తీవ్ర గాయాలు కలిగి శరీరం నుజ్జు నుజ్జు అయిపోయి గోపికృష్ణారెడ్డి రోడ్డుపైన అక్కడికక్క చనిపోవడం జరిగింది, మృతుడికి రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది, సంతానం లేరు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు, పోలీసు వారు కేసు నమోదు చేసి గుర్తుతెలియని లారీ కోసం గాలింపు చర్యలు చేపట్టి దర్యాప్తు చేస్తున్నారు.

## వేసవి శిక్షణ శిబిరంతో ఎంతో ఉపయోగం




– ఎంఈఓ దోమకొండ అంజయ్య లదుబ్బాక ప్రతినిధి, మే05(తెలంగాణ పత్రిక): దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలంలోని భూంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం ముగింపును ప్రధానోపాధ్యాయులు కిషన్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి దోమకొండ అంజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పిల్లలలోని సృజనాత్మకతను వెలికి తీయడానికి వారిలోని నైపుణ్యాలు పెంపొందించడానికి బొమ్మలు గీయడం, కథలు చెప్పడం, నీతి పద్యాలు నేర్చుకోవడం ఈ వేసవి శిక్షణ శిబిరం ఎంతో తోడ్పడిందని విద్యార్థులలో తెలుగు, ఆంగ్లం చేతిరాత యోగ, ధ్యానం వంటి నేర్పడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భూంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ గౌతమి, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వరి, బాలకృష్ణ, ఇందిరా విద్యా వాలంటీర్లు సరిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి సిబిల్ స్కోరు తప్పనిసరి...!!

### సిబిల్ స్కోర్ తో లింకు పెడుతున్న బ్యాంకర్లు



సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 05 తెలంగాణ పత్రిక : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుద్యోగుల స్వయం ఉపాధి పథకం,రాజీవ్ యువ వికాసం పథకానికి అప్లైచేసుకున్న యువతీ,యువకులకు సిబిల్ స్కోరు తప్పనిసరి కానుంది.? గతంలో ఏవైనా లోన్లు తీసుకొని కట్టనివారు అప్లికేషన్లు తిరస్కరణకు గురయ్యే అవకాశముంది. దరఖాస్తుదారుల లోన్ హిస్టరీ,సిబిల్ స్కోర్ వివరాలను బ్యాంకుల నుంచి సేకరించేందుకు సర్కారు చర్యలు చేపట్టింది.వాటి ఆధారంగా 40%శాతం అప్లికేషన్లు రిజక్ట్ అయ్యే అవకాశముంది.రాష్ట్ర వ్యాప్తంగా ఈ స్కీం కోసం 16.25 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.

## ఇండ్లపై విద్యుత్ వైర్లతో పొంచి ఉన్న ప్రమాదం వాటిని తొలగించాలని విద్యుత్ అధికారికి వినతి పత్రం అందజేసిన మహిళలు

గొల్లపల్లి మే 05(తెలంగాణ పత్రిక)గొల్లపల్లి మండల కేంద్రంలో మోడల్ స్కూల్ పక్కనే ఉన్న కాలనీవాసులు 11 కె.వి విద్యుత్ వైరులు ఇండ్లపై నుండి విద్యుత్ వైర్లతో బిక్కిబిక్కి మంటున్న కాలనీవాసులు ఆదివారం జరిగిన విద్యుత్ ప్రమాదం తెలిసిన విషయమే వెనుగుమట్ల వెళ్లే 11 కేవీ విద్యుత్ వైరు తేగి కింద పడడం తో ఒక్కసారిగా మంటలు చెలరేగడం తో ప్రమాదం తప్పింది ఇప్పటికైనా ఇండ్లపై నుండి వెళ్లిన విద్యుత్తు వైర్లను తొలగించాలని గొల్లపెల్లి మండల విద్యుత్ శాఖను వేడుకుంటున్న ఆకాలనీ మహిళలు



## అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీయులను బహిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

### హుస్నాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు

హుస్నాబాద్ ప్రతినిధి, మే 5 (తెలంగాణ పత్రిక) వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని వీసా గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న లేదా వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తాన్ జాతీయులను వెంటనే గుర్తించి బహిష్కరించాలని కోరుతూ హుస్నాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో స్థానిక బిజెపి నాయకులు, వినతి పత్రం అందజేశారు. అనంతరం హుస్నాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన మరియు తీవ్రమైన అంశం కాబట్టి అటువంటి వ్యక్తుల వివరాలను ఆలస్యం చేయకుండా గుర్తించి అవసరమైన విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని . ఇది చాలా సున్నితమైన అంశం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్థానిక పరిపాలన శాఖ వేగంగా తగిన నిర్ణయాలు తీసుకొని ఈ ప్రాంతంలో అక్రమంగా నివసిస్తున్న పాక్ జాతీయులను వారి దేశానికి వెంటనే పంపించి భద్రతాపరమైన సమస్యలు రాకుండా చూడాలని కోరారు రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు సోమవారం హుస్నాబాద్ తాహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు భూక్య



సంపత్,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొమ్మగాని సతీష్,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు సీనియర్ నాయకులు కొత్తపల్లి అశోక్,వెలదండి రాజేంద్ర ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయికుంట చందు, గదాస్ రాంప్రసాద్,పెందోట భూషంకర్,మురళి మోహన్, చెన్నవేణి రవీందర్, వేల్పుల నాగార్జున, నారోజు నరేష్, ఆషాడం శ్రీనివాస్,పుదారి కిష్టయ్య, నార్లపురం సత్యం,అరుణ్, బొల్లి సుధాకర్, కుమారస్వామి,మల్లేష్, చంద్రశేఖర్ రెడ్డి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమం



తుర్కపల్లి, మే 5 (తెలంగాణ పత్రిక)రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, అన్నదాతల అవగాహన కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఈనెల 5 నుండి జూన్ 13 వరకు అన్నదాతలకు అవగాహన కార్యక్రమాలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తక్కువ యూరియా వాడాలని, సాగు ఖర్చును తగ్గించాలని, అవసరం మేరకే రసాయనాలు వినియోగించాలని, నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, రసీదును భద్రపరచాలని, కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందాలని, సాగునీటిని ఆదా చేయాలని, భావితరాలకు అందించాలని, పంట మార్పిడి పాటించాలని, సుస్థిర ఆదాయాన్ని పొందాలని, చెట్లను పెంచాలని, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న గ్రామాల్లోని ఏ ఈ ఓ లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జిల్లా వ్యవసాయ అధికారిని శాంతి నిర్మల, మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా, శాస్త్రవేత్తలు డాక్టర్ హిందూధర్, డాక్టర్ ప్రసూన, ఏ ఈ ఓ లు పృథ్వీరాజ్, దివ్య, జెస్సి, తిరుమలరావు, కావ్య శ్రీ, రాకేష్, రైతులు పాల్గొన్నారు.

## తిరుపతి నాయక్ ను పరమర్శించిన మాజీఎమ్మెల్యే సుంకేరవిశంకర్

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 5:బిఆర్ఎస్ 25 వసంతాల రజతోత్సవ సభ విజయవంతం కొరకు బస్సుల ఏర్పాట్లు కార్యక్రమంలో ప్రైవేట్ కాలేజీకి వెళ్లిన సందర్భంగా మాజీ కొత్తపల్లి వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్ ఇటీవలే ప్రమాదవశాత్తు తన కాలి కి ఫ్రాక్చర్ అయి గాయపడినారు అని తెలుసుకొని వారి స్వగృహం చింతకుంట శాంతి నగర్ లో కలిసి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా సుంకేరవిశంకర్ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన విషయాలు తెలుసుకుని త్వరగా కోలుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారుపార్టీ కార్యక్రమంలో భాగంగా తన కాళ్లకు అయినా గాయాన్ని సైతం లెక్కచేయకుండా రజతోత్సవ సభకు విజయవంతం అవ్వాలని తిరుపతి నాయక్ పడిన తపనకు పార్టీ అధిష్టానం ముందు తప్పక ఉంచుతానని పార్టీ మంచి గుర్తింపు ఇస్తుందని పార్టీ కోసం కష్టపడే వారిని కేసీఆర్ సార్ ఎప్పటికీ తమ యదిలో ఉంచుకుంటారని ఆయన తెలిపారు వారి వెంట మాజీ గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు గంగయ్య తదితరులు ఉన్నారు



## అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి. 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



### బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

నర్సంపేట మే 05 (తెలంగాణ పత్రిక) దేశవ్యాప్తంగా ఉన్న అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని వారందరికీ లేబర్ శాఖ ద్వారా సంక్షేమ పథకాలు అందజేయాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఈరోజు ఐస్ క్రీమ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం యూనియన్ అధ్యక్షుడు కొమురయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ దేశంలో నాలుగున్నర కోట్ల మంది కార్మికులు రోజువారీగా పనులు చేసుకుంటూ కార్మిక చట్టాల అమలుకు దూరంగా ఉంటున్నారని వారందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే పార్లమెంటులో సమగ్ర బిల్లు పెట్టి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా చట్ట సవరణలు చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 20న దేశవ్యాప్తంగా అసంఘటిత కార్మికులు సమ్మె చేయబోతున్నారని ఆ సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు సమావేశానంతరం .నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .అధ్యక్షులుగా చెరుపల్లి కొమరయ్య, కార్యదర్శిగా ఎండి అజీమ్, ఉపాధ్యక్షులుగా సలేంద్ర చేరాలు, కోశాధికారిగా గుండు స్వామి, కమిటీ సభ్యులుగా అన్నే బోయిన రాజు, జి సారయ్య, రాజు, మహేందర్ ,నరసయ్య , శ్రీను బద్రు, పాషా, తదితరులు పాల్గొన్నారు

## చీఫ్ సెక్రటరీని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 5:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీ రామకృష్ణ రావు ని మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ నేడు డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మర్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా సీనియర్ ఐఏఎస్ అధికారి రామకృష్ణారావు సారథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం సహకారంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుందని ప్రజలు ఆశించిన సంక్షేమ పరిపాలన అభివృద్ధి జరుగుతుందని సంపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నామని కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.

## ప్రజావాణి లో 148 దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 05 :– కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారులు తమ సమస్యలను దరఖాస్తు రూపం లో సమర్పించారు. జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఓపికగా విని సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కరించాలని తెలిపారు ప్రజావాణి లో 148 దరఖాస్తులు వచ్చాయని, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్, పంచాయితి, విద్య,రెవెన్యు, తదితర శాఖ, ల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందనీ ఆన్నారు. ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి సోదరి మహాలక్ష్మి దశదినకర్మల్లో పాల్గొన్న. రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి మే 5 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి సోదరీమణి నాగళ్ళ మహాలక్ష్మి, ఇటీవల మరణించారు. మున్సిపాలిటీ పరిధి కరకవాగులోని ఆమె స్వగృహంలో జరిగిన దశదినకర్మల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు,పాల్గొని నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దబాబు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్, రాజు, ఉదయ్, పాల్గొన్నారు.

## టాస్క్ఫోర్స్ ఎస్సై ప్రవీణ్ కు మరో అత్యున్నత పురస్కారం- షీల్డ్ బహుకరించిన. ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి

కొత్తగూడెం ఆర్ సి మే 5 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం:–సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్ అవార్డు అందుకున్న ఎస్సై కొత్తగూడెం ( ) కొత్తగూడెం టాస్క్ఫోర్స్ – సీసీఎస్ ఎస్సై గా విధులు నిర్వర్తిస్తున్న జలకం ప్రవీణ్ సోమవారం హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్లో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్ పురస్కారం అందుకున్నారు. ప్రజల కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టి 24 గంటలు కష్టపడుతున్న పోలీసుల సేవలను గుర్తించి వారికి జీ తెలుగు న్యూస్ ఈ అవార్డులను అందిస్తోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి విశేష సేవలు అందించిన పోలీసులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రవీణ్ కుమార్ ను అభినందించారు. ఎస్సై ప్రవీణ్ మాట్లాడుతూ ఈ పురస్కారం మరింత బాధ్యతను పెంచిందని, విధి నిర్వహణలో తనకు సహకరించిన జిల్లా అధికారులు, సహచర బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో పాటు స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, డీజీపీ డాక్టర్ జితేందర్, హైదరాబాద్ నగర కొత్వాల్ సీవీ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు నేరుగా ప్రజలకే

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 05:బాల్కొండ నియోజకవర్గం:ఈరోజు వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలో వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సారెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామంలోని ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న మానాల మోహన్ రెడ్డి (రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు). ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల యొక్క సమస్యలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని అధికారులతో మాట్లాడి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని,గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయో,లేవో అని నేరుగా ఈరోజు వారి వద్దకే వెళ్లి తెలుసుకున్నారు.ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు నేరుగా ప్రజలకే చేరే విధంగా కృషి చేస్తున్నారని,అందులో ముఖ్యంగా మహిళకు ఉచిత బస్సు సౌకర్యం,500సబ్సిడీ సిలిండర్,రైతులకు సన్న ధాన్యానికి 500/- బోనస్, అర్హులైన రైతులకు రెండు లక్షల రుణ మాఫీ,నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు,గృహ జ్యోతి పథకం ద్వారా 200యూనిట్ల లోపు వాడిన వారికి ఉచిత విద్యుత్, పేదలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు



చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేందర్ , వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్ , వేల్పూర్ మండల బీసీ సెల్ అధ్యక్షులు రమణ , జిల్లా జనరల్ సెక్రటరీ దామోదర్ గౌడ్ , జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ భూమా రెడ్డి ,బాల్కొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఆత్మరామ్ , అక్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు మల్లారెడ్డి , రామన్నపేట్ గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నాల చిన్నయ్య ,మోహన్ , నితీష్ , శోభన్ , సృజన్ , శ్రీను ,మహేష్ , గణేష్ , కిషన్ , హరీష్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో పేదలకు అందని ఇందిరమ్మ ఇల్లు

**- గాడి తప్పుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు.**
**- కొన్ని గ్రామంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లే అందట్లేదు.**
**- గ్రామాలలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ నాయకులు.**

డోర్నకల్ మే 5 (తెలంగాణ పత్రిక) ఇల్లు లేని నిరుపేదల కోసమె రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇంటి పథకం అమలు చేస్తుంది. ప్రతి పల్లెలోనూ గ్రామ కమిటీ ఖరారు చేసిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని నిబంధనలు కూడా పెట్టింది. కానీ ప్రజా ప్రభుత్వంలో నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందట్లేదని మరిపెడ మండలం గిరిపురం పంచాయితీకి చెందిన పాష ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో గ్రామాలలో నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందడం కష్టతరంగా మారింది. పాషకు గుండె ఆపరేషన్ అయిందని తన తన భర్తను ఇంటి వద్దనే ఉంచి కూలి పనులు చేసుకుంటూ భర్త ఇద్దరు కొడుకులను కుటుంబాన్ని



పెద్దదిక్కుగా కుటుంబ పోషణ చేస్తుంది. గట్టిగా గాలి దుమారం వస్తే ఎప్పుడూ కూలుతుందనే భయం వేస్తుందని గృహిణి మైబూబి ఆవేదన వ్యక్తం చేస్తున్నది. దయచేసి ఇప్పటికైనా గ్రామంలో సంబంధిత అధికారులు పర్యటించి వాస్తవాలు తెలుసుకొని మాకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలి.

# వేములవాడ రాజన్న సేవలో సింగర్ మానుకోట ప్రసాద్

వేములవాడ, మే,5, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం సింగర్ మానుకోట ప్రసాద్ దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం తర్వాత నాగిరెడ్డి మండపంలో అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.సింగర్ మానుకోట ప్రసాద్ మాట్లాడుతూ.స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని,తెలంగాణలో ఏ ప్రాంతంలో ఏ ఇంట్లో పనులు మొదలు పెట్టాలన్న వేములవాడ రాజన్నను దర్శించుకొని మొదలు పెట్టడం అనవాయితీగా వస్తుందని చెప్పారు.చాలా సార్లు స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని అన్నారు. త్వరలోనే వేములవాడ రాజన్న గుడిపై,రాజన్నపై కొత్త సాంగ్ తో మీ ముందుకు వస్తున్నానని పేర్కొన్నారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ టెంపుల్ చానెల్ ఎస్ ఆర్ ఆర్




ఎస్ డి యూట్యూబ్ చానెల్ ను లైక్,షేర్,సబ్స్క్రైబ్ చేయడం ద్వారా ఆలయంలో జరిగే పూజలు,వార్తల వివరాలను,సమాచారం మీరు త్వరగా చూడవచ్చని అన్నారు.

# అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**- బిఆర్ఎస్ పార్టీ డిమాండ్**

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక మే 5 అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నరసింహులు గౌడ్ టౌన్ కార్యదర్శి చిన్న బాలరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లపై అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపాలిటీ కమిషనర్ రవి బాబుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పై అధికార పార్టీ కార్యకర్తలకే ఇండ్లు పంపిణీ చేస్తున్నారని నిజమైన ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు



నిజమైన ఇల్లు లేని నిరుపేదలకు ఉంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు

# చిన్నపిల్లలకు ఉరివేసి కన్న తండ్రి ఆత్మహత్య..

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి... తన భార్య మంజుల చెప్పకుండా వెళ్లిపోయిందని ఆవేదనకు గురి అయిన ఆమె భర్త తండ్రి పిల్లలకు ఉరివేసి ఆత్మహత్య చేసుకున్న సంఘటన. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ లో సోమవారం చోటుచేసుకుంది. పిల్లలు మారిన్ (13) ఆరాధ్య (12) ఏళ్లకు చిన్న పిల్లలకు ఉరివేసి కసాయి తండ్రి చంపేశాడు. ఆ తర్వాత తండ్రి సుభాష్ 42 ఆయన కూడా ఉరివేసుకొని మరణించాడు. దీనికి కారణం భార్యాభర్తల మధ్య గొడవలే అని ఊరువాడ అనుకుంటున్నారు. వారిద్దరు కొట్లాడుకొని పిల్లలను అనార్థంగా చంపేయడం ఆయన చనిపోవడం మూర[illegible]త్వానికి మూరు[illegible]డని ప్రజలు అనుకుంటున్నారు. పెళ్ళాం ఎల్లిపోయిందని ధైర్యంతో ఉండవలసిన సుభాష్ పిల్లలను ఎంపీ మరి అతను చనిపోవడం ఇది ధైర్యసహసాలకు అనుకూలంగా లేదని ఊరు ప్రయోగాలు తెలుపుతున్నారు. పెళ్ళాం ఎల్లిపోయిన బైరసాహసాలతో పిల్లలను నడుపుకుంటూ పోషించి మంచిగా చదివించి ఉన్నత శిఖరాలకు



ఎదిగిస్తే తల్లి తనని తాను వచ్చి పిల్లల పంచానా పడుతుంది అని రోజు చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అయినా పిరికి తండ్రి పనికి పిల్లలు బలి అయ్యారు ఈ యొక్క కేసును కొండాపూర్ సీఐ వెంకటేష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# కార్మికుల సంక్షేమాన్ని మరిచిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

మఠంపల్లి, మే 5,(తెలంగాణ పత్రికసూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామ ప్రధాన కూడలిలో సిఐటియు జెండా గుండెపంగు కృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్మియా మాట్లాడుతూ శ్రమ దోపిడీదారులకు వెన్ను చూపక ఎదురింటి పోరాడిన అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో కార్మిక చట్టాలను రక్షించుకుంటామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక




విధానాలను ఖండిస్తూ ఉద్యమించాల్సిన అవసరం ఉందని కార్మికుల హక్కుల పరిరక్షణకై కార్మికులంతా ఏకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ భవన హమాలి కార్మికులు దేవదానం, గురువారెడ్డి,శ్రీను,భుక్యా సైదా, వెంకటేశ్వర్లు, వీరారెడ్డి,నాగరాజు, వీరస్వామి, వెంకట్ రెడ్డి, రవి,ప్రతాపరెడ్డి,బాలశౌరి తదితర కార్మికులు పాల్గొన్నారు.

# నర్సింగ్ కళాశాల బస్సును ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ...

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...... అందోలు - జోగిపేట నర్సింగ్ కళాశాలల బస్సులను రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. విద్యార్థులతో కలిసి కొద్దిసేపు బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా వైద్యాధికారి గాయత్రి దేవి పాల్గొన్నారు.. దామోదర్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం సంగారెడ్డి నుంచి జోగిపేట వరకు బస్సు నడిపేందుకు మేము సిద్ధంగా ఉన్నామని చదువుకునే విద్యార్థులు గట్టిగా ఉండి మంచిగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు చేసుకోవాలని ఆయన ఇలాంటి అప్పుడు కలెక్టర్ ఆఫీసులో బస్సును విద్యార్థులకు మంత్రి అందజేశారు ప్రతిరోజు బస్సులో వెళ్లి బస్సులో రావాల్సిన వారు కూడా రావచ్చని కళాశాలలో



సిబ్బంది ఇబ్బంది పెట్టిన తమకు చెప్పాలని ఆయన తెలిపారు. ఇలాంటి సదుపాయాలు కాంగ్రెస్ గవర్నమెంట్ లోనే ఉంటాయని అలాంటప్పుడు కాంగ్రెస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో బాగుపడే విధంగా నేర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టుల పోరాటాలే ఏకైక మార్గం...

**- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి**

డోర్నకల్ మే 05(తెలంగాణ పత్రిక)ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కమ్యూనిస్టుల పోరాటాలే ఏకైక మార్గం అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు.అయ్యగారి పెల్లి సిపిఐ గ్రామ శాఖ సమావేశం గుడికి పిచ్చయ్య అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మును పెన్నడు లేనివిధంగా దేశంలో ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగిపోయాయని మోడీ అవలంబించిన కార్పొరేట్ అనుకూల విధానాలతో దేశ సంపద కారు చౌకగా కట్టబెట్టడమే కారణమని తీవ్రంగా విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలు తీవ్రంగా పెరిగిన నిరుద్యోగ సమస్య మునుపెన్నడూ లేనివిధంగా పెరిగినా, రైతాంగం తీవ్ర సంక్షేమంలో కూరక పోయినా పట్టించుకోని ప్రభుత్వాలపై ప్రజా పోరాటాలే మార్గమని అన్నారు.బొల్లు వెంకన్న ను సిపిఐ గ్రామ కార్యదర్శిగా, సహాయ కార్యదర్శిగా గజ్జి చంద్రయ్య ను ఏడుగురుతో కమిటీని ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు.మేడే వారోత్సవాలలో భాగ%శీ%గా అమరవీరుల స్తూపం దగ్గర అరుణ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య కలగూర నాగరాజు నర్సింగం గురవయ్య క%శీ%థుల యాకయ్య బొడిగ పిచ్చయ్య తాడబోయిన యాకన్న జిన్న వీరయ్య సూర్యనారాయణ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ ముందున్న ప్రధాన సమస్య ఉగ్రవాదం

మే 5 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం భారతదేశం ముందున్న ప్రధాన సమస్య ఉగ్రవాదం అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఇందిరా భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ పహల్గంలో పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడిని కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు. భారతదేశ చర్యలను సమర్థించేందుకు సంసిద్ధంగా ఉండడం హర్షనీయమన్నారు. భారత ప్రభుత్వం ఉగ్రవాదం అణిచివేత పై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సబితమ్మ జన్మదిన వేడుకలు

శంషాబాద్ ప్రతినిధి మే 05,తెలంగాణ పత్రికశంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ విద్యా శాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యులు పట్లోళ్ల సబితా ఇంద్రా రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు మోహన్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంటా సతీష్, మండల్ బీ ఆర్ ఎస్ పార్టీ బిసి సెల్ ప్రెసిడెంట్ సత్యనారాయణ గౌడ్, నార్సింగ్ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, మండల్ బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ రాజశేఖర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గౌస్ పాషా, వివిధ గ్రామాల ఎంపిటిసిలు మాజీ



సర్పంచులు పార్టీ ప్రెసిడెంట్లు నాయకులు కార్యకర్తలు పాల్గొని సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కనుల విందుగా సాగిన గో మహా హారతి...

**- విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపిన మద్దిశెట్టి సామేలు**

సత్తుపల్లి, మే 05 (తెలంగాణ పత్రిక)విశ్వహింద్ మహాసంఘ్ ఆధ్వర్యంలో తెలంగాణ గడ్డ పైన ఆదివారం జరిగిన గో మహా హారతి కార్యక్రమం కనుల విందుగా సాగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. కె. లక్ష్మణ్, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, బిజెపి నాయకురాలు ఉప్పల శారద తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశాల మేరకు, ముఖేష్ మహంతి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వైభవ్ సూర్య తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మలపల్లి బ్రహ్మాజీ , బుచ్చయ్య చారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అమిరపు లక్ష్మణరావు, ఆంధ్ర తెలంగాణ విశ్వ



హిందూ మహా సంఘ్ జిల్లా ఇన్చార్జిలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి విశ్వ హిందూ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# మట్టపల్లి రెడ్డి అన్నధానం సత్ర కమిటీ సమావేశం

మఠంపల్లి, మే 5(తెలంగాణ పత్రిక ) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రంలో ఈనెల 10నుండి జరగనున్న స్వామి కల్యాణ మహోత్సవంలో భాగంగా స్థానిక రెడ్డి సత్రంలో కమిటీ సమావేశం సత్ర కమిటీ అధ్యక్షులు సాముల వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈసందర్భంగా కొత్తగా నిర్మాణం చేసిన ఫంక్షన్ హాల్ ప్రారంభానికి రాష్ట్ర నీటి పారుదల శాఖ,పౌరసరఫరాల శాఖ మంత్రి యన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించనున్నారని తెలిపారు.ఈసమావేశంలో సుంక చౌదర్ రెడ్డి, చిట్టెం రెడ్డి నాగిరెడ్డి, వీరంరెడ్డి శంభిరెడ్డి, శానంపూడి కృష్ణా రెడ్డి, జి. కృష్ణా రెడ్డి, చిప్పవు రెడ్డి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.



# ఘనంగా పోలీస్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం...

**- శిక్షణ వల్ల పిల్లలకు ప్రత్యేక కళ లలో ప్రావీణ్యం లభిస్తుంది**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ–మే 05 :–ఆదివాసీల అభివృద్ధి విద్యార్థి దశ నుండి ప్రారంభం కావాలనే సదుద్దేశంతో ప్రత్యేక సమ్మర్ క్యాంప్ ప్రారంభం ఆటల వల్ల శారీరక, మానసిక దృఢత్వం లభిస్తుంది. ఆదిలాబాద్ లో ఉత్సాహంగా పాల్గొన్న 200 మంది విద్యార్థిని, విద్యార్థులు, చిన్నారులు. జిల్లాలో నాలుగు చోట్ల 470 మంది విద్యార్థులతో ఏఆర్ హెడ్ క్వార్టర్స్, ఇచ్చోడా, ఇంద్రవెల్లి, నార్నూర్ లలో ఏకకాలంలో ప్రారంభంవేసవి కాలంలో విద్యార్థులకు ఆటవిడుపుగా సమ్మర్ క్యాంప్. చెడు అలవాట్లకు, వ్యసనాలకు అలవాటు కాకుండా ఉండడానికే పోలీసుల ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు నిర్వహణ. అన్ని అంశాలలో పాల్గొనాలని జిల్లా ఎస్పీ పిలుపు.వేసవికాలంలో పిల్లలకు ఆటవిడుపుగా ఉండాలని చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా ఉండడానికి, ప్రత్యేకంగా ఆదివాసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని చిన్ననాటి నుండి పిల్లలకి, విద్యార్థినీ విద్యార్థులకు వ్యాయామం శిక్షణ అందిచి ఉన్నత స్థానాలకు ఎదగాలనే సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సొదూర దృష్టి ఆలోచన తో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నాలుగు చోట్ల ఏకకాలంలో నెలరోజుల పాటు సమ్మర్ క్యాంపును ఈరోజు ప్రారంభించడం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఈ సమ్మర్ క్యాంపు ఆదిలాబాద్ జిల్లా నందు ఆదిలాబాద్ పట్టణంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ (200), ఇచ్చోడ పోలీస్ స్టేషన్(120), ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్(100), నార్నూర్ (50) పోలీస్ స్టేషన్లో నందు ఈరోజు ఏకకాలంలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు నందు జిల్లా వ్యాప్తంగా దాదాపు 470 మంది విద్యార్థులు పాల్గొని వివిధ అంశాల నందు శిక్షణను తీసుకోనున్నారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించి, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత మరియు చిన్నారులకు ఒకే అంశంపై పదేపదే శిక్షణను అందించడం ద్వారా వారు ఆ కళనందు నిష్ణాతులై ఉన్నత స్థానానికి ఎదుగుతారని తెలిపారు. ముఖ్యంగా ఆటల వల్ల పిల్లలకు విద్యార్థినీ విద్యార్థులకు మానసిక శారీరక దృఢత్వం లభిస్తుందని తెలిపారు. సమ్మర్ క్యాంపు ద్వారా పిల్లలకు ఆటవిడుపుగా ఉంటుందని అన్ని రంగాలలో సరైన శిక్షణను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు నందు పోలీసుల ఆధ్వర్యంలో యోగ, కరాటే, కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, బాస్కెట్ బాల్, పిఈటీ తోపాటు సమ్మర్ క్యాంపులో పలు రోజులు పోలీస్ స్టేషన్ సందర్శన, నిర్వహణ, జైలు సందర్శన, పోలీస్ ఆధ్వర్యంలో ఉండే ఆయుధాల ఉపయోగం, వాటి పనితీరు పై, జిల్లా పోలీసులు తీసుకున్నటువంటి కటోర శిక్షణ పై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. తదుపరి చిన్నారులు ప్రదర్శించినటువంటి కరాటే సందర్శించి, ప్రత్యేకంగా కరాటే, యోగ, పి ఈ టి నిష్ణాతులచే ప్రత్యేకంగా శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. చిన్నారులతో కలిసి క్రికెట్, వాలీబాల్ ఆడి సమ్మర్ క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి




సురేందర్రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు సిహెచ్ కరుణాకర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, కరాటే మాస్టర్ ప్రవీణ్, యోగ మాస్టర్, పీఈటి సందీప్, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు - అన్నదాతలకు అవగాహన కార్యక్రమం



బోయినిపల్లి (తెలంగాణ పత్రిక, మే, 05) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు నేరుగా రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించడానికి వ్యవసాయ శాఖ సంయుక్త సహకారంతో ఈ నెల ఐదో తేదీ నుండి జూన్ నెల 13వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. మే నెల 6వ తేదీన రైతు వేదిక విలాసాగర్ గ్రామం మే 7 న తడగొండ గ్రామము నందు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని వ్యవసాయ సాంకేతిక అంశాలపై విస్తృత అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయ అధికారిని కె.ప్రణిత రైతులకు సూచించడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు పై అలసత్వం చూపుతున్న వారి పై చర్యలు తీసుకొండి



కల్లూరు, మే 05 (తెలంగాణ పత్రిక) ధాన్యం కొనుగోలు పై అలసత్వం చూపుతున్న వారి పై చర్యలు తీసుకోని, వెంటనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి రైతులకి న్యాయం చేయాలని కల్లూరు ప్రధాన రహదారి పైన సోమవారం రైతులు, రైతు సంఘాలు బైఠాయించారు. ఈ సందర్భంగా పుల్లయ్య బంజర రైతులు మాట్లాడుతూ ఐకెపి అధికారుల నిర్లక్ష్యం వల్ల నష్టపోతున్నామంటూ రోడ్డెక్కినట్లు తెలిపారు.

# సన్న వడ్లు కొంటారా- లేదా ?...

**- స్పష్టమైన ప్రకటన చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుని డిమాండ్**

సిరిసిల్ల టౌన్ మే 5తెలంగాణ పత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధాన్యం కొనుగోలు ఆశించిన స్థాయిలో జరగడం లేదని, తూకం వేసిన రైతులకు తమ ఖాతాల్లో డబ్బులు పడడం లేదని రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. సిరిసిల్లలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, టౌన్ ఉపాధ్యక్షులు ఎండి సత్తార్, తంగళ్ళపల్లి మండల శాఖ అధ్యక్షులు గజబింకార్ రాజన్న, వరస కృష్ణ హరి, గుండారపు కృష్ణారెడ్డి, వెంగళ శ్రీనివాస్, కుంభాల మల్లారెడ్డి, మాట్ల మధు, గుండు ప్రేమ కుమార్, ఇమ్మనేని అమర్నాథ్, బండి జగన్, ఒగ్గు బాల్ లింగం, ప్రేమ్ కుమార్ తదితరులతో కలిసి ఆగయ్య మాట్లాడారు.రాష్ట్రంలో అసలు ప్రజా పాలన నడుస్తుందా అని ప్రశ్నిస్తూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతాంగాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. సన్న రకం వడ్లు కొనుగోలు చేస్తారా లేదా అని సూటిగా ప్రశ్నించారు. దీనిపై స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం నుంచి




నిర్ణీత గడువులోగా రావాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం శ్రమించిన రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పెట్టుకుని, అకాల వర్షాలతో తీవ్ర ఆందోళనతో ఉన్నారని పేర్కొన్నారు. ధాన్యం కుప్పల వద్ద కాపలా కాయాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు. జిల్లాలో పాలన యంత్రాంగం పని చేయడం లేదని, కొనుగోలు కేంద్రాల వద్ద కాంగ్రెస్ నాయకులు అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కొనుగోలు చేసిన దొడ్డువట్ల ఖాతాలలో డబ్బులు వేయకపోగా సన్నాలు కొంటామని, బోనస్ ఇస్తామని ప్రకటించడం పట్ల ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ వల్లే రైతాంగానికి ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా 50 శాతం కూడా కొనుగోలు చేయలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోతే, బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద ప్రజల రైతులతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. అధికారుల మెడలు ప్రభుత్వం మెడలు వంచుతామని తోట ఆగయ్య హెచ్చరించారు. అడ్డగోలుగా ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు తమ పార్టీ విశ్రమించదని వెల్లడించారు.

## ఘనంగా మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి గారి జన్మ దిన వేడుకలు

చిట్యాల, (తెలంగాణ పత్రిక):మండల కేంద్రంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర వెంకట రమణారెడ్డి 60వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సివిల్ హాస్పిటల్ లో రోగులకు సిబ్బందికి పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు గొర్రె సాగర్ యాదవ్ పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి గారు వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ ప్రధాన కార్యదర్శులు ఎరుకొండ రాజేందర్ మడికొండ రవీందర్రావు మాజీ సర్పంచ్ బైరాం భద్రయ్య దామరవెన నారాయణరావుమాజీ ఎంపిటిసి లు జంబుల తిరుపతి చేరాలా సదానందం %ఖు=% సేన మండల అధ్యక్షులు మురారి తిరుపతి మండల్ నాయకులు పాంద్రాల వీరస్వామి కాట్రేవుల కుమార్ చిలుముల రమణాచారీ పెరుమాండ్ల రవీందర్ దామెర రాజు అరపల్లి సమ్మయ్య ల్యాండే శివాజీ చిదిరల సరోజన మైదాము



కరుణ వీణవంక శ్రీదేవి ఇజ్జగిరి ఆనందం కంచర్ల కుమార్ ఏడుకొండ రఘు బండారి వైకుంఠం గుండాకరి రాజు కొండ కృష్ణ కూస ప్రశాంత్ రెడ్డి కట్కూరి కుమార్ పిట్టల రాజమౌళి రాము శ్రీపతి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మల్లాపూర్ లో రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

మల్లాపూర్ మే 05 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని మల్లాపూర్ మొగిలిపేట్ దామరాజ్ పల్లి సిరిపూర్ గ్రామాలలో రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎ ఓ లావణ్య ప్రారంభించడం జరిగింది. వ్యవసాయ అధికారి లావణ్య మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి పౌరునికి ఆధార్ కార్డుతో గుర్తింపు ఇచ్చి 14 నంబర్లతో విశిష్ట సంఖ్య ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. భూమి ఉన్న ప్రతి రైతులకు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను ఆధార్ కార్డుతో అనుసంధానం చేసి ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది.కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ ఫార్మర్ ఐడి అనుసంధానం చేయబడుతుంది. కావున పీఎం కిసాన్ లబ్ధిదారులు తర్వాత వచ్చే విడత పొందాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్



చేయించుకోవాలి.ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి రైతులు ఆధార్ కార్డు పట్టాదార్ పాస్ పుస్తకం ఆధార్ తో లింకు చేయబడిన ఫోను తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మీసేవ వద్ద చేయించగలరని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

**- ప్రజావాణి ఫిర్యాదులు- 45.**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) మే5 నిజం తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 45 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 16, గృహ నిర్మాణ శాఖకు 14,



పెన్షన్ 02, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 12 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వము ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలి...

**- ప్రతి గ్రామంలో వీధి కుక్కల పైన ప్రభుత్వం చర్య తీసుకోవాలి.**
**- జిల్లా గొర్రె కాపరుల సంఘం నాయకులు దేశబోయిన సూర్యనారాయణ.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 5.వలిగొండ మండలం రెడ్ల రేపాక గ్రామంలో దేశ బోయిన నరసింహ తండ్రి ముత్యాలు గారి మేకలను రాత్రి సమయంలో వీధి కుక్కలు దొడ్డిమీద ఎగబడి నాలుగు మేక పిల్లలను కొరికి చంపేసినాయి. మిగతా నాలుగు మేకపిల్లను బాగా కొరికి వదిలిపెట్టినవి కావున ఇట్టి విషయాన్ని మండల వెటర్నరీ డాక్టర్ గారికి పత్రికా ద్వారా తెలియపరచనైనది దయచేసి ప్రభుత్వం ఇతనికి ఆర్థిక సాయం చేస్తూ అన్ని గ్రామాలలో వీధి కుక్కలతోని గొర్రెల పెంపకం దారులకు చాలా ఇబ్బంది ఉండి



చాలా నష్టం ఏర్పరుస్తున్నావి కావున వీధి కుక్కల నివారణ చర్యలు చేపట్టి గొర్రెల మేకల పశువుల పెంపకం దారులకు జీవనోవృద్ధికి నష్టం కలగకుండా కుక్కలను అరికట్టగలరని ప్రభుత్వాన్ని కోరుచున్నాము.

## ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

**- ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కృష్ణ మాదిగ**

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక మే 5.ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కృష్ణ మున్సిపాలిటీ కమిషనర్ శశిధర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా కృష్ణ మాదిగ. మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు చేయాలని ఆత్మకూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇండ్లు పంపిణీ చేస్తున్నారని నిజమైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమీషనర్ శశిధర్ కు సమర్పించారు.

## వెంకటాపూర్ గ్రామంలో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం

సదాశివపేట, మే 5, (తెలంగాణ పత్రిక) ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి స్పోర్ట్స్ ఛైర్మెన్ శివసేన రెడ్డి గారు, సీ డి సీ ఛైర్మెన్ గడీల రాంరెడ్డి గారు, పాల్గొని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల ఈరోజు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సోదరులకు, అలాగే మహిళలకు రాజకీయ ఆర్థిక సామాజిక విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తున్నాయని గుర్తు చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో, తాజా మాజీ ఎంపీటీసీ ఒగ్గు శ్రీనివాస్ గారు,మాజీ సర్పంచ్ కృష్ణ గారు, గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్, కోఆప్షన్ సభ్యులు ఖలీల్, వెంకటేశం, కుమార్, ప్రేమానందం, పోచన్న, రాము, అనిల్ రెడ్డి, హరికాంత్ , మరియు ముఖ్య కార్యకర్తలు, గ్రామ ప్రజలు, నాయకులు , కార్యక్రమంలో తదితరలు పాల్గొన్నారు



## ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత.**
**- ఉద్యమకారులు సంఘీశెట్టి కిష్టపరు సమక్షంలో.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 5.తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కలెక్టర్ గారికి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని ఈరోజు మెమోరండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సంగిశెట్టి క్రిస్టఫర్ అంతటి రవి కొండాపురం శ్రీను.మంటి లింగయ్య సంగిశెట్టి జనార్ధన్ గడ్డమీది పరశురాములు గంధముల శ్రీనివాస్ చేర్యాల సుగుణమ్మ కానుకుంట్ల పుష్ప గంధ



మల్ల గోపాలు ఏ స్వామి. రాగిరు రమేష్. దంతజు యాదగిరి చారి. పబ్బు స్వామి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్





సదాశివపేట,మే 5,(తెలంగాణ పత్రిక)సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమ్మర్ క్యాంపు లోగోను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు ఆవిష్కరించార సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రైఫిల్ షూటింగ్, బాక్సింగ్, షటిల్ బ్యాట్మెంటన్, ఉషూ, పుట్బల్ క్రీడలను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు.ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్న వివిధ కోచ్ లను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అభినందించారు.బాల, బాలికలకు హాస్టల్ లు నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి కళాశాల ప్రిన్సిపల్ తీసుకురాగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే .... హాస్టల్ ఏర్పాటుకు తన కృషి ఉంటుందని స్పష్టం చేశారు...జాతీయ షూటింగ్ క్రీడాకారుడు అభిషేక్ ను అభినందించి సన్మానించారు ... కార్యక్రమంలో శివరాజ్ పాటిల్, సుధీర్ రెడ్డి, ఆంజనేయులు, అవినాష్, సాయి, సత్యనారాణ, షఫీ, మహమ్మద్, కోటి, ఆరీఫ్ శిక్షకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు....

## దేశానికి జీవనాడి,భారత రాజ్యాంగం...

**- జిల్లా కాంగ్రెస్ నేత కోనాపూర్ బక్కప్ప**

సదాశివపేట,మే 5,( తెలంగాణ పత్రిక )మండలంలోని కోనాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్, జై సంవిధన్ కార్యక్రమం,ఈ సందర్భంగా కోనాపూర్ బక్కప్ప మాట్లాడుతూ,సమన్యాయం,సమానత్వం ఉదేశ్యమే భారత రాజ్యాంగం,దేశ ప్రజలు రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలని,ఖచ్చితంగా, భారత రాజ్యాంగం ప్రజలకు అనేక విధాలుగా ఉపయోగపడుతుంది,రాజ్యాంగం పౌరులందరికీ సమానత్వం, స్వేచ్ఛ, జీవించే హక్కు, మత స్వేచ్ఛ, సాంస్కృతిక మరియు విద్యా హక్కులు వంటి ప్రాథమిక హక్కులను అందిస్తుంది. ఈ హక్కులను ప్రభుత్వం లేదా ఇతర వ్యక్తులు ఉల్లంఘించకుండా రాజ్యాంగం రక్షిస్తుంది. ఒకవేళ ఎవరైనా ఈ హక్కులను ఉల్లంఘిస్తే, పౌరులు న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు, రాజ్యాంగం చట్ట పాలనను స్థాపిస్తుంది,అంటే అందరూ చట్టం ముందు సమానమే మరియు చట్టానికి అతీతంగా ఎవరూ లేరు,రాజ్యాంగం సామాజిక న్యాయం మరియు సమానత్వాన్ని ప్రోత్సహిస్తుంది. కులం, మతం, లింగం లేదా పుట్టిన స్థలం ఆధారంగా ఎలాంటి వివక్ష చూపకూడదని రాజ్యాంగం నిర్దేశిస్తుంది,బలహీన వర్గాల వారికి ప్రత్యేక రక్షణ కల్పించడానికి మరియు సమాన అవకాశాలు కల్పించడానికి రాజ్యాంగం ప్రభుత్వానికి మార్గదర్శక సూత్రాలను అందిస్తుంది,రాజ్యాంగం దేశ సమగ్రతను మరియు ఐక్యతను కాపాడటానికి సహాయపడుతుంది,ఇది వివిధ ప్రాంతాలు మరియు ప్రజల మధ్య సమన్వయాన్ని పెంపొందిస్తుంది,మరియు దేశం ఒకే పాలన కింద ఉండేలా చూస్తుంది,రాజ్యాంగం ప్రభుత్వ నిర్మాణం, విధులు మరియు అధికారాల గురించి స్పష్టమైన నియమాలను




నిర్దేశిస్తుంది.ఇది స్థిరమైన మరియు క్రమబద్ధమైన పాలనకు దోహదం చేస్తుంది,రాజ్యాంగం పౌరులకు కొన్ని ప్రాథమిక విధులను కూడా నిర్దేశిస్తుంది,జాతీయ జెండాను మరియు రాజ్యాంగాన్ని గౌరవించడం, దేశాన్ని రక్షించడం, శాంతిని మరియు సామరస్యాన్ని కాపాడటం. ఈ విధులు సమాజం సక్రమంగా పనిచేయడానికి సహాయపడతాయి,మొత్తం మీద భారత రాజ్యాంగం ప్రజల హక్కులను కాపాడుతూ, న్యాయమైన మరియు సమానమైన సమాజాన్ని నిర్మించడానికి ఒక బలమైన పునాదిని అందిస్తుంది,ఇది ప్రజాస్వామ్య విలువలను పెంపొందిస్తుంది మరియు దేశాభివృద్ధికి తోడ్పడుతుంది అని అన్నారు...ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిరంజి దశరథ్, మార్కెట్ కమిటీ సభ్యులు పట్లోళ్ల శివ కుమార్,మాజీ సర్పంచ్ అబిద్హుస్సేన్,మాక్బూల్,జగదీష్,కృష్ణ,ఫజల్,నర్సిములు,ఈశ్వరయ్య,బాలరాజ్, కుమార్,అశోక్,యేసయ్య,కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు...

## పాకిస్తాన్ దేశస్థులను బహిష్కరించాలని ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేత

**- వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో.**

వేములవాడ, మే.5, తెలంగాణ పత్రిక.పహల్గంలోని టెర్రరిస్టులు అమాయక హిందువులను కాల్చి చంపడంలో పాకిస్తాన్ హస్తం ఉందని భారత దేశంలో ఉన్న పాకిస్థానీయులందరినీ వెంటనే బహిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నేడు భారతీయ జనతా పార్టీ వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ ఆదేశించిన విధంగా బిజెపి పాలిత రాష్ట్రాలలో ఇప్పటికే దేశద్రోహులను గుర్తించి వారిని దేశం విడిచిపోయేలా చర్యలు తీసుకున్నారు మన రాష్ట్రంలో కూడా వివిధ పట్టణాల లో గ్రామాలలో నివసిస్తున్న దేశద్రోహులను గుర్తించి వెంటనే వారిని మన దేశం నుంచి తరిమివేసేలా చర్యలు తీసుకోవాలి నీ కోరారు ఈ కార్యక్రమంలో అన్నం నరసయ్య,



గుడిసె మనోజ్, వివేక్ రెడ్డి, కట్కం శ్రీనివాస్, నేరెళ్ల సాయి ,తడక రాజు, బుర్ర మనీష్, నామాల శేఖర్, రేగుల శ్రీకాంత్, మామిళ్ల లక్ష్మీరాజు, సగ్గు రాహుల్, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ సడెన్ బ్రేక్.. తర్వాత ఏం జరిగిందంటే..!

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మే:-5ఓ లారీ డ్రైవర్ చేసిన తప్పిదానికి వరుసగా ఐదు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటన నిజామాబాద్ బైపాస్ రోడ్ లో సోమవారం ఉదయం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కంఠేశ్వర్ బైపాస్ రోడ్‌లో వెళుతున్న ఓ లారీడ్రైవర్ సడెన్ బ్రేక్ వేశాడు. దీంతో లారీ వెనుక ఉన్న రెండు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. అలాగే కార్ల వెనకాల ఉన్న ఓ డీసీఎం, మరో రెండుకార్లు కూడా ప్రమాదానికి గురయ్యాయి. ఈ ఘటనలో నాలుగు వాహనాలు ధ్వంసమయ్యాయి. కార్లలో ఉన్న వ్యక్తులకు





స్వల్ప గాయాలయ్యాయి.

## "భూభారతి చట్టమే" భూ సమస్యల శాశ్వత పరిష్కారం





**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 05:0 భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా సోమవారం నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం చాకిర్యాల్, కొడిచెర్ల గ్రామాలలో నిర్వహించిన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మెండోరా మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులువిస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ఆన్లైన్లో కూడా అప్లై చేసుకోవచ్చని అన్నారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకుని, భూ వివాదాలు లేని గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను మెండోరా మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పైలెట్ మండలంలోని 8 రెవెన్యూ గ్రామాలలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహశీల్దార్ సంతోష్ రెడ్డి, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్- జూనియర్ కాలేజీలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల

**- ప్రిన్సిపాల్ రఘునాథ్**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 05)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో ని తెలంగాణ మోడల్ స్కూల్,జూనియర్ కాలేజీ, బోయినిపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేయబడింది. ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణ కోసం, లింక్‌పై క్లిక్ చేయండి ఎచ్ టీటీపీ://183.82.97.97/ఎం ఎస్ టీజీ ఆన్‌లైన్ దరఖాస్తు మీ సేవ లో 05 మే 2025 నుండి 20 మే 2025 వరకు అందుబాటులో ఉంటుంది. ఎంపికైన విద్యార్థుల జాబితా 26 మే 2025న సంస్థ నోటీసు బోర్డులో ప్రదర్శించబడుతుంది మరియు సర్టిఫికెట్ల ధృవీకరణ మరియు ప్రవేశ ప్రక్రియ పూర్తి చేయడం 27 నుండి 31 మే 2025 వరకు పూర్తవుతుంది. సీట్ల కేటాయింపు ఎస్-ఎస్ సి పబ్లిక్ పరీక్షలలో మెరిట్ మరియు రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా ఉంటుంది.ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్‌బుక్‌లు, ఎఅపసెట్/నీట్ కోచింగ్, కెరీర్ కౌన్సెలింగ్, బాలికలకు




హాస్టల్ సౌకర్యం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మీడియా, ఏంటీర్టైన్మెంట్ మరియు బ్యూటీ, వెల్‌నెస్‌లో వృత్తిపరమైన కోర్సులు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, పని గంటలకు మించి వివిధ సహ-పాఠ్య కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశాలు లభిస్తాయి. అని మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ,ప్రిన్సిపాల్ రఘునాథ్,తెలిపారు.

## దేశానికే రోల్ మోడల్‌గా కులగనన...

**- దేశం లో ఎక్కడ లేని విధంగా కులగనన చేపట్టిన రాష్టం తెలంగాణ, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన జువ్వాడి నర్సింగరావు**

మెట్ పల్లి, మే 05 : ( తెలంగాణ పత్రిక ) మెట్ పల్లి పట్టణంలో మండలంకు 18 మందికి 7.28 లక్షలు మంజూరు కాగా సంబంధిత చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణి చేశారు. జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఈ చెక్కుల పంపిణీ, మిగతా గ్రామాలకు 20 నుండి 30 ఇళ్ల వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇల్లు కట్టించడంలో పూర్తి విఫలమైందని విమర్శించారు. అడపదడప, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి, చేతులు దులుపుకున్నారే తప్ప పేదలకు పక్క ఇండ్లు నిర్మించలేదని తెలిపారు. చెప్పిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు, ప్రభుత్వం ప్రాణాలికబద్ధంగా పథకాలు ప్రవేశపెడుతుంటే జీవించుకోలేని ప్రతిపక్షాలు రాదంతం చేయడం సమంజసం కాదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా రాజీవ్ యువ వికాస్ పథకం ప్రవేశపెట్టిందన్నారు. దీంతో ప్రతి నిరుద్యోగికి ఉపాధి అవకాశం లభించి ఆర్థికంగా అభివృద్ధి



చెందుతారాన్నారు. పథకాల అమలు కొద్దిగా ఆలస్యం జరిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. దేశానికే రోల్ మోడల్ గా మన కులగనన నిలిచిందని,దేశం లో ఎక్కడ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగనన చేపట్టడంతోనే దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టేందుకు ముందుకు వచ్చారని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, మెట్పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్,యమ రాజయ్య, భరత్, రవీందర్,జాకీర్,రాజేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



సోన్ మండలం మే 4 (తెలంగాణ పత్రిక.మంజులాపూర్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని కడ్తాల్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వం రైతుల వద్ద నుండి వారు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి వారికి గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా సాధ్యమైనంత త్వరగా రైతుల ఖాతాలో నగదు జమ అయ్యేటట్లు చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ అంపోలి కృష్ణ ప్రసాద్ రెడ్డి, వైస్ చైర్మన్ బర్మా గంగా దాస్, డైరెక్టర్లు రమేష్ రెడ్డి, నక్కల మధుకర్ రెడ్డి, పిఎసిఎస్ సెక్రటరీ శ్రీహరి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సిరిగిరి వెంకట నరసయ్య, ఏఈఓ ప్రగతి, కడ్తాల్ మరియు సాకేర గ్రామ వీడిసి సభ్యులు, కేంద్ర నిర్వాహకుడు నారడీ శివరాం రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి మొత్తం 117 ఫిర్యాదులు...





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 05: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 117 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లతో పాటు జడ్పీ సీఈవో సాయాగౌడ్, నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతన్నలను ఆదుకుంటాం

**- తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తది**
**- పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేస్తాం**
**- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం**
**- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**



వెల్దుర్తి, మే 05, (తెలంగాణ పత్రిక):అకాల వర్షంతో నష్టపోయిన రైతన్నలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని సోమవారం మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అకాల వర్షం, ఈదురు గాలులతో పంట నష్టపోయిన రైతులను పంట నష్టపరిహారంతో పాటు అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెల్తామని ఆయన అన్నారు. తడిసిన ప్రతి ధాన్యపు గింజను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని, రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తినా ప్రభుత్వం ఆదుకుంటుందని తెలియజేశారు. అంతే కాకుండా ప్రభుత్వం నుండి రైతులకు రావాల్సిన నష్టపరిహారం ఇప్పించడంలో ప్రభుత్వంతో మాట్లాడి నష్టపరిహారం అందాల్సిన ప్రతి యొక్క రైతుకు ఇప్పించేందుకు చొరవ తీసుకుంటానని స్పష్టం చేశారు.

# పాకిస్థాన్ పౌరులను ఈ దేశం నుండి వెళ్లగొట్టండి

**- ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ , పైడి రాకేష్ రెడ్డి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 05:జమ్మూ %ఌ% కాశ్మీర్ పహల్ గాం లో హిందువుల పైన జరిగిన ఉగ్రవాదా చర్య తరువాత దేశ అంతర్గత శాంతి భద్రతలో భాగంగా పాకిస్థాన్ పౌరులు భారతదేశంను విడిచి పోవాలి అనే కేంద్ర ప్రభుత్వ నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా అమలు చేసి నిజామాబాదు జిల్లాలో పాకిస్థాన్ పౌరసత్వం ఉన్న వ్యక్తులను వెళ్లగొట్టాలని ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ , అర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి జిల్లా పోలీస్ కమీషనర్ సాయి చైతన్యకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ , రాకేష్ రెడ్డి మాట్లాడుతు నిజామాబాదు జిల్లాలో పాకిస్తాన్ పౌరసత్వం,చెల్లుబాటు కానీ వీసాలతో నివసించే వారిని గుర్తించి వారిని బహిష్కరించాలని సీపీకి సూచించారు.గతంలో నిజామాబాదులో పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న వ్యక్తులు పట్టుపడ్డ సందర్భాన్ని గుర్తు చేస్తూ అనుమానిత ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ చేసి వారిని గుర్తించాలని సూచించారు.నగర అంతర్గత శాంతి భద్రతలకు విఘతాం కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.కాంగ్రెస్ మిత్రపక్షం పాలిత రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కఠినంగా అమలు చేయడం లేదు అన్నాడు దీని మూలాన ఉగ్రవాదాన్ని పెంచి పోషించినట్లే అవుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కఠినంగా అమలు చేసి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘతాం కలుగకుండా ఈ దేశ పౌరులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకి ఫోన్ చేసి గల్ఫ్‌కు వెళ్తావా పంపిస్తాం అంటూ బేరాలు

**- విస్తుపోయిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.**
**- వెలుగులోకి గల్ఫ్ ట్రావెల్ దందా.**



వేములవాడ, మే,5, తెలంగాణ పత్రిక. వేములవాడ ఎమ్మెల్యేకు వచ్చిన ఫోన్ కాల్ తో గల్ఫ్ ట్రావెల్ దందా వెలుగులోకి సారంగాపూర్ మండలం రంగపేట గ్రామనికి చెందిన నవీన్ ఓ యువతి ని ఉద్యోగి గా పెట్టుకుని జిల్లా కేంద్రంలోని జంబిగద్దె ప్రాంతాల్లో అనుమతి లేకుండా లక్ష్మీ గల్ఫ్ ట్రావెల్స్ నిర్వహణ.ఆమె ద్వారా అమాయక ప్రజలకు ఫోన్లు చేసి విదేశాలకు పంపిస్థానని డబ్బులు వసూలు చేస్తూ మోసాలకు పాల్పడుతూన్నాడు .ఈ క్రమంలో సదరు యువతీ వేములవాడ ఎమ్మెల్యే అదిశ్రీనివాస్ కు ఫోన్ చేసి గల్ఫ్ పంపిస్తానని నమ్మబలికింది. ఎమ్మెల్యే తనకెందుకు ఫోన్ చేశావని అడగగా ఆ యువతి ఎమ్మెల్యే పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.ఎమ్మెల్యే ఎస్పీకి సమాచారం అందించగా పట్టణ పోలీసులు రాత్రి ట్రావెల్స్ పై దాడి చేసి రికార్డులు పరిశీలించారు.సదరు ట్రావెల్స్ కు ఎలాంటి అనుమతి లేకపోవడంతో ట్రావెల్స్ నిర్వాహకుడు నవీన్ పై కేసు నమోదు చేసిన పట్టణ పోలీసులు.గల్ఫ్ ట్రావెల్ నిర్వాహకుడి పై కేసు నమోదు.

# మురికినీటి కాలువల నిర్మాణం లేక నీరు నిలిచి దోమల వల్ల అనారోగ్యాలకు గురవుతున్న వార్డు ప్రజలు


**- తక్షణమే మురికి కాలువ నిర్మాణం చేపట్టాలని దోమలు రాకుండా దోమల మందును కొట్టాలని మున్సిపల్ కమిషనర్ నీ కోరడం జరిగింది.**
**- సిపిఐ పార్టీ వేములవాడ ఇన్చార్జి కడారి రాములు.**



వేములవాడ, మే, 5, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణం,4 వ వార్డులో మురికినీటి కాలువలు నిర్మాణం లేక,నీరు నిలిచి ,దోమల వల్ల వార్డు ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు,గతంలోనే ఎన్నోసార్లు మున్సిపల్ కమీషనర్ కి ఈ విషయమై విజ్ఞాపణలు చేసినా కూడా ఎలాంటి నిర్మాణాలు చేయడం లేదు,మురికి కాలువలు లేకపోవడంతో సిసి రోడ్లు కూడా ధ్వంసం అవుతున్నాయి. ప్రజల నుండి మున్సిపల్ అధికారులు పన్నులు వసూలు చేయడంలో ఉన్న ఉత్సాహం,అభివృద్ధి చేయడంలో,ప్రజలకు ఇబ్బందిలేకుండా చూడడంలో లేదని అన్నారు.దోమలు రాకుండా దోమల మందును నిరంతరం కొట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ వేములవాడ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ కడారి.రాములు,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ.వేణు,సీపీఐ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల.పోశెట్టి,ఎల్ల.దవరాజు,పెంట.మల్లేశం,టోనీ,కోరేపు.శ్రీనివాస్, పండుగ.చంద్రశేఖర్,నర్సింగోజి.మారుతి తదితర సీపీఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భారతదేశం లో అక్రమంగా నివసిస్తున్న పాకిస్థానీలను బహిష్కరించెందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని

**- బోయినిపల్లి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత.**





బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 05)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లోని బిజెపి బోయినిపల్లి మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్, ఆధ్వర్యంలో బోయినిపల్లి తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి,కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను బహిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ,పాకిస్తాన్ ఆశ్రమం పొందిన ఉగ్రవాదులు 2025 ఏప్రిల్ 22 నా కాశ్మీర్ లోని పహాల్గామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు బలిగోన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాం. ఈ దారుణం అయిన చర్యతో దేశ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతుంది . ఈ సంఘటన దాడి నేపథ్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా అనేక దేశాలు భారత్ కు మద్దతుగా నిలుస్తున్నాయన్నారు అలాగే మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉగ్రవాదాన్ని ప్రొత్సహించే శక్తులపై మునుపేన్నడు లేని విదంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని సంకల్పించారని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బొంగోని అశోక్ గౌడ్, రాజూరి కిరణ్, గంగిపెల్లి స్వామికుమార్, బూత్ అధ్యక్షులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి ,బోగోజి గంగాధర్ చారి, మెరుపుల గంగాధర్ గౌడ్ ,బ్రహ్మ ప్రసాద్, సారంపల్లి రాజు, తిరుపతి, రమేశ్, చంద్రయ్య, కళ్యాణం అనిల్ ,ప్రశాంత్, నాయిని నాగరాజు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల్లో రాణించి ఉన్నత స్థానాల్లో నిలవాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే:-5యువతీయువకులు డిజిటల్ లైబ్రరీ లో సేవలను వినియోగించుకుని పోటీ పరీక్షల్లో రాణించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. సోమవారం ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వినయ్‌రెడ్డితో కలిసి పట్టణంలోని గ్రంథాలయంలో డిజిటల్ లైబ్రరీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఏఎంసీ ఛైర్మన్ సాయిబాబా గౌడ్, కాంగ్రెస్ నాయకులు గిరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



ఇల్లంతకుంట మే 5 తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట మండల కేంద్రంలో హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ ఆవిష్కరణ బిజెపి నాయకులు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ మామిడి హరీష్ మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా మే 22 గురువారం సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ లో హిందూ ఏక్తా యాత్ర ర్యాలీ ఉన్నందున ఈ కార్యక్రమంలోపెద్ద ఎత్తున హిందువులు పాల్గొని మన హిందూ ఐక్యత చాటుదాం అని పిలుపునివ్వటం జరిగింది.హిందువులను సంఘటితం చేస్తూ హిందూ ధర్మంపై హిందువులపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టేందుకు కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్, రాష్ట్ర నాయకులు మ్యాకల మల్లేశం జిల్లా నాయకులు కొలనూర్ ముత్తాక్కా, బీజేవైఎం మాజీ మండల అధ్యక్షుడు వజ్జెపల్లి శ్రీకాంత్ మండల నాయకులు లోన్కాజ్ చంద్రం బూత్ అధ్యక్షులు చింతలపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జనగాం మాధురి తదితరులు పాల్గొన్నారు

# ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్




మే 5 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జిల్లాలో గల ఈవీఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సోమవారం తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీలో భాగంగా ఈవీఎం గోడౌన్ ను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలిసి సందర్శించడం జరిగిందని తెలిపారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, కోరుట్ల ఆర్డిఓ జివాకర్, అర్బన్ తహసిల్దార్ రాంమోహన్, ఎలక్షన్ సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.

# స్వార్థం వీడితేనే సమాజంలో గుర్తింపు..

**- :హెూం గార్డ్ రామచంద్రం ను ఘనంగా సన్మానించిన ప్రెస్ క్లబ్(జేఏసీ) సభ్యులు**



రాయికల్ మే 5(తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణానికి చెందిన ధ్యావనపల్లి రామచంద్రం గత 34 సంవత్సరాలుగా రాయికల్ పోలిష్ స్టేషన్ లో హెూం గార్డ్ గా విధులు నిర్వహించి,ఇటీవల పదవి విరమణ పొందారు.కాగా ఆయన మండల ప్రజలకు,పోలిష్ శాఖకు,పాత్రికేయులకు మధ్య సమన్వయ కర్తగా పనిచేసి అందించిన సేవలను గుర్తించి రాయికల్ ప్రెస్ క్లబ్ కార్యాలయం లో ప్రెస్ క్లబ్ (జేఏసీ)సభ్యులు రామచంద్రం ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు వాసరి రవి మాట్లాడుతూ హెూం గార్డ్ రామచంద్రం పోలిష్ శాఖ లో నిస్వార్థంగా,నిబద్ధతతో పనిచేసి మండల ప్రజల మన్ననలు పొందారు అని అన్నారు.ప్రతి ఒక్కరూ స్వార్థం వీడితే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు.సమాజ హితం కోరే రామచంద్రం రానున్న రోజుల్లో సైతం ప్రజాసేవకు అంకితం అవ్వాలని కోరారు. అనంతరంప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్,కోశాధికారి మచ్చ శేఖర్ మాట్లాడుతూ రామచంద్రం వృత్తి పట్ల నిబద్ధత తో పని చేయడం వల్ల మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు.సీనియర్ పాత్రికేయులు ఎండి ముజాఫర్,రసూల్ లు మాట్లాడుతూ రామచంద్రం ఏళ్ల తరబడి చాలీచాలని వేతనంతో వృత్తి పట్ల క్రమశిక్షణతో,ప్రజల పట్ల,పాత్రికేయ రంగం పట్ల గౌరవం గా సంబంధాలు కొనసాగించడం వల్ల సమాజంలో మంచి గుర్తింపు సాధించారని అన్నారు. అనంతరం రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు హెూంగార్డు రామచంద్రం ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకర్,నాగమల్ల శ్రీకర్,సింగనీ శ్యాం సుందర్,గంగాధరి సురేష్, వాసం లింబాద్రి, ఎద్దండి ముత్యపు రాజు రెడ్డి,పాత్రికేయులుఇమ్మడి విజయ్, రావు,మాణిక్యం గంగాధర్, కిరణ్ మహేష్,రాజేష్,కళ్యాణ్,సంజీవ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం



తెలంగాణ పత్రిక, చందుర్తి మండలం, మే 05. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలో విద్యా సంవత్సరం 2024-2025 పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాదించిన పది మంది విద్యార్థులకు మాజీ (ఎస్ ఎం సి) చైర్మన్ బోరుగాయ తిరుపతి, భాజపా చందుర్తి మండల కిషన్ మోర్చా ఉపాధ్యక్షుల ఆద్వర్యంలో సోమవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా బోరుగాయ తిరుపతి మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తు లో మరిన్ని విజయాలు సాదించేందుకు ఇలాంటి సందేశాత్మక ( సన్మాన)కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయుల బృందం, డాక్టర్ శ్రీనివాస్, అమరబండ రాజు,ముత్యాల వేంకటేష్,గడ్డం నరేష్, పల్లి ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం



తెలంగాణ పత్రిక, చందుర్తి మండలం, మే 05.చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలో విద్యా సంవత్సరం 2024-2025 పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాదించిన పది మంది విద్యార్థులకు మాజీ (ఎస్ ఎం సి) చైర్మన్ బోరుగాయ తిరుపతి, భాజపా చందుర్తి మండల కిషన్ మోర్చా ఉపాధ్యక్షుల ఆద్వర్యంలో సోమవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా బోరుగాయ తిరుపతి మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తు లో మరిన్ని విజయాలు సాదించేందుకు ఇలాంటి సందేశాత్మక ( సన్మాన)కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయుల బృందం, డాక్టర్ శ్రీనివాస్, అమరబండ రాజు,ముత్యాల వేంకటేష్,గడ్డం నరేష్, పల్లి ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## భీమ్ గల్ మండల బీజేపీ అధ్యక్షుడిగా ఆరె రవీందర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మే:-5భారతీయ జనతా పాటీ భీమ్ గల్ మండల అధ్యక్షుడిగా ఆరె రవీందర్ నియమితులయ్యారు. మెండోరా గ్రామానికి చెందిన రవీందర్ గతంలో రెండు పర్యాయాలు ఎంపీటీసీ గా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి పార్టీ మండల బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందన్నారు. తనకిచ్చిన అవకాశన్ని వినియోగించుకొని మండలంలో పార్టీని మరింత పటిష్టం చేస్తానని పేర్కొన్నారు. తనకింతటి బాధ్యతలను అప్పగించిన ఎంపీ ధర్మపురి అరవింద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్ చార్జీ డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారితోపాటు తన నియామకానికి సహకరించిన మండల పార్టీ సీనియర్ నాయకులు, బూత్ ప్రెసిడెంట్లు, కార్యకర్తలందరికీ ఆయన పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించిన తెలంగాణ సంపత్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 5 ( తెలంగాణ పత్రిక )పదవతరగతి పరీక్షలో మెరుగైన ఉత్తీర్ణత సాధించిన చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులను సన్మానించిన పూర్వ విద్యార్థి తెలంగాణ సంపత్,మెరుగైన ఉత్తీర్ణత సాధించిన చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 1) బి. అక్షయ-5402)ఎస్.సౌమ్య-4933) బి. ప్రవీణ్ - 4854)ఎం.పూజిత -4825)చ.ఆన్ సాయి -481విద్యార్థులను అభినందించిన తెలంగాణ సంపత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అలాగే విద్యార్థులకు చదువు పరంగా కానీ ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అంజి రెడ్డి సునీల్ నాయక్ నవీన్ యాదవ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ



భీమారం / తెలంగాణ పత్రిక మే 5ఇటీవల ప్రభుత్వం నియమించిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని సోమవారం ఉదయం ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి ఆధ్వర్యంలో కమిటీ చైర్మన్ అంబాసిడర్ డా. వినోద్ కుమార్, వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, గుగ్గిల్ల రవిగౌడ్, నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల సీఎంను కలిశారు.సమగ్ర ఎన్నారై పాలసీతో కూడిన గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయడానికి తమ కమిటీ అధ్యయనం చేసి నివేదిక తయారు చేస్తుందని డా. వినోద్ అన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అనిల్ ఈరవత్రి ఈ సందర్భంగా అన్నారు.

# భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- యశ్వంతరావు పేట సదస్సుకు కలెక్టర్ తో కలిసి విప్ లక్ష్మణ్ హాజరు.**

మే 5 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్బ్యా సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంతరావుపేట గ్రామంలో రెవెన్యూ సదస్సుకు విప్ లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ రైతులతో మాట్లాడారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు.పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మణ్ కుమార్ కోరారు.పైలెట్ మండలంలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని అన్ని మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారీగా అధికారులు సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలించారు.అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు పెండింగ్ లో ఉన్న భూ సంబంధిత సమస్యలకు సంబంధించిన అర్జీలను కాకుండా రేపు కూడా అధికారులకు అందించవచ్చని పేర్కొన్నారు.రేవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు వినియోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సదస్సులో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,రూరల్ తహసిల్దార్ మాజీద్,మండల కాంగ్రెస్ నాయకులు రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వర్గ సామాజిక జమిలి పోరాటాలే సమస్యలకు పరిష్కారం

**- ఓంకార్ అనుసరించిన ఆదర్శ రాజకీయాలే నేటి తక్షణ అవసరం**

**- శత జయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎంసిపిఐ(యు) నేతలు**




నర్సంపేట మే 05 (తెలంగాణ పత్రిక)దేశంలో పెరిగిపోతున్న అసమానతలకు వర్గ సామాజిక ఐక్య పోరాటాలే పరిష్కారం చూపుతాయని ఈ క్రమంలో అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ ఆచరించిన ఆదర్శ రాజకీయాలే నేటి తక్షణ అవసరమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గోనె కుమారస్వామి హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అన్నారు. వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్లో ఎంసిపిఐ(యు) వ్యవస్థాపకులు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ ప్రచార వాల్ పోస్టర్లను పార్టీ రాష్ట్ర జిల్లా నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక అంతరాలు పెరిగిపోయి నూటికి 70 శాతం మంది ఎంత శ్రమపడిన కనీస అవసరాలు తీరలేని స్థితికి నెట్టి వేయబడుతున్నారని పాలకుల దోపిడీ విధానాలు కార్పొరే ట్ పెట్టుబడుదారి శక్తుల దోచుకునే పద్ధతులు రోజురోజుకీ విస్తృతం అవుతున్నాయని మరోవైపు కులం మతం ప్రాంతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి వైశాల్యాలను సృష్టిస్తున్నారని మభ్యపెట్టే హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని అందరికీ సమానంగా దక్కాల్సిన సంపద కొద్దిమందికే చెందుతున్నదని ఇలాంటి పరిస్థితులలో ఆదర్శవంతమైన రాజకీయాలు శ్రమజీవుల కోసం పాటుపడే నేతలు మార్క్సిజం లెనినిజం పునాదుల మీద మరింత శక్తిని కూడగట్టుకుని పనిచేయాలని అందుకు అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ ఆశయాలను ఆచరణను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అందులో భాగంగా కామ్రేడ్ ఓంకార్ శత జయంతి వార్షికోత్సవం సందర్భంగా మే 12న మచ్చాపూర్ స్తూపం వద్ద ప్రారంభ సభ నిర్వహిస్తున్నట్లు ఈ సభకు కమ్యూనిస్టు వామపక్ష సామాజిక రాష్ట్ర నేతలు కవులు కళాకారులు హాజరవుతారని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి కేంద్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు నర్ర ప్రతాప్ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న కుసుంబ బాబూరావు నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా నాయకులు ఐతం నాగేష్ ఎగ్గని మల్లికార్జున్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థానీలను గుర్తించి పాకిస్థాన్ పంపించాలి...

నిర్మల్ :- మామడ మండల రిపోర్టర్ మే 5 ( తెలంగాణ పత్రిక )మామడ మండల తాసిల్దార్ గారికి వినతి పత్రాన్ని అందజేసిన మామడ మండల అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్ అడ్వకేట్, వివిధ గ్రామాలలో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని, గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న లేదా వీసాలు ఎక్స్టెండెడ్ చేయబడిన పాకిస్తాన్ జాతీయులందరిని గుర్తించి, పాకిస్థాన్ దేశానికి పంపేలా చర్యలు తీసుకోవాలని మామడ మండల అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్ అడ్వకేట్ గారు పేర్కొన్నారు.సోమవారం మామడ మండల బీజేపీ నాయకులతో కలసి మామడ మండల తహసిల్దార్ గారికి వినతి పత్రాన్ని అంజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పాకిస్థాన్ మద్దతుతో ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు 2025,ఏప్రిల్ 22న కాశ్మీర్లోని పహల్గాం ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక పౌరుల ప్రాణాలు బలిగొన్న ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ హేయమైన చర్యతో దేశ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం వ్యక్తం అవుతోంది. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై మునుపెన్నన్నడు లేని విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని సంకల్పించారు. 25.04.2025 నాటి హోం మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు.నెంబర్.25022/2025-ఎఫ్ , ప్రకారం మరియు ఫారినర్ యాక్ట్ ,1946లోని సెక్షన్ 3(1) ప్రకారం పొందిన అధికారులను ఉపయోగించి, పాకిస్థానీ దీర్ఘకాల పౌరులకు వీసా నిలిపివేయాలని నిర్ణయించబడింది.ఇది జాతీయ భద్రతకు సంబంధించిన కీలకమైన మరియు తీవ్రమైన అంశం కావున పాకిస్థానీ జాతీయుల ను,రోహింగ్యాలను గుర్తించి,చట్టపరమైన చర్యలను తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాపురెడ్డి, గోవర్ధన్ రెడ్డి,వెంకటేశ్వరరావు, పవన్, నరేందర్ రెడ్డి, పోతరాజు శ్రీనివాస్, ఎల్ వి రమణ, మల్లయ్య ,అశ్విన్ రెడ్డి, ఏం లా నాయక్, భాస్కర్, ఆశన్న, శమంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# కష్టజీవులను ఐక్యం చేసిన కార్ల్ "మార్క్స్' సిద్ధాంతం

**- మార్క్సిజమే ప్రపంచ మానవాళికి దిక్సూచి**

**- అన్యాయం, అవినతి, దోపిడి నిర్మూళన మార్క్సిజంతోనే సాధ్యం**

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**

**- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కార్ల్ మర్క్స్ 207వ జయంతి**

కొత్తగూడెం టౌన్ మే 5( తెలంగాణ పత్రిక ) పెట్టుబడి దారులకు సాగిస్తున్న దోపిడికి వ్యతిరేకంగా కార్మికులు, కష్టజీవులను ఏకం చేసే సిద్ధాంతాన్ని రూపకల్పన చేసి, మానవ శ్రమకు విలువ చేకూర్చిన మహామేధావి కార్ల్ మర్క్స్ అని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మార్క్స్ 207వ జయంతిని పురస్కరించుకొని శేషగిరిభవన్లో సోమవారం మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ మానవ శ్రమకు విలువ లేని పరిస్థితుల్లో శ్రమైక జీవులకు పని గంటలు, శ్రమకు తగిన వేతనం కోసం ఆయన చేసిన కృషి ప్రపంచ కార్మిక వర్గానికి తోడ్పాటును అందించిందన్నారు. సమాజ చరిత్ర అంతా వర్గపోరుతోనే ముడిపడి ఉంటుందని, ఈ వర్గపోరే అంతిమ విజయం సాధిస్తుందని చెప్పిన మహా మేదావి, మానవతావాది మార్క్స్ అని కొనియాడారు. మార్క్సిజం ప్రపంచ మానవాళికి దిక్సూచి వంటిదని, అన్యాయం, దోపిడి, అవినీతి నిర్మూలించబడాలంటే మార్క్సిజానికి అనుగుణంగా ప్రజలు నడుచుకోవాలని సూచించారు. కమ్యూనిస్టు పార్టీలకు కలం చెల్లిందన్న వారికి చైనా విప్లవం సరైన సమాధానం చెప్పిందని, చైనా, క్యూబా, వియత్నాం వంటి దేశాలు సోసిలిస్టు మార్గంలో ముందుకు పోతున్నాయన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంత కర్తగా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మార్క్స్ అడుగుజాడల్లో నేటితరం కమ్యూనిస్టులు డుచుకోవాలని, తద్వారా కమ్యూనిజాన్ని మరింతగా విస్తరింపచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరిమి రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, నూనావత్ గోవిందు, గుత్తుల శ్రీనివాస్, దారా శ్రీనివాస్, గౌనె మని, సురేష్, లక్ష్మీనారాయణ ధనలక్ష్మి, దార లక్ష్మి, అక్తర్, శాంతి తదితరులు పాల్గొన్నారు.



# త్వరిత పరిష్కారమే లక్ష్యంగా ప్రజావాణి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ జిల్లా :- ప్రతినిధి- సాయన్న )మే 5 ( తెలంగాణ పత్రిక )ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లావ్యాప్తంగా వచ్చిన ప్రజల విజ్ఞప్తులు ఆమె స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూసమస్యలు, ఇందిరమ్మ ఇండ్ల అంశాలపై ప్రజలు అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని, శాఖలవారీగా పెండింగ్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా సిద్ధం చేయాలని, రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన తక్షణమే పూర్తిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో అవసరమైన మరమ్మత్తులు చేపట్టి సమయానికి పూర్తిచేయాలని ఆదేశించారు. అధికారులంతా సమయపాలన పాటించాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. వేసవి దృష్ట్యా ఏర్పాటు చేసిన టెలిఫోన్ ప్రజావాణిలో 91005 77132 నంబరుకు కాల్ చేసి ప్రజలు తమ సమస్యలు తెలియజేయాలని, వాట్సప్ ద్వారా దరఖాస్తులు పంపవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రభుత్వానికి షాక్..!

# సమ్మెలోకి ప్రభుత్వ ఉద్యోగులు..!?

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ పత్రిక బ్యూరో,మే5: తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మెకు సిద్ధమవుతున్నారు. 16 నెలలుగా ఎదురుచూసిన ప్రభుత్వం నుంచి సమస్యల పరిష్కారం పై సానుకూల స్పందన రావడం లేదు. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ హక్కుల సాధనకోసం ఆందోళన బాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఐదు డీఏలు పెండింగ్ ఉండగా, పీఆర్సీ బకాయి పడింది. ఇక బిల్లులు భారీగా పెండింగ్లో ఉన్నాయి. పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, పీఆర్సీ అమలు చేయాలని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై వర్క్ టు రూల్, పెన్ డౌన్ వంటి నిరసనల తో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ఉద్యోగులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఆర్టీసీ ఉద్యోగులు ఉద్యమానికి సమరశంఖం పూరించగా వారితో పాటుతాము కూడా ఆందోళనకు సిద్ధమని ప్రభుత్వ ఉద్యోగులు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులు భారీ ఉద్యమ కార్యాచరణకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రకటించిన దాని ప్రకారం, ఈ నెల 15వ తేదీ నుండి అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ధర్నాలు చేపట్టనున్నారు. ఆ తర్వాత జూన్ 9వ తేదీన హైదరాబాద్ నగరంలో దాదాపు 50వేల మంది ఉద్యోగుల తోభారీమహాధర్నా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన చేసేందుకు కార్యాచరణ ప్రకటించారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోగా, కనీసం చర్చలకు కూడా పిలవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే పరిష్కరించాల్సిన అనేక ముఖ్యమైన డిమాండ్లను ఉద్యోగులు ముందుకు తెచ్చారు. వాటిలో ముఖ్యమైనవి పెండింగ్లో ఉన్న రూ. 9వేల కోట్ల బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలి, ఉద్యోగులకు త్వరగా పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ)ని అమలు చేయాలి. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. ఈ డిమాండ్లతో పాటు, ఇతర సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని ఉద్యోగులు పట్టుబడుతున్నారు. పెండింగ్లో ఉన్న 5కరువు భత్యాలను (డియర్నెస్ అలవెన్స్)




వెంటనే విడుదల చేయాలి. పెండింగ్ లో ఉన్న బకాయి బిల్లులను వెంటనే విడుదల చేయాలి. వేతన సవరణ సంఘం కమిటీ నివేదికను ప్రభుత్వానికి సమర్పించి 51శాతం ఫిట్మెంట్ను వెంటనే అమలు చేయాలి. ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ కార్డులు (ఈహెచ్ఎస్) వెంటనే అమలు చేయాలి. 317 జీవో ను సమీక్షించి బాధితుల బదిలీల కోసం సూపర్ న్యూమరిక్ పోస్టులను కల్పించి వీలైనంత త్వరగా స్థానికత కోల్పోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులను తిరిగి వారి స్థానిక జిల్లా/జోనులను కేటాయించాలి. కంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి (సీపీఎస్,యూపీఎస్) పాత పింఛన్ పథకాన్ని సక్రమంగా పునరుద్ధరించాలి. పెండింగ్ లో ఉన్న 57 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళనకు దిగనున్నట్లు వెల్లడించారు.

ప్రభుత్వం మీద మరింత ఒత్తిడి తెచ్చేందుకు తమ నిరసనను మరింత తీవ్రతరం చేయడానికి ఉద్యోగులు వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టడానికి సిద్ధమవుతున్నారు. వర్క్ టు రూల్, పెన్ డౌన్ సామూహిక సెలవుల వంటి చర్యల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని వారు యోచిస్తున్నారు. ఈ ఉద్యమంతో ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించిపోయే ప్రమాదం ఉంది. ఉద్యోగుల ఐక్య పోరాటం ప్రభుత్వానికి ఒక పెద్ద సవాలుగా మారే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి వారి సమస్యలకు పరిష్కారం చూపుతుందో లేదో చూడాలి.

# సిరిసిల్లలో కంపించిన భూమి

## తెలంగాణలోని పలుఉత్తర జిల్లాల్లో భూప్రకంపనలు



మొదటి పేజీ తరువాయి

**సిరిసిల్ల టౌన్ మే 5 (తెలంగాణ పత్రిక)**

జిల్లా కేంద్రమైన సిరిసిల్లలో సోమవారం సాయంత్రం 5 గంటల 51 నిమిషాల ప్రాంతంలో కంపించింది. దీనితో ప్రజలు ఒక్కసారిగా భయకంపితులై బయటకు వచ్చారు. గృహాలలో కుర్చీలు, టేబుల్ పై కూర్చున్న వారికి భూమి కంపించడం స్పష్టంగా తెలిసిపోయింది. ఒక క్షణం నిచ్చేష్టులైన వారు ఒకరి నొకరు ఒకరినొకరు ప్రశ్నించుకోవ డం జరిగింది. స్నేహితులకు, బంధువులకు భూమి కంపించిన విషయాన్ని ఫోన్ల ద్వారా తెలుసుకోవడం కనిపించింది. కొందరి ఇండ్లలో గోడలు. భూమి పగులుగా కనిపించింది జిల్లా వ్యాప్తంగా భూమి కంపించినట్లు సమాచారం అందుతుంది.

**రాష్ట్రవ్యాప్తంగా భూకంపం..!? - ప్రజలలో తీవ్ర ఆందోళన..!**

సోమవారం సాయంత్రం భూకంపం రాష్ట్ర ప్రజలను ఒక్కసారిగా గుబురుకు గురి చేసింది. సాయంత్రం 6:50 నిమిషాల ప్రాంతంలో తెలంగాణలోని అనేక పట్టణాలు మరియు గ్రామాల్లో భూమి సుమారు 5 సెకన్ల పాటు తీవ్రంగా కంపించింది.

ఈ భూకంప ప్రభావం జగిత్యాల, కరీంనగర్, వరంగల్, సిద్దిపేట, నిర్మల్, పెద్దపల్లి, మహబూబాబాద్, ఖమ్మం, నల్లగొండ, నిజామాబాద్, ఆదిలాబాద్ సహాపలు జిల్లాల్లో నమోదు అయ్యింది. భూకంపం సమయంలో పెద్ద శబ్దం వినిపించిందని, వైబ్రేషన్తో ప్రజలు భయాందోళనకు గురయ్యారని స్థానికులుతెలిపారు. భూమి ఒక్కసారిగా కంపించడతో ఇంట్లో ఉన్న వారు ఒక్కసారిగా బయటికొచ్చారు. "ఇల్లు కదులుతోంది", "తలకిందులుగా తిరుగుతోంది" అన్న అనుభూతులు వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ భూకంపానికి సంబంధించి పూర్తి వివరాలు రావాల్సి ఉంది. భూకంప తీవ్రత, కేంద్ర బిందువు తదితర సమాచారం కోసం అధికారిక నివేదిక కోసం వేచి చూడాల్సి ఉంది...



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 5:** చండూరు మండలం పుల్లెముల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీచేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. దాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఆదేశం చండూరు మండలం పుల్లేములలో లారీలు సకాలంలోరాణి కారణంగా ధాన్యంకొనుగోలు ఆలస్యం అవుతుందని సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం రాత్రి పుల్లెంల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

అక్కడ పరిస్థితిని స్థానిక రైతులు, నిర్వాహకులతో అడిగి తెలుసుకున్నారు. లారీలు సకాలంలో రాకపోవడంపై లారీకాంట్రాక్టర్ తో మాట్లాడి సమస్య లేకుండా లారీలను ఏర్పాటు చేయాలని, లేనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంగళవారం నుండి ప్రతిరోజు రెండు వాహనాలు ఏర్పాటు చేసి ఎప్పటి ధాన్యాన్ని అప్పుడే పంపించాలని చెప్పారు. కాగా ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నగా, ఏపిఎం పర్యవేక్షణ సరిగా లేకపోవడంపై ఆమె ఏపీఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, లేనట్లయితే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వెంట ఇంచార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్ ఉన్నారు.

## రాజీవ్ యువ వికాసం..

# సిబిల్ లేకపోతే లోన్ రానట్టేనా..?

మొదటి పేజీ తరువాయి




**తెలంగాణ పత్రిక బ్యూరో,మే 5:** రాజీవ్ యువ వికాసం స్కీమ్లో సిబిల్ స్కోర్ కీలకం కానుంది. పథకం ద్వారా ప్రభుత్వ సహాయంతో లోన్ పొందాలనుకునే యువతకు క్రెడిట్ స్కోర్ను ప్రధాన అర్హతగా నిర్ణయించనున్నారు. దరఖాస్తుదారుల సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే లేదా గతంలో రుణాలు తీసుకుని చెల్లించకపోతే వారి దరఖాస్తులను బ్యాంకులు తిరస్కరించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. లోన్ అప్లికేషన్కు ముందు సిబిల్ స్కోర్ను తప్పనిసరిగా పరిశీలించనున్న బ్యాంకులు, దానికి సంబంధించి ఫీజు కూడా వసూలు చేయనున్నాయి. ప్రతి అప్లికేషన్కి రూ. 100 నుంచి రూ. 200 వరకు వసూలు చేసే యోచనలో కొన్ని బ్యాంకులు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని బ్యాంకులు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాయి. సిబిల్ స్కోర్ వసూలుపై ప్రభుత్వం స్పందించింది. తక్కువ ఆదాయ వర్గాల అభ్యర్థులపై భారం పడకుండా చూడాలనే ఉద్దేశంతో బ్యాంకులు వసూలు చేసే ఫీజును మినహాయించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ అంశాన్ని ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు నివేదించనున్నారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్బిసి) సమావేశంలో ఈ అంశంపై చర్చ జరిగే అవకా శం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 16,25, 441 దరఖాస్తులలో అత్యధికంగా బీసీల నుంచి 5,35,666, ఎస్సీల నుంచి 2,95,908, ఎస్టీల నుంచి 1,39,112, ఈబీసీల నుంచి 23,269, మైనారిటీల నుంచి1,07,681, క్రిస్టియన్ మైనారిటీల నుంచి 2,689 దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం మండల స్థాయిలో దాదాపు 70 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తయినట్టు అధికారులు తెలిపారు. తుది జాబితా మే నెలాఖరులో అందుబాటులోకి రానుంది. మండల అధికారులు పరిశీలించిన దరఖాస్తులను బ్యాంకులకు పంపించి అర్హుల ఎంపిక జరుగుతుంది. తుది జాబితా తయారైన తర్వాత అదే కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి అందజేస్తారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లబ్దిదారులకు రుణాల మంజూరు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. మొదటి విడతలో సుమారు 5లక్షల మందికి ఈ పథకం ప్రయోజనం అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

# బీదర్ గ్యాంగ్ కోసం వేట..!

హైదరాబాద్: హైదరాబాద్ నడిబొడ్డున పోలీసులపై కాల్పులు జరిపి తప్పించుకున్న బీదర్ గ్యాంగ్ కోసం వేట కొనసాగుతోంది. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపడుతున్నారు. కాల్పులు జరిపిన నిందితులు బోర్డర్ దాటిపోకుండా కట్టడి చర్యలు చేపట్టారు. ప్రత్యేకంగా చెక్పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని చెక్ చేస్తున్నారు. బీదర్ పోలీసులపై బీదర్కు చెందిన నిందితులు కాల్పులు జరిపారు. బస్లో కాల్పులు జరపడంతో సంచలనంగా మారింది. ఇది వేరే రాష్ట్రానికి చందిన వారు అయినప్పటికి హైదరాబాద్లో జరగడంతో తెలంగాణ పోలీసులకు ఈ కేసు ప్రతిష్టాత్మకంగా మారిపోయింది. అందుకే బీదర్ పోలీసుల నుంచి స్టేట్మెంట్ తీసుకున్న పోలీసులు వారి ఇచ్చిన క్లూస్ ఆధారంగా విచారణ చేపట్టారు. కర్ణాటకలోని బీదర్లో ఏటీఎం వాహనంపై కొందరు దుండగులు అటాక్ చేసి నగదు మాయం చేశారు.

93 లక్షలతో ఉడాయించారు. వాళ్ల ఫోన్లు ట్రాప్ చేసిన పోలీసులు వారంతా హైదరాబాద్లో ఉన్నట్టు గుర్తించారు. అందుకే వారిని పట్టుకునేందుకు బీదర్ పోలీసులు హైదరాబాద్ వచ్చారు. అఫ్జల్ గంజ్లోని ఓ ట్రైవెల్స్ ఆఫీస్ వద్ద పోలీసులను చూసిన దుండగులు కాల్పులు జరిపాడు. బీదర్లోని శివాజీ చౌక్ మధ్యాహ్నం దోపిడీ జరిగింది. ఓ ఏటిఎంలో నగదు నింపేందుకు డబ్బులు తీసుకొస్తున్న సిబ్బందిపై ఇదే ముఠా కాల్పులు జరిపి డబ్బులు ఎత్తుకెళ్లింది. అక్కడ ఓ బైక్పై పారిపోయారు. ఈ కాల్పుల్లో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. మరో వ్యక్తి కూడా తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. అలా బీదర్లో చోరీకి పాల్పడిన దుండగులు బైక్పై హైదరాబాద్ వచ్చారు.

వారి కదలికలను సీసీ టీవీ ఫుటేజ్ ద్వారా తెలుసుకున్న పోలీసులు వారంతా హైదరాబాద్లో ఉన్నట్టు తేల్చారు. తీరా వాళ్లు వచ్చి గాలింపు చర్యలు చేపడుతుంటే వారిపైనే కాల్పులు జరిపి రెండు రాష్ట్రాల పోలీసులకకు మోస్ట్ వాటెండ్గా మారిపోయారు. ఇదే విషయాన్ని బీదర్ పోలీసుల నుంచి స్టేట్మెంట్ తీసుకున్న హైదరాబాద్ పోలీసులు అణువణువూ గాలిస్తున్నారు. ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి మాట్లాడుతూ నిందితుల కోసం ప్రత్యేక చెక్పోస్టులు ఏర్పాటు చేయడంతోపాటు నాలుగు బృందాలు ఫామ్ చేసినట్టు వెల్లడించారు. అనుమానం వచ్చిన ప్రతి వాహనాన్ని గాలిస్తున్నామని అన్నారు. ఆయుధాలు అక్రమంగా అమ్మే వ్యక్తిని పట్టుకొని 24 గంటలు గడవక ముందే ఇలా కాల్పులు జరగడం పోలీసులు హై అలర్ట్ అయ్యారు. నేరేడ్మెట్ రాచకొండ కమిషనరేట్ పోలీసులు ఉత్తరప్రదేశ్కు చెందిన హరేకృష్ణ యాదవ్ అనే పాతికేళ్ల కుర్రాడిని అరెస్టు చేశారు. రాంపూర్ బోహాలో ఉండే ఈవ్యక్తి ఆరేళ్ల క్రితం హైదరాబాద్ వచ్చాడు. ఇక్కడ సంపాదన ఖర్చులకు సరిపోవడం లేదని మళ్లీ ఊరెళ్లిపోయాడు. అక్కడే ఆయుధాలు విక్రయించే గ్యాంగ్తో చేతులు కలిపాడు. షాపూర్ గ్రామానికి చెందిన సంపత్యాదవ్ వద్ద రూ. 20వేలకు .32ఎం.ఎం, ఒక తపంచా, 10 బుల్లెట్లు కొన్నాడు. వాటిని అమ్మి సొమ్ము చేసుకోవాలనుకున్నాడు. విషయాన్ని గ్రహించిన పోలీసులు అరెస్టు చేశారు. ఇది జరిగిన 24 గంటల్లోనే కాల్పులు పోలీసులను పరుగులు పెట్టించాయి.

# గ్రామాల్లో కోతుల బెడద



దేశంలో ఎండలు ముదరుతున్నాయి. పట్టణాల్లో ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటోంది. గ్రామాల్లోనూ ఎండలు మంటపుట్టిస్తున్నా యి. కోతుల బెడద కారణంగా గ్రామాల్లో ఇంటిముందున్న చెట్లను నరికి వేస్తున్నారు. కోతుల బెడద నుంచి ఇప్పటికి రక్షణకు కార్యాచరణ కానరావడం లేదు. అడవులను వదిలి అవి గ్రామాల్లో తిష్టవేశాయి. ఇక ప్రజలు మొక్కల పెంపకాన్ని వదిలి చల్లదనం కోసం కూలర్లు, ఎసిలు వాడుతున్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ఇదే సందర్భంలో కాలుష్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. మొక్కలు నాటడం,పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న విషయాలను పక్కన పెట్టారు. ఇదంతా ప్రభుత్వాల పని అన్నట్లుగా ప్రజల భావన ఉంది. అందమైన ఇల్లు కట్టుకుంటున్న వారు సైతం నాలుగు మొక్కలు నాటాలన్న స్పృహ లేకుండా పోతున్నది. మొక్కలు నాటేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలు ఫోటోలకు పోజులిచ్చే కార్యక్రమంగా మారింది. తమ ఇళ్లల్లోనే ఓ మొక్కను నాటి గ్రీన్ ఛాలెంజ్ అంటూ ఇంతకాలం ప్రచారం చేసుకున్నారు. నిజానికి గ్రీన్ ఛాలెంజ్ అంటే గ్రామాల రూపురేఖలు మారాలి. కానీ అలా జరగడం లేదు. హరితహారంలో 200 కోట్లమొక్కలు నాటామిన ఘనంగా చెప్పిఉకున్న బిఆర్ఎస్ పాలకులు వాటి ఆనవాళ్లు ఎక్కడో చూపితే బాగుండేది. అలా జరిగితే కనీస మార్పు వచ్చి ఉండేది. చంద్రబాబు ఉమ్మడి ఎపిలో ఇలాంటి ప్రచారాలే చేసినా ఎక్కడా మొక్కల జాడలేదు. ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పు కోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు పర్యావరణ విధ్వంసానికి కారణ మవుతున్నాయి. వాగులూవంకల జాడలేకుండా పోయింది. కొండలు, గుట్టలను తవ్వేస్తున్నాం. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటిలే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. అంటువ్యాధుల నివారణకు పరిశుభ్రత ముఖ్యమని హెచ్చరి స్తున్నా ప్రజలు చలించడం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడికక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకుం టున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికి వేస్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవే డిమికి అతలాకుతలం అవుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు పలు రాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవు తుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## నిఖిల్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు





కల్లూరు మే 05(తెలంగాణ పత్రిక): వేసవిలో ప్రయాణికులకు,ఆర్టీసీ సిబ్బందికి వడదెబ్బ నుండి ఉపశమనం కల్పించాలి అనే సంకల్పంతో సోమవారం పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న కల్లూరు ఎలక్ట్రీషియన్ జొన్నలగడ్డ సురేష్, మాధవి దంపతుల కుమారుడు జొన్నలగడ్డ నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా కల్లూరు బస్టాండులో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. వారికి టీం సత్తుపల్లి తరపున, ప్రయాణికుల తరపున జొన్నలగడ్డ నిఖిల్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో ఆనందంగా, సంతోషకరంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మజ్జిగ దాత అయిన జొన్నలగడ్డ సురేష్-మాధవి దంపతులకు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది వెంగల వెంకటేశ్వర్లు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బిజెపి పార్టీని బలోపేతం చేయాలి...

**- మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు.**




కొత్తగూడెం ఆర్ సి మే 5 (తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త మీద ఉందని మాజీ శాసనసభ్యులు బిజెపి తెలంగాణ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు అన్నారు.ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పాల్వంచ కృతింగా రెస్టారెంట్లో సంఘటన, సంరచన పేరుతో జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర బిజెపి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మారుతినేని ధర్మారావు పాల్గొని ప్రసంగించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని, ఈనెల 15 లోపు పోలింగ్ బూత్ కమిటీలు, మండల కమిటీలను పూర్తిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో పేదల అభివృద్ధె ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్లో 370 ఆర్టికల్ తొలగించిన తర్వాతే ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాల ప్రజలకు ఈరోజు సంక్షేమ పథకాల అందుతున్నాయని గుర్తు చేశారు. బలమైన ప్రజాస్వామ్య నిర్మాణమే బిజెపి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీకి పట్టంకట్టడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రకారీ యాప సీతయ్య మాజీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాసరావు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మ, సంస్థ గత ప్రబారి జల్లారపు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, మండల అధ్యక్షులు మండల ప్రహారీలు, అసెంబ్లీ కన్వీనర్, జిల్లా కౌన్సిల్ మెంబర్లు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి



**- అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి,ప్రతినిధి మే 5 ( తెలంగాణ పత్రిక) ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన భోగి రాజు రహదారి కింద సర్వే నెంబర్ 36/3 లోని 30 గుంటల భూమి కోల్పోయానని తనకు 14 గుంటల డబ్బులు మాత్రమే వచ్చాయని మిగిలిన 16 గుంటల డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మంథని రెవెన్యూ డివిజన్ అధికారిక రాస్తూ పరిశీలించే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణం 16వ వార్డుకు చెందిన కనకయ్య సర్వే నెంబర్ 1459 లో అర గుంట భూమి 1998 లో కొనుగోలు చేశానని, తనకు ఆ భూమిని సాధా బైనామా చేసి తన పాస్ పుస్తకంలో చేర్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారం అందించిన గోనె శైలజ శ్రీకాంత్

**- మంచి ఫలితాలు సాధించిన చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులను సన్మానించిన గోనె శ్రీకాంత్,**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 5 (తెలంగాణ పత్రిక) చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాల 2024-25 %ూాజ% ఫలితాలలో 82 శాతం ఉత్తీర్ణత సాధించారు.పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను బిజెపి చిల్కానగర్ డివిజన్ కాంటెస్టడ్ కార్పొరేటర్ గోనె శైలజ శ్రీకాంత్ మంచి మార్కులు సాధించిన మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.10,000/- నగదు బహుమతి అందజేసి విధ్యార్థులను శాలువతో సత్కరించారు. గోనె శైలజ శ్రీకాంత్ మాట్లాడుతూ ఉప్పల్ మండలంలోనే ఉత్తీర్ణత శాతంలో రెండో స్థానంలో ఉండటం గొప్ప విషయమని అలాగే మండలంలో అక్షయ వ్యక్తిగతంగా 540 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచిందని టీచర్ల కొరత లేకుంటే విధ్యార్థులు ఇంక మంచి ఫలితాలు సాధించేవారని గోనె శైలజ శ్రీకాంత్ అన్నారు. విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించడంలో ఉపాధ్యాయుల కృషిని కోనియాడుతూ ప్రధాన ఉపాధ్యాయులు అంజిరెడ్డి ని ఉపాధ్యాయురాలు నసీమా ని శాలువతో సత్కరించారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించడంలో తల్లితండ్రుల పాత్ర ఉందని గోనె శైలజ శ్రీకాంత్ తెలియచేశారు. ప్రధాన ఉపాధ్యాయులు అంజిరెడ్డి మాట్లాడుతూ సైన్స్,ఇంగ్లీషు సబ్జెక్టు లకు ఈసంవత్సరం భోధనకు మొదటి ఆరు నెలలు టీచర్లు లేరని విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు గోనె శ్రీకాంత్ మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ దృష్టికి జిల్లా కలెక్టర్ డి ఈ ఓ దృష్టికి తీసుకెళ్లి ఇద్దరు టీచర్లును ఏర్పాటు చేయించారు ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగపడిదని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.గోనె శ్రీకాంత్ కృషి వల్ల విద్యార్థులు మంచి మార్కులు సాధించారని అంజిరెడ్డి అన్నారు.ఈసందర్భంగా గోనె శ్రీకాంత్ కు విధ్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోనె అంజయ్య, కావాలి నర్సింహ్మ, పోలోజు శ్రీనివాస్ చారి, పెరుమాళ్ శివ కుమార్, నక్కబొయిన కేశవులు, గుర్రాల భీమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

**- రెవెన్యూ సదస్సులను వినియోగించుకొని భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలి**

**- పాఠశాలలో పెండింగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**

**- ఎలిగేడు మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





పెద్దపల్లి ప్రతినిధి మే 05 ( తెలంగాణ పత్రిక) రైతులు పండించిన నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఎలిగేడు మండలంలో విస్తృతంగా పర్యటించారు.ఎలిగేడు మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న భూ భారతీ రెవెన్యూ సదస్సు, బుర్హాన్ మియాపేట గ్రామంలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను కలెక్టర్ పరిశీలించారు. భూ సమస్యలు ఉన్నవారు తమ దరఖాస్తులను రెవెన్యూ సదస్సులలో అందించాలని, భూ భారతి చట్టం ప్రకారం ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఎలిగేడు మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ఐకేపి, ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ధూళికట్ట ఐ.కె.పి, పి.ఎ.సి.ఎస్, బుర్హాన్ మియాపేట గ్రామంలో పి.ఎ.సి.ఎస్ మరియు ఐ.కె.పి ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెరిగిందని, నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ధాన్యం నాణ్యత ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలు రాగానే కొనుగోలు చేస్తామన్నారు.అనంతరం ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు త్వరగా గ్రౌండ్ చేసుకొని పనులు ప్రారంభించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసుకున్న ఇండ్లకు ప్రభుత్వం నుండి లబ్ధిదారులకు ఒక లక్ష రూపాయల నిధులు విడుదల చేస్తుందని కలెక్టర్ తెలిపారు.దూళికట్ట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఇన్చార్జి ఆర్డీవో సురేష్, తహసిల్దార్ బషీరుద్దీన్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ.రవికుమార్, ఎం.పి.డి.ఓ భాస్కర్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజన్లకు అండగా ఉంటా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



మే 5 (తెలంగాణ పత్రిక జగిత్యాల పట్టణం సీనియర్ సిటీజన్లకు అండగా ఉంటానని,వారి సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన వయో వృద్ధుల సంరక్షణ చట్టం అవగాహన అంశాల గోడ పోస్టర్లను,కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ సేవలను గుర్తించి గత కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా తో మాట్లాడి ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఉన్న శిథిలావస్థకు చేరిన ఒక గదిని మంజూరు చేయించి నిధులు మంజూరు చేయించానన్నారు జిల్లాలో సీనియర్ సిటీజన్స్ కేసులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సత్వరం పరిష్కరిస్తున్న జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ ను ,సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తదితర సంఘ ప్రతినిధులను అభినందించారు అనంతరం సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కు ప్రత్యేకముగా ప్రభుత్వ శాఖ ఏర్పాటు చేయించాలని తల్లిదండ్రులు,వృద్ధుల సంరక్షణ చట్టం 2019 లో కేంద్రం చేసిన సవరణలను పార్లమెంట్ లో ఆమోదించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తేవాలని తదితర సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవాలని ఎమ్మెల్యే కు విన్నవించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి

**- సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహణ.**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 05 :- సమస్య విన్న వెంటనే సిబ్బంది కి పరిష్కరించాలని ఆదేశలు. డిపిఓ కార్యాలయంలో 15 మంది ప్రజా సమస్యలను పరిష్కరించిన జిల్లా ఎస్పీ.ప్రతి సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల రోజును నిర్వహించడం జరుగుతుందని ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు 15 మంది ఫిర్యాదుదారులు హాజరుఐ సమస్యలను జిల్లా ఎస్పీకి వివరించారు, విన్న వెంటనే జిల్లా ఎస్పీ సమాధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలను జారీ చేశారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించినప్పుడే పోలీసుల పట్ల ఉన్న గౌరవం పతక స్థాయికి చేరుకుంటుందని, ప్రజలలో పోలీసుల పై నమ్మకం, కీర్తి ప్రతిష్టలు పెంపొందించబడతాయని తెలిపారు. సుదూర ప్రాంతాల ఫిర్యాదుదారులు జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకోలేని వారు మెసేజ్ యువర్ ఎస్పి కార్యక్రమంలో ద్వారా 8712659973 నంబర్కు వాట్సప్ ద్వారా సంప్రదించాలని తెలిపారు. ఈరోజు స్వీకరించిన ఫిర్యాదులలో కుటుంబ తగాదాలు, భార్యాభర్తల మధ్య సమస్యలు, వివిధ కేసుల నమోదు పై ఉన్న సమస్యలపై జిల్లా ఎస్పీకి పలువురు ఫిర్యాదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు పోరాటం చేయాలి



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..... కార్ల్ మార్క్స్ చూపిన మార్గంలో కమ్యూనిస్టులు ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ అన్నారు. కార్ల్ మార్క్స్ 207జయంతి సందర్భంగా సంగారెడ్డి లోని కేవలం కిషన్ భవన్లో ఆయన చిత్రపటానికి సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ కారల్మార్క్స్ చూపిన మార్గమే మానవత సిద్ధాంతమని తెలిపారు. లెనిన్, మరియు కర్సువంటి అత్యున్నతమైన మనుషులను ఉదాహరణ తీసుకొని మనము ప్రజా పోరాటంపై కమ్యూనిస్టులను పోరాడాలని ఆయన తెలియజేశారు. లెనిన్ గర్ల్ మార్స్ చూపిన మార్గమే మానవత సిద్ధాంతమని తెలిపారు. మానవత సిద్ధాంతాలను మరువకుండా కమ్యూనిస్టులు తప్పకుండా పోరాట యోధులుగా మారతారని ఆయన తెలిపారు. ప్రతి విషయంలోనూ కమ్యూనిస్టులు ముందుండి పోరాటంలో ముందు నడుస్తారని ఎర్రజెండా పట్టుకుని ఏ సమస్యలు వచ్చినా వెంటనే స్పందించి పోరాటానికి సిద్ధంగా ఉంటారని ఆయన తెలియజేశారు.

## శనగల రాధాకృష్ణ అనాథాశ్రమంలో చేన్విత శ్రీ పుట్టినరోజు వేడుకలు

కోదాడ : మే 05 (తెలంగాణ పత్రిక) చిలుకూరు మండలం గ్రామానికి చెందిన అఖిలభారత యువజన సామాఖ్య ఏఐవైఎఫ్ చిలుకూరు మండలం అధ్యక్షులు అనంతుల రాము ఉష ల కుమార్తె చేన్విత శ్రీ పుట్టినరోజు సందర్భంగా శనగల రాధాకృష్ణ అనాధాశ్రమంలో పిల్లల మధ్య జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఈ విధంగా అనాధ పిల్లల మధ్య వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ప్రతి ఒక్కరు అనాధ ఆశ్రమాలలో వేడుకలను నిర్వహించి వారికంటూ మేమున్నామంటూ పిల్లల మధ్య వేడుకలను జరుపుకోవడం వల్ల వారి సంతోషమే మన పిల్లలకు దీవెనలు అని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలందరూ చేన్విత శ్రీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనాధశ్రమం నిర్వాహకులు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి భీమా చెక్కు అందజేత



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 5 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసలగూడెం కాలనీకి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త బరిగల బాలకృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మరణించగా నేడు వారి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ సభ్యత్వ ఇన్సూరెన్స్ రెండు లక్షల రూపాయల చెక్కును నాఫ్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు అందజేశారు అనంతరం రవీందర్ రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను వారి కుటుంబాలను కడుపులో పెట్టి చూసుకుంటుంది అన్నారు ఇలాంటి దురదృష్ట వాస్తు జరిగినప్పుడు ఈ చెక్కు వారి కుటుంబానికి కొంత చేయూత అందిస్తుందని తెలిపారు చెక్కు అందుకున్న వారి కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్ పట్టణ అధ్యక్షులు పెద్దవెని వెంకట్ యాదవ్ సెస్ డైరెక్టర్ నారాయణరావు మండల ప్రధాన కార్యదర్శి గంధ్యడపు రాజు మాజీ ఎంపీటీసీలు దోసల లత ఎగదండి స్వామి గోగు లింగం యాదవ్ చిట్టంపల్లి రాజు నాయకులు భూపతి సురేందర్ లింగన్న గారి దయాకర్ రావు వంగ సురేందర్ రెడ్డి కమ్మరి రాజారాం ధ్యానబోయిన రాజేందర్ చెవుల మల్లేశం ఏడబోయిన రాజు ఎంపి వహీద్ రామానుజ గౌడ్ పిట్ల బాబు బరిగెల అభిలాష్ దండవీని మీను గ్యార దేవరాజ్ దోశల శంకర్ తోపాటు ఇతరులు పాల్గొన్నారు

# పోర్ వే రహదారులకు అనుమతులు ఇవ్వండి...

**- వెనుకబడిన ప్రాంత అభివృద్ధికి సహకరించండి..!!**
**- కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గట్కరీని విజ్ఞప్తి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ ప్రతినిధి, మే 5 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ నుండి అక్కన్నపేట మీదుగా జనగామ జిల్లా కేంద్రం వరకు డబుల్ లేన్ గా ఉన్న రోడ్డు నాలుగు లేన్ ల రోడ్డు గా మార్చాలని కేంద్ర జాతీయ రహదారులు రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.హుస్నాబాద్ నుండి అక్కన్నపేట మీదుగా జనగామ జిల్లా కేంద్రం వరకు డబుల్ లేన్ రోడ్డు నాలుగు లేన్ రోడ్డుగా మార్చులనిజిల్లా రోడ్‌ను అప్‌గ్రేడ్ చేస్తూ నేషనల్ హైవే రోడ్‌గా మార్చడం ద్వారా నియోజకవర్గంలో రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలని జాతీయ రోడ్డు రవాణా మరియు రహదారుల





మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్ హుస్నాబాద్ నుండి జనగాం రోడ్డు చాలా ముఖ్యమైన రహదారి హుస్నాబాద్ నుండి జనగాం వరకు డబుల్ లేన్‌గా ఉన్న 52 కిలోమీటర్లు ఉన్న రహదారి నాలుగు లేన్‌లుగా అప్‌గ్రేడేషన్ చేయాలనిహుస్నాబాద్ నుండి జనగాం వెళ్లే రహదారి కరీంనగర్, సిద్దిపేట, జనగాం జిల్లాలను కలిపే హుస్నాబాద్ పట్టణం గుండా వెళుతుందని ఇది ముఖ్యమైన రహదారులను కలుపుతుంది అంటే హైదరాబాద్ కరీంనగర్–రామగుండం రోడ్ నుండి ఎల్కతుర్తి–సిద్దిపేట రోడ్ జనగాం ఇది ఆరు మండల ప్రధాన కార్యాలయాలకు, మూడు అసెంబ్లీ ప్రధాన కార్యాలయాలకు మరియు రెండు జిల్లా ప్రధాన కార్యాలయాలకు ఒక ముఖ్యమైన రహదారి కనెక్టివిటీ మరియు మూడు ముఖ్యమైన జాతీయ రహదారులను కలుపుతుందని మంత్రి లేఖలో పేర్కొన్నారు.

# నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు

**- మే 5 నుంచి మే 19 వరకు ఎలిగేడు మండలంలో రెవెన్యూ సంస్థల నిర్వహణ**
**- నిర్ణయిత సమయంలో యువ వికాసం అర్హుల ఎంపిక**
**- చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం**
**- మే 10 వరకు ఇందిరమ్మ ఇండ్ల తుది లబ్ధిదారుల జాబితా ఎంపిక**
**- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై పత్రిక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి ప్రతినిధి మే 05 ( తెలంగాణ పత్రిక) ప్రభుత్వ జారీచేసిన నిబంధనలో ప్రకారం ప్రాధాన్యత కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం పై సుల్తానాబాద్ మండలం మినహా అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ధరణి చట్టం, భూ భారతి చట్టం మధ్య వ్యత్యాసాలను స్పష్టంగా రైతులకు వివరించామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దపెల్లి జిల్లాలో మే ఐదు నుంచి మే 19 వరకు వెలిగేడు మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ భారతి చట్టం క్రింద భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తులను పూర్తిస్థాయిలో జూన్ 2 వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.కోర్టు కేసుల సమస్యలు, కుటుంబ వివాదాల సమస్యలు మినహాయించి మిగిలిన అన్ని రకాల సమస్యలను భూ భారతి చట్టం వినియోగించి పరిష్కరిస్తామని అన్నారు. ప్రతిరోజు రెవెన్యూ సదస్సులో ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయో సమగ్ర రికార్డు నిర్వహిస్తున్నామని, ఆర్ఎస్ఆర్, అసైన్మెంట్ సమస్యలు, సాధా బైనామా దరఖాస్తులు, పార్ – బీ సమస్యలు, ఇతర వివిధ రకాల భూ సమస్యలను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద మన జిల్లాలో ఆన్ లైన్ %డ% ఆఫ్ లైన్ మొత్తం కలిపి సుమారు 47 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం కొంత మేర సబ్సిడీ, బ్యాంకు బ్యాంకు లింకేజీ కలిపి యువ వికాసం యూనిట్ గ్రౌండ్ చేయాల్సి ఉంటుందని, ఎన్.పి.ఏ ఉన్న దరఖాస్తుదారులు, సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్న దరఖాస్తుదారులను, గత ఐదు సంవత్సరాలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కార్పొరేషన్ల నుంచి యూనిట్ల పోందిన దరఖాస్తులను ముందుగా మినహాయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. మన దగ్గర పట్టణ ప్రాంతాలలో అధికంగా దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో గా దరఖాస్తుల ధ్రువీకరణ పూర్తి చేస్తామని, రాష్ట్రం నుంచి జిల్లాకు యువ వికాసం నిధుల కేటాయింపు జరగగానే మండలాల వారీగా కేటాయింపులు చేసి అర్హుల తుది జాబితా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తయారు చేస్తామని అన్నారు గత వాన కాలం ఎటువంటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామని, అదేవిధంగా యాసంగి పంట కొనుగోలుకు పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. యాసంగి పంట సీజన్ లో పెద్దపెల్లి జిల్లాలో 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 334 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 13 వేల 573 రైతుల నుంచి 240 కోట్ల విలువ చేసే లక్షా 6 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రైతులకు 154 కోట్ల ధాన్యం డబ్బులు చెల్లించామని కలెక్టర్ తెలిపారు.సన్న రకం ధాన్యం కొనుగోలు లో ఉన్న సమస్యలను పరిష్కరించామని, ఇప్పటివరకు ఐదువేల మెట్రిక్ టన్నుల సన్న రకం దానం కొనుగోలు చేశామని అన్నారు. జిల్లాలో ఎటువంటి డిఫాల్ట్ లేని 105 రైస్ మిల్లులకు ముందుగా ధాన్యం కేటాయింపులు చేశామని , రైస్ మిల్లర్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ జరిగేలా చూస్తున్నామన్నారు. గత వాన కాలంలో ఒకేరోజు 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే ప్రస్తుతం రెగ్యులర్ గా 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని, యాసంగి పంటలో ఉత్పత్తి బాగా వచ్చినందున కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం వస్తుందని, నాణ్యత ప్రమాణాలు ఉన్న చివరి గింజ వరకు ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద వాహనాల కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, అవసరమైన హమాలీలను అదనంగా బీహార్ నుంచి రప్పించామని అన్నారు. అకాల వర్షాలు కురిస్తే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.పెద్దపెల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 1940 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 700 ఇండ్లు గ్రౌండ్ చేసామని, బేస్మెంట్ వరకు పూర్తి చేసుకున్న 150 ఇండ్లకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, ప్రతి సోమవారం ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి ప్రకారం నిధులు విడుదల అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు.మే 10, 2025 వరకు జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చోప్పున ( పైలెట్ ప్రాజెక్టులో మంజూరు చేసిన మినహాయించి) లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసి అందించిన లబ్ధిదారుల జాబితాను అధికారులు మరోసారి వెరిఫై చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ కమిటీ అందించిన జాబితాలో ఎక్కడైనా అనర్హులు ఉంటే వారిని తొలగించి వారి స్థానంలో అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన దరఖాస్తుల ధ్రువీకరణ తర్వాత జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో మంజూరు పత్రాలు పంపిణీ చేసి గ్రౌండ్ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు ఎక్కడైనా అనర్హులకు కేటాయించినట్లు తెలిస్తే వెంటనే వాటిని రద్దు చేసే అధికారం జిల్లా యంత్రాంగానికి ప్రభుత్వం కేటాయించిందని, ఎక్కడైనా ఎవరైనా అనర్హులకు ఇండ్లు మంజూరు అయితే అధికారులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు పర్యవేక్షించేందుకు ప్రతి మండలానికి ప్రభుత్వం అసిస్టెంట్ ఇంజనీరు కేటాయిస్తుందని కలెక్టర్ తెలిపారు.అనంతరం పాత్రికేయులు అడిగిన వివిధ ప్రశ్నలకు సందేహాలకు కలెక్టర్ సమాధానం అందించారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి



**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 5:ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు, వినతులు అందాయి. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయితో కలిసి కలెక్టర్ వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 348 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డిటిడిఓ పవన్ కుమార్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోండి..

**- కలెక్టర్ తో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ....**
**- సీఎం, గవర్నర్లకు పోస్ట్, మెయిల్ ద్వారా వినతి పత్రాల సమర్పణ..**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 5:భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయలను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి సోమవారం రోజున జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం సమర్పించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ కు పోస్ట్ , మెయిల్ ద్వారా వినతి పత్రాన్ని పంపించారు. బిజెపి జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, సీఎం, గవర్నర్ కి వినతి పత్రంలో పాకిస్తాన్ మద్దతుతో ఆశ్రమం పొందిన ఉగ్రవాదులు 2025 ఏప్రిల్ 22న కాశ్మీర్లోని పహల్గామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఈ దారుణ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని, ఐఎస్ఐ, పాకిస్తాన్, ఇంటలిజెన్స్ ఏజెన్సీ, అక్కడి సైన్యం ఆదేశాల మేరకు ఈ క్రూరమైన దాడి ప్రణాళిక బద్ధంగా జరిగిందనే సమాచారాన్ని తెలియజేశారు. ఈ హేయమైన చర్యతో దేశ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతుందని, ఈ సంఘటన నేపథ్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా అనేక దేశాలు భారత్ కు మద్దతుగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై మునుపెన్నడు లేనివిధంగా కఠినమైన చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకొని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే సంస్థలు, దేశాల పై కఠిన వైఖరితో ఉన్నారని, ఆ దిశలో సంకల్పాన్ని నెరవేర్చేందుకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చారని పేర్కొన్నారు. ఈ విషాదకర ఘటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సింధు నది జలాల ఒప్పందాన్ని రద్దు చేయడం, పాకిస్తాన్తో దౌత్య సంబంధాలను తగ్గించి పరిమితం చేయడం, పాకిస్తానీ పౌరులకు జారీ చేసిన వీసాలను రద్దు చేయడం, పరిమిత గడువులోగా వారిని దేశం నుండి బహిష్కరించడం వంటి అనేక చర్యలు తీసుకుందని వివరించారు. అలాగే ఏప్రిల్ 25వ తేదీన హోం మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల ప్రకారం, ఫారిన్ యాక్ట్ నిబంధనల అధికారాలను ఉపయోగించి, పాకిస్తానీ దీర్ఘకాలిక పౌరులకు వీసా సేవలను నిలిపివేయాలని నిర్ణయించారని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని, గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న , వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తానీ జాతీయులు అందరినీ వెంటనే గుర్తించాలని కోరారు. ఈ మొత్తం విషయం జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన , తీవ్ర అంశమైనందున అలాంటి వ్యక్తుల వివరాలను జాబితా చేసి వెంటనే వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గంగా డి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం గంగాడి కృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతంలో జిల్లాలో ఉగ్రవాదుల కదలికల విషయాన్ని , జరిపిన పలు దాడుల అంశాలను ఆయన



ఈ సందర్భంగా గుర్తు చేసి ప్రస్తావించారు. జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను ఆ దేశానికి వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో అలాంటి వారందరినీ గుర్తించి , తక్షణం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్టు చెప్పారు. ఇట్టి ప్రోగ్రాంలో మాజీ మేయర్ సునీల్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి , మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, కటకం లోకేష్, వైద రామానుజం, బండ రమణారెడ్డి, లెక్కల వేణుగోపాల్, దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్, సొల్లు అజయ్ వర్మ, ప్రవీణ్ , లతోపాటు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కు వినతి పత్రం



నర్సంపేట మే 05 (తెలంగాణ పత్రిక) మన దేశంలో అక్రమంగా నివశిస్తున్న పాకిస్తానీలు, బంగ్లాదేశియులు, రోహింగ్యాలను వారి వారి స్వదేశాలకు పంపించడం గురుంచితహశిల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాలమేరకు జిల్లా పార్టీ అధ్యక్షులుగౌ గంట రవికుమార్ జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సూచనమేరకు దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ ఆధ్వర్యంలో సోమవారం రోజు మండల తహశిల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతు మన దేశంలో అక్రమంగా నివశిస్తూ మన దేశంలో జరిగే దాడులకు కారకుల యినటువంటి వారిని తక్షణమే ఈ దేశంనుండి వెళ్లగొట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా జిల్లా నాయకులు బానోతు రమేష్ , జిల్లా కౌన్సిల్ మెంబెర్ చెల్పూరి రాజు , మండల పార్టీ ఉపాధ్యక్షులు పొగాకు విగ్నేష్ , యాదగిరి నవీన్ సకినాల నరేష్ , పొగాకు దేవేందర్ , బుట్టి రాజు ప్రధానకార్యదర్శులు కతారాబాజీ చిరంజీవి , కొండపాక మధు , మొకిడే ప్రభాకర్ ,ఇజ్జగిరి వేణు , చిరంజీవి , రాజ్ కుమార్ , యూత్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలి...

**- ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేయాలి....**
**- భైరి శంకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు**

నంగునూరు, మే 05(తెలంగాణ పత్రిక):అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం కురిసిన వర్షాలకు కాయలు రాలిపోయిన మామిడి తోటలను సోమవారం పరిశీలించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని సిద్దన్నపేట, నంగునూరు, మగ్దుంపూర్ గ్రామాల్లోని తోటలను పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా భైరి శంకర్ మాట్లాడుతూ మామిడి తోటల్లో కాయలు పూర్తిగా రాలి పోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కనీసం పెట్టుబడి కూడా మిగిలే పరిస్థితి కనిపించడం లేదన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతుకు ఆదాయం రాకపోగా, ఆరుగాలం కష్టపడి కాపాడుకున్న అకాల వానల వల్ల పంటలు పాడై పోయి పెట్టుబడి కోసం చేసిన ఖర్చుల అప్పు మిగిలే పరిస్థితి నెలకొందని వాపోయారు. ప్రభుత్వం వెంటనే అంచనాలు రూపొందించి నష్టపోయిన రైతులకు పంట నష్టం ఆధారంగా పూర్తిస్థాయిలో ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని అన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేసి ఉంటే రైతులకు కొండంత అండగా ఉండేదని అన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు వినియోగించుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు వాసరి యాదమల్లు, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి, జీడిపల్లి రజనీకర్ రెడ్డి,



పప్పు సురేందర్ రెడ్డి, కోల సతీశ్ గౌడ్, పలారపు భాస్కర్ రెడ్డి, భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు నంగునూరు మండలంలో తీవ్ర నష్టం...

**- హరీశ్ రావు, మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే**



నంగునూరు, మే 05(తెలంగాణ పత్రిక):అకాల వర్షాలకు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తీవ్రంగా నష్టపోయిందని, అధికార యంత్రాంగం తక్షణ సహాయ చర్యలు చేపట్టి రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు డిమాండ్ చేశారు. నంగునూరు మండలం దర్గపల్లిలో అకాల వర్షానికి నష్టపోయిన మామిడి తోటలను సోమవారం హరీశ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు హరీశ్ రావుతో మాట్లాడుతూ పంట చేతికి వచ్చే సమయానికి గాలి వాన వల్ల తీవ్ర నష్టం జరిగిందని, మామిడి తోట పూర్తిగా దెబ్బ తిన్నదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. మామిడికాయలు పూర్తిగా రాలి దిక్కుతోచని స్థితిలో విలపిస్తున్న రైతులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో 1,800 ఎకరాలలో మామిడి పంట నష్టం జరిగిందన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, రెవెన్యూ శాఖల, అధికారులు సమన్వయంతో పనిచేసే వివరాలను సేకరించాలని కోరారు. నష్ట వివరాలను కచ్చితంగా అంచనా వేయడంతో పాటు ప్రతి రైతును ఆదుకునేందుకు తక్షణమే సహాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులు ఇప్పటికే పంట నష్టపోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారని వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు. రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నెలలో వరుసగా ఐదుసార్లు అకాల వర్షాలు కురిశాయని చెప్పారు. మునుపెన్నడూ లేని విధంగా తీవ్రమైన గాలితో వర్షం కురిసిందని దీంతో వరి, పండ్ల తోటలు సహా అన్ని రకాల పంటలకు నష్టం జరిగిందన్నారు. వెంటనే ముఖ్యమంత్రి స్పందించి రైతులను ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని కూడా పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు.

# అందరి తలరాతలు మార్చేది చదువు ఒక్కటే

**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024బి2025 పదవ తరగతి**
**- 100% రిజల్ట్స్ సాధించిన విద్యార్థులను శాలువాతో సన్మానించారు**




కొడిమ్యాల మే 05.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024బి2025 సంవత్సరానికి గాను 100% రిజల్ట్స్ సాధించిన విద్యార్థులను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.విజయేందిర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.పదవ తరగతి పరీక్షలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన బిజెపి యువనాయకులు భోగ.రాకేష్ పదవ తరగతి పరీక్షలో 500 కు పైగా మార్కులు సాధించిన 13 మంది విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా భోగ రాకేష్ మాట్లాడుతూ విద్యార్థులు మండల ప్రభుత్వ పాఠశాల పరిధిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 100% రిజల్ట్స్ తీసుకురావడం చాలా గొప్ప విషయం అని అదేవిధంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నాంపల్లి సుష్మ శ్రీ (571). జల్ద అక్షర (547) విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులు ఈ విజయంతో ఇంకా స్ఫూర్తి నింపుకొని ముందుకు సాగి ముందు ముందు అనేక విజయాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రజలు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రైవేట్ స్కూల్స్ కి దీటుగా విద్యా బోధన ఉందని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం ద్వారా విద్యార్థులకు నాణ్యమయిన విద్యా అందుతుందని తెలిపారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.విజయేందిర మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో కృషి చేసిన ఫలితానికి మీరు సాధించిన అత్యుత్తమ రిజల్ట్స్ గొప్ప నిదర్శనమని తెలుపుతూ విద్యార్థులను సర్వతో ముఖాభివృద్ధి కోసం తీర్చిదిద్దిన టీచర్స్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు నాంపల్లి మల్లేశం, తిర్మలాపూర్ మాజీ ఉప సర్పంచ్ నాగెల్లి నరసయ్య, పూర్వ విద్యార్థులు చేన్న దేవేందర్,కట్టెకోల రాజు,జల్ద సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయులు.హైమదుల్లా ఖాన్, సంపత్ కుమార్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేపట్టి న దేశ సైనికుడుకి ఘన స్వాగతం...





**- ఘనంగా సన్మానించిన శ్రీ వెంకటేశ్వర కాలనీవాసులు...**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 5: తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీకి చెందిన వకులభరణం శ్రీధర్ భారత ఆర్మీలో 26 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో పనిచేసి పదవి విరమణ చేసి స్వస్థలానికి వచ్చిన నేపథ్యంలో కాలనీవాసులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర కాలనీ వాసులు ముందుగా టపాసులు పేల్చిశ్రీధర్ దంపతులకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందించి , కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ దేశ సేవకు అంకితమై భారత సైన్యంలో 26 సంవత్సరాలుగా నాయక్, సుబేదార్ గా వివిధ రాష్ట్రాలలో జమ్మూ కాశ్మీర్, పంజాబ్, హర్యానా, ఈశాన రాష్ట్రాలతో విధులు నిర్వహించినట్లు తెలిపారు. దేశ రక్షణ కోసం ఇన్నేళ్లుగా వివిధ హోదాల్లో ఆయా ప్రాంతాల్లో పనిచేయడం అదృష్టంగా, గర్వంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. పదవీ విరమణ చేసిన, మాజీ ఆర్మీ సైనికుడిగా దేశ రక్షణ కోసం తన వంతు సేవ చేయడానికి ఎప్పుడు సిద్ధమేనని శ్రీధర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ ప్రజలు, మాజీ సైనికుడు శ్రీధర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అందరి తలరాతలు మార్చేది చదువు ఒక్కటే

**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024బి2025 పదవ తరగతి**
**- 100% రిజల్ట్స్ సాధించిన విద్యార్థులను శాలువాతో సన్మానించారు**



కొడిమ్యాల మే 05.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024బి2025 సంవత్సరానికి గాను 100% రిజల్ట్స్ సాధించిన విద్యార్థులను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.విజయేందిర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.పదవ తరగతి పరీక్షలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన బిజెపి యువనాయకులు భోగ.రాకేష్ పదవ తరగతి పరీక్షలో 500 కు పైగా మార్కులు సాధించిన 13 మంది విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా భోగ రాకేష్ మాట్లాడుతూ విద్యార్థులు మండల ప్రభుత్వ పాఠశాల పరిధిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 100% రిజల్ట్స్ తీసుకురావడం చాలా గొప్ప విషయం అని అదేవిధంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నాంపల్లి సుష్మ శ్రీ (571). జల్ద అక్షర (547) విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులు ఈ విజయంతో ఇంకా స్ఫూర్తి నింపుకొని ముందుకు సాగి ముందు ముందు అనేక విజయాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రజలు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రైవేట్ స్కూల్స్ కి దీటుగా విద్యా బోధన ఉందని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం ద్వారా విద్యార్థులకు నాణ్యమయిన విద్యా అందుతుందని తెలిపారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.విజయేందిర మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో కృషి చేసిన ఫలితానికి మీరు సాధించిన అత్యుత్తమ రిజల్ట్స్ గొప్ప నిదర్శనమని తెలుపుతూ విద్యార్థులను సర్వతో ముఖాభివృద్ధి కోసం తీర్చిదిద్దిన టీచర్స్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు నాంపల్లి మల్లేశం, తిర్మలాపూర్ మాజీ ఉప సర్పంచ్ నాగెల్లి నరసయ్య, పూర్వ విద్యార్థులు చేన్న దేవేందర్,కట్టెకోల రాజు,జల్ద సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయులు.హైమదుల్లా ఖాన్, సంపత్ కుమార్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదుల ఆగడాలను అరికట్టాలి





**-సిపిఎం పార్టీ**
**- దళిత యువకునిపై దాడి అమానుషం**
**- ప్రజాస్వామ్యవాదులు ఏకం కావాలి**
**హిందుత్వం మతోన్మాదులకు బుద్ధి చెప్పాలి**

చేర్యాల మే 5 (తెలంగాణ పత్రిక) చేర్యాల మండలం వేచరేణి గ్రామపంచాయతీ ఎలదాస్ నగర్ కాలనీకి చెందిన బేడ బుడిగ జంగం దళిత యువకుడిని బిజెపి మతోన్మాద ఆర్ఎస్ఎస్, హిందుత్వ బజరంగ్ దళ్ ముసుగులో ఉన్న ఉన్మాదులు మానవత్వాన్ని మరిచి విచక్షణ రాహిత్యంగా దాడికి పాల్పడిన దానిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రవర్తించిన ఈ దుండగుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మూకుమ్మడీ , దాడి, పథకం ప్రకారము ఉద్దేశపూరితంగా చేసిన నేరం కింద తగు సెక్షన్లతో కేసులను నమోదు చేసి దోషులను రిమాండ్ చేసి జైలుకు పంపాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం రోజున ఈ దాడి సంఘటన స్థలానికి సిపిఎం బృందం వెళ్లి పరిశీలించి బాధితునితో మాట్లాడి అతని కుటుంబాన్ని, అతని పరిస్థితిని తెలుసుకొని ఎలదాసు నగర్ బేడ బుడిగ జంగం కులస్తుల తో మాట్లాడి బాధితుడైన ఊబిది అజయ్ కుమార్ కు అతని దీన పరిస్థితిని గమనించి అతనికి ధైర్యం చెప్పి వస్త్రాలను (డ్రెస్సు)ను సిపిఎం పార్టీ చేర్యాల మండల కమిటీ అందించడం జరిగింది. అనంతరం ఏలదాస్ నగర్ నుండి చేర్యాల అంబేద్కర్ సెంటర్ వరకు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు బైకు ర్యాలీని చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనేక రాష్ట్రాలలో మైనార్టీ ప్రజల మీద, దళితులపైన, అర్ధరహితమైన దాడులు నిర్వహిస్తూ ప్రజలను రెచ్చగొట్టి మతకల్లోలాలను సృష్టించి అధికారాన్ని అస్తగతం చేసుకోవాలని బిజెపి అనుబంధ ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ లాంటి సంస్థల ఉద్దేశపూర్వకంగా ఒక పథకం ప్రకారం హిందూ, ముస్లిం మైనార్టీలు, దళితులు అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ప్రజలలో మానవత్వాన్ని మరిచి హింసకు, దాడులకు పాల్పడుతున్న దానిలో భాగంగా చేర్యాల ప్రాంతంలో జరిగిన ఘటననే ఇందుకు నిదర్శనం అని ఒక దళితుడైన నిస్సహాయ అమాయకుడిని పావుగా ఎంచుకొని భారత్ మాతాకీ జై, జై శ్రీరామ్ అని నినాదాలు చేస్తూ ఆ యువకుడ్ని తాళ్లతో కట్టేసి చితకబాది బట్టలూడదీసి నగ్నంగా ప్రదర్శన చేయించడం దుర్మార్గమైన చర్య అని దీనిని మేధావులు ప్రగతిశీల వాదులు ఖండించాలని పిలుపునివ్వడం జరిగింది. చేర్యాల ప్రాంతం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, సమ సమాజ స్థాపన కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట యోధుల గన్నటువంటి గడ్డయని ఈ ప్రాంతంలో ఇలాంటి ఘటనలకు పాల్పడిన దుండగులను దోషులుగా చూడాలని వీరిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, దాడి కి సంబంధించిన కేసులు నమోదు చేసి జైల్లో కి తోలాలని అలా కఠినతరమైన సెక్షన్లు నమోదు చేయకుండా అధికారులు ఈ ఘటనను మామూలుగా చూడడం రిమాండ్ చేసి జైలుకు పంపకుండా వెంటనే ఈ దుండగులకు బేలు మంజూరు చేయడం సరి అయింది కాదని ఇప్పటికైనా సంబంధిత ఊన్నతాధికారులు పునరాలోచన చేయాలని తిరిగి ఇలాంటి ఘటనలు తలెత్తకుండా చూడాలని డిమాండ్ చేశార. లేనిపక్షంలో ఈ ప్రాంత ప్రజాస్వామ్యవాదులు దళితుల, మైనార్టీ ప్రజల వారి హక్కులను హరించే ఈ ఉన్మాదుల ఆటలు సాగకుండా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, అమ్ముల బాల నరసయ్య, ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, తాడూరి ప్రశాంత్, అత్తిని శారద చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, దూల్మిట పార్టీ మండల కార్యదర్శి పోరెడ్డి రాజు, సిపిఎం నాయకులు పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, ఎర్రబోసు అశోక్, తేలు ఇస్తారీ,రాళ్ల బండి భాస్కర్, తాడూరి మల్లేశం, రాళ్ల బండి చందు, తాడూరి నర్సింలు,ఆముదాల రంజిత్ రెడ్డి, తాడూరి భరత్, మెరుగోజు ప్రవీణ్, ఎండి ఎజాస్, గుండ్రా రవీందర్, కొంగరి కృష్ణమూర్తి, చింతకింది డానియల్ , గర్నా పెల్లి చంద్రం, పర్వతం మల్లయ్య, నారా దాసు కనకయ్య, చక్రపాణి ,ఎల్ల స్వామి, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు





కొత్తగూడెం ఆర్ సి మే 5 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం ( ) పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో శ్రీశ్రీ ఎన్ అండ్ ఆర్ ఫాంల్యాండ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఆదివారం ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం వారితో కలిసి బ్యాటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రోత్సాహం ఇస్తుందని భద్రాద్రి జిల్లాలో క్రీడాకారులకు కొదవలేదని వారిలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్ లు ఉపయోగపడతాయన్నారు.

# శనగల రాధాకృష్ణ అనాధాశ్రమంలో చేన్విత శ్రీ పుట్టినరోజు వేడుకలు.



కోదాడ : మే 05 (తెలంగాణ పత్రిక) చిలుకూరు మండలం గ్రామానికి చెందిన అఖిలభారత యువజన సామాఖ్య ఏఐవైఎఫ్ చిలుకూరు మండలం అధ్యక్షులు అనంతుల రాము ఉష ల కుమార్తె చేన్విత శ్రీ పుట్టినరోజు సందర్భంగా శనగల రాధాకృష్ణ అనాధాశ్రమంలో పిల్లల మధ్య జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఈ విధంగా అనాధ పిల్లల మధ్య వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ప్రతి ఒక్కరు అనాధ ఆశ్రమాలలో వేడుకలను నిర్వహించి వారికంటూ మేమున్నామంటూ పిల్లల మధ్య వేడుకలను జరుపుకోవడం వల్ల వారి సంతోషమే మన పిల్లలకు దీవెనలు అని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలందరూ చేన్విత శ్రీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనాధశ్రమం నిర్వాహకులు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన చెక్కు అందజేత



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 5రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో సహకార సంఘ సభ్యులు వంగ రాజిరెడ్డి ఇటీవల మరణించగా వారికి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన క్రింద మంజూరైన చెక్కును వారి కుటుంబ సభ్యులకు సోమవారం రోజున నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు అందించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ రవీందర్ రావు తో పాటు భూపతి సురేందర్ రామాంజ గౌడ్ మల్యాల రాజ్ వీర్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ సెస్ డైరెక్టర్ నారాయణ రావు నాయకులు వెంకటస్వామి గౌడ్ గంధ్యడపు రాజు పెద్దవేని వెంకట యాదవ్ లింగన్న గారి దయాకర్ రావు తోపాటు డైరెక్టర్లు నాయకులు రైతులు పాల్గొన్నారు

## దామర చెరువు తూము మరమ్మత్తులు చేపట్టాలి:ప్రజావాణిలో ఫిర్యాదు...



కోటగిరి తెలంగాణ పత్రిక మే 5. కోటగిరి మండల కేంద్రంలోని దామర చెరువు తూము లేకేజీ అవుతుందన్నారు. తూము కింద ఉన్న ఆయకట్ట రైతులు నష్టపోతున్నారని వెంటనే మరమత్తులు చేయాలని,రైతులు నష్ట పోకుండా ఆదుకోవాలని కోటగిరి రైతులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. చాలా రోజులుగా దామర చెరువు తూముకు లీకేజీ సమస్య ఉందని తూము లీకేజీ అవడం వల్ల చెరువులోని చాలా నీరు వృధా అవుతుందన్నారు.లీకేజీ వల్ల తూము కింద ఉన్న రైతులు అధికంగా నీరు రావడంతో పంటలు పడడం లేదని రైతులు నష్టపోతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఇరిగేషన్ అధికారులతో తూము మరమ్మత్తుల పనులు పూర్తి చేయించాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు వడ్ల శ్యామ్, ఏముల నవీన్, మామిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో కల్యాణలక్ష్మి & సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మల్లాపూర్ మే 5 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మల్లాపూర్ మండలానికి చెందిన 6,908,004/- ఆరవై తొమ్మిది లక్షల ఎనిమిది వేళ నాలుగు రూపాయల విలువ గల 69 కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు..మల్లాపూర్ మండలానికి చెందిన 7,60,000/- ఏడు లక్షల ఆరవైవేళ రూపాయల విలువగల 20 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు.

## పేకాట స్థావరం పై దాడి 5గురి అరెస్ట్



బోథ్, మే 5,తెలంగాణ పత్రిక బోథ్ మండలకేంద్రంలో ఆదివారం పేకాట ఆడుతున్న ఐదు గురుని పోలీసులు అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో స్థానిక ఎస్సై ప్రవీణ్ సిబ్బందితో కలిసి సోమవారం సాయంత్రం దాడులు నిర్వహించామని అన్నారు. దాడిలో పేకాట ఆడుతున్న ఐదు గురి పై కేసు నమోదు చేసి, వారి వద్ద నుంచి రూ.9120 నగదు స్వాదినం చేయనుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక) మే 05రంగారెడ్డి జిల్లా,కొత్తూరు మండలం పరిధిలోని శేరిగూడ భద్రయపల్లి లో శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహెూత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.బీర్ల అయిలయ్య తో పాటు మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్,జైపాల్ యాదవ్,రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గే మల్లేశం కురుమ,రాష్ట్ర కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకకు విచ్చేసిన బీర్ల అయిలయ్య ని కార్యనిర్వహకులు డప్పు డోళ్ల తో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతిదీ (తెలంగాణ పత్రిక) మే 05:ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 48 అర్జీలను స్వీకరించారు.సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 29, జిల్లా పంచాయతీ శాఖ 8, సర్వే ల్యాండ్స్ 3,హౌసింగ్ 2, ఆర్.టి.సి 2,లేబర్,విద్య శాఖ, ఇంటర్మీడియట్ , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... పభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం వంటి సంక్షేమ పథకాలను మండల స్పెషల్ అధికారులు గ్రామాలలో తిరిగి అర్హులైన లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం కోసం బేస్మెంట్ పూర్తి అయితే ప్రభుత్వం మీ తదుపరి కట్టుబడికి లక్ష రూపాయలు మీ అకౌంట్ లో జమ చేస్తుందని,ఆ తదుపరి 2 లక్షలు జమ చేస్తుందని తెలియజేసి ప్రతి ఒక్క పేద కుటుంబం ఇళ్ళు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, కలెక్టరేట్ ఏ ఓ జగన్మోహన్ ప్రసాద్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జయముఖి ఇంజినీరింగ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

# 150 తాటిచెట్ల ధ్వంసం..ఇంజనీరింగ్ కళాశాలపై ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు

**- ఉపాధి కోల్పోయిన గీత కార్మికులు..- మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్.- చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదు..- మోకుదెబ్బ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్- చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం సభ్యులు ఆందోళన..**



1.మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్
-2.మోకుదెబ్బ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్

నర్సంపేట మే 05 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని మగ్దుంపురం గ్రామం శివారు జయముఖి ఇంజనీరింగ్ కాలేజ్ ఆవరణంలో వున్న తాటివనాన్ని అక్రమంగా కాల్చి ధ్వంసం చేసిన జయముఖి ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ముగ్దుపురం గౌడ పారిశ్రామిక సహకారం సంఘం అధ్యక్షుడు సతీష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గౌడ సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ జయముఖీ కళాశాల ఆవరణలో ఉన్న వందలాది తాటివనంలోని తాటిచెట్లను ఎన్నో సంవత్సరాలుగా కల్లు గీసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. గౌడ సంఘానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి ఇష్టంవచ్చినట్లు దౌర్జన్యంగా సుమారు 150పైగా పెద్ద పెద్ద తాటిచెట్లను,బొత్తలను జెసిబిలు , కూలీల సహాయంతో నరికించి దగ్ధం చేయించారని దీంతో నిరుపేదలమైన మాకు జీవనోపాధి కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొన్నది అవేదన వ్యక్తం చేశారు.తాటిచెట్లను అక్రమంగా ధ్వంసం చేశారని కళాశాల యాజమాన్యాన్ని అడగగా మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు గురిచేస్తున్నారని గౌడ సంఘం సభ్యులు ఆరోపించారు.కళాశాల యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎక్సైజ్ పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఆర్థికంగా నష్టపోయి జీవనోపాధి కోల్పోయిన గౌడ కులస్తులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు కోరారు.

ఉపాధి కోల్పోయిన గీత కార్మికులు..

గీత వృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న గౌడ కులస్తుల సంబంధించిన తాటివనాన్ని అక్రమంగా నరికి వేయడం పట్ల వారు జీవనోపాధిని కోల్పోతున్నారని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట డివిజన్ పరిధిలోని పలు మండలాలలో కొందరు అక్రమ దారులు రియల్ ఎస్టేట్ పేరుతో, నిర్మాణాల పేరుతో తాటి వనాలను విచక్షణరహితంగా నరికివేస్తున్నారని ఆరోపించారు. ఎక్సైజ్ శాఖ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గౌడ కులస్తులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రమేష్ గౌడ్ కోరారు.

చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదు..


నర్సంపేట మండలంలోని ముగ్దుపురం గౌడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఉన్న సుమారు 150 తాటిచెట్లను అక్రమంగా నరికి,కాల్చివేసి ధ్వంసం చేసిన ఆ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. డివిజన్ పరిధిలోని గౌడ సంఘం సొసైటీల ఆధ్వర్యంలో ఉన్న తాటి వనాలలో కొందరు వ్యక్తులు అక్రమంగా తాటిచెట్లను నరికి వేస్తున్నారని తెలిపారు. జయముకి కళాశాలలో తాటివనాన్ని ధ్వంసం చేసిన యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోతే నర్సంపేట పట్టణంలో గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అదిలాబాద్ శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఉపాధి కోల్పోయిన గీత కార్మికులకు కళాశాల యాజమాన్యం నుండి నష్టపాడియాల వసూలు చేసి అందజేయాలని ఆయన ప్రభుత్వ అధికారులను కోరారు.



## తెలంగాణ పత్రిక కథనానికి "స్పందన"

## - కార్యాలయం బోర్డుపై పేర్లు మార్చిన రెవెన్యూ అధికారులు






దుబ్బాక ఐఓసి అంతా....గందరగోళం

- అధికారులు మారిన..వారి పేర్లు మాత్రం మారడం లేదు. - ఐఓసీ ప్రారంభించిన కొద్ది రోజులకే పగుళ్లు వచ్చిన గోడలు.

దుబ్బాక ప్రతినిధి, మే 05 (తెలంగాణ పత్రిక):దుబ్బాక ఐఓసీ అంతా... గందరగోళం అనే శీర్షిక తెలంగాణ పత్రికలో ప్రచురించిన విషయం వినితమే.. ఇంకాగా అధికారులు మారినా.. తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బోర్డులపై మాత్రం పేర్లు మారడం లేదని తెలంగాణ పత్రిక ప్రజలకు స్పందించిన దుబ్బాక రెవెన్యూ అధికారులు సోమవారం కార్యాలయంలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న అధికారుల పేర్లను వ్రాశారు. దీనిపై పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు మాట్లాడుతూ నిద్రపోతున్న అధికార యంత్రాంగాన్ని మేలుకోపరిచినందుకు తెలంగాణ పత్రిక కథనాన్ని ప్రచురించినందుకు అభినందనలు తెలిపారు.

## ఇరిగేషన్ ఎస్ఈ ని కలిసిన చేపురి శేఖర్ గౌడ్



దుబ్బాక ప్రతినిధి, మే05(తెలంగాణ పత్రిక):సాగునీటినీ అందించాలని సోమవారం బిఆర్ఎస్ నాయకులు చేపురి శేఖర్ గౌడ్, రైతులతో కలిసి ఇరిగేషన్ ఎస్ఈ నీ కలిసి వినతి పత్రం అందించారు.దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామంలో 3 వేల ఎకరాల పైచిలుకు ఉన్న వ్యవసాయ భూములకు సాగునీటి లభ్యత లేక, భూగర్భ జలాలు అడుగంటి గ్రామంలో యాసంగి వరి పంటలు మొత్తం ఎండిపోయినవి. ఈ సందర్భంగా చేపూరి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న చెరువులకు పైపుల ద్వారా నీళ్ళు నింపుతామని అన్ని చెరువులకు కాల్వలు తియ్యడంతో అక్కడక్కడ చిన్న, చిన్న పెండింగ్ పనులు అసంపూర్తిగా అలాగే మిగిలి ఉండడం వల్ల గ్రామ చెరువులలో నీళ్లు నింపలేకపోయా రన్నారు.ఇట్టి విషయాన్ని గ్రామ రైతులందరు స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి తెలపడంతో ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో కలిసి గ్రామంలో ఉన్న కాల్వలను సందర్శించినప్పుడు ఇరిగేషన్ అధికారులు వారం రోజుల్లో పనులు మొదలుపెడతాం అని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.వచ్చే నెలలో రైతులు అందరూ పంటలు వేసుకునే సమయం కాబట్టి పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డబోయిన మల్లయ్య, రవి, కొండల్ రెడ్డి, సురేష్, దండు మల్లేశం, రాములు,కనకయ్య, బాలస్వామి, దుర్గయ్య, కార్గిల్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న వడ్లు కొనుగోలు చేయాలని పెద్దపల్లిలో బిజెపిపార్టీ ఆధ్వర్యంలో ధర్నా



పెద్దపల్లి, ప్రతినిధి మే 04 ( తెలంగాణ పత్రిక ) బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ధర్నా నిర్వహించారు అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ ఐకెపి సెంటర్లు ఓపెన్ చేసి నెల రోజులు గడిచిన ఇప్పటికీ ప్రభుత్వం సన్న వడ్లు కొనుగోలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. అలాగే సన్న వడ్ల కి 500 ల రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేశారని.అలాగే మొన్న కురిసినటువంటి వడగండ్ల వానకు పెద్దపల్లి నియోజకవర్గంలో దాదాపు 1700 ఎకరాల పంటను నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఏ రైతుకు కూడా నష్టపరిహారం ఇవ్వలేదు. ఈ సన్న వడ్లు కొనుగోలు చేయకపోవడంతో రైతులు రోజు వచ్చే ఇదురు గాలులకు రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం సన్న వడ్లు కొనుగోలు చేయాలి 500 బోనస్ వెంటనే ప్రకటించాలి లేని యెడల రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ ఎంత పెద్ద ఉద్యమం చేయడానికి అయినా సిద్ధంగా ఉందని చెప్పి బిజెపి నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ మేకల శ్రీనివాస్ కావేటి రాజగోపాల్ వొళ్లే తిరుపతి రాజమంతకృష్ణ ఎర్రోళ్ల శ్రీకాంత్ పడాల శ్రీధర్ ఆడెపు రమేష్ గుడ్ల సతీష్ చొప్పరి కృష్ణ కోతుల సంజీవ్ శ్రీధర్ రెడ్డి మామిడి ఉమేష్ వేణు కనుకుంట్ల స్వామి బర్ర సదానందం శివ గాదశి సతీష్ శివయ్య పోగుల రాజు కందుల రాజేందర్ మధుకర్ అధికారి శివ సాయి అంజి ముక్కెర కుమార్ వేల్పుల వేల్పుల శ్రీనివాస్ ఆదర్శ్ రమేష్ శ్రీనివాస్ తిరుపతి శివ హర్ష, దిలీప్,అజయ్ నాయకులు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విత్తనాల నాణ్యత మొలక శాతం పరీక్ష చేసే విధానం పై అవగాహన



మునగాల – ప్రతినిధి, మే 5, (తెలంగాణ పత్రిక)వ్యవసాయ శాఖలో ప్రతీ మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలతో, రైతులకు జరిగే శిక్షణా కార్యక్రమంలో భాగంగా నేడు విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విత్తనాల నాణ్యత, మొలక శాతం పరీక్ష చేసే విధానం పై అవగాహన పై రైతు నేస్తం (వీడియో కాన్ఫరెన్స్) నిర్వహిస్తున్నట్లు మునగాల మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు తెలిపారు. మునగాల రైతు వేదిక నందు ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. మండలలో ఆసక్తి గల రైతులు అందరూ హాజరు కావాలని తెలిపారు.

## విద్యార్థుల ఆత్మీయ సమేళనం



వెల్దుర్తి, మే 05, (తెలంగాణ పత్రిక):పెద్దచింతకుంట గ్రామ 2006–07 సంవత్సరం లో కలిసి చదువుకున్న విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దచింతకుంట గ్రామంలో ఆత్మీయ సమేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులే కాకుండా చదువులు నేర్పిన గురువులను పిలిచి సత్కరించారు. ఈ సందర్భంగా గురువులందరు మాట్లాడుతూ ఇలా ఆత్మీయ సమేళనం కు గుర్తుపెట్టుకొని పిలిసినందుకు విద్యార్థులకు ధన్యవాదములు తెలిపారు. విద్యార్థులు పిలవగానే వచ్చిన గురువుల పక్షాన పాతజ్ఞాపకాలు నెమర్వేసుకొని ఉత్సహంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2006– 07 ప్రధానోపాధ్యాయులు లింగం, ఉపాధ్యాయులు అనురాధ, రాము తో పాటు చిన్నప్పటినుండి విద్యానేర్పిన ఉపాధ్యాయులు సుభాష్ రెడ్డి, పార్వతి, విజయ్ కుమార్, మురళి, వెంకటేశం, స్వరూప రాణి, గణేష్, నగేష్, బీమ్లా, పురుషోత్తం, వెంకట్ స్వామి, వెంకట్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లుకు వ్యతిరేకంగా అవగాహన

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మే:–5 కల్తీ కల్లు, కల్తీ కల్లుని తీసుకొనే వినియోగదారుల ఆరోగ్యంపై దాని ప్రభావం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గత నెల 7,8 తేదీలలో బిర్కూర్, నసురుల్లాబాద్ మండలంలోని దుర్కిదామరాంచ, అంకోల్, రాంపూర్, సంగ్యం గ్రామాలలో, కామారెడ్డి జిల్లాలోనిగాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో సంఘటనలు జరిగాయి, కల్తీ కల్లును సేవించడం 83 కంటే ఎక్కువ మంది బాధితులు బాన్సువాడ, కామారెడ్డి, నిజామాబాద్ ఆసుపత్రులలో చేరారని తెలిపారు. నిజామాబాద్ జిల్లా విషయానికి వస్తే, ఇటీవల గత నెల 15న నిజామాబాద్ రూరల్ పోలీసులు మాదకద్రవ్యాల నేరస్థుల నుండి సుమారు 1086 గ్రాముల అల్ప్రజోలంను స్వాధీనం చేసుకున్నారు, దీనికి సంబంధించి మాదకద్రవ్యాల నేరస్థులపై క్రైమ్ నెంబర్ 127/ 2025 . లో కేసు నమోదు చేశారు. నిజామాబాద్ జిల్లాలో కూడా కల్తీ కల్లు సరఫరా జరుగుతోంది,కాబట్టి, నిజామాబాద్ జిల్లాలో కల్తీ కల్లుకి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం చాలా దీని కోసం డైరెక్టర్ టీజీఏఎన్బీ ఆదేశాల మేరకు, ఆర్ఎస్సీ నిజామాబాద్ డీఎస్పీ ఎం. సోమనాథం జిల్లా అధికారులతో సమన్వయ సమావేశానికి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్, పోలీస్



# అలరించిన రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు

మందమర్రి టౌన్ మే 05 (తెలంగాణ పత్రిక) తెలుగు సంస్కృతి సాహితి సేవ ట్రస్ట్, మాచవరం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ పలు రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అవార్డుల ప్రదానోత్సవం జర్నలిస్టుల విభాగంలో జాతీయ పురస్కారం అందుకున్న జాడ క్రాంతి కుమార్ అంతర్జాతీయ సేవా సంస్థ తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్, మాచవరం సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో నిర్వహించిన రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు ఆద్యంతం వీక్షకులను విశేషంగా అలరించాయి. ఈ వేకడుకల్లో జిల్లాకు చెందిన జర్నలిస్ట్ జాడ క్రాంతి కుమార్(టైమ్స్ ఆఫ్ వార్త) దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఆదివారం హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆధ్యాత్మిక గురువు దైవాజ్ఞ శర్మ, నవల రచయిత సురపల్లి విజయ, న్యూరాలజిస్ట్ డాక్టర్ ముదిగొండ గోపికృష్ణ, విప్రో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బంగారు శ్రీనివాస్, అఖిలభారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కౌలే జగన్నాథం లు హాజరుకాగా, యాంకర్ గా మోహన్ గాంధీ వ్యవహరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకర్షించాయి. ఈసందర్భంగా నిర్వాహకులు కళా ప్రదర్శన నిర్వహించిన కళాకారులను శాలువతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం వివిధ రంగాలకు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, మహారాష్ట్ర, పాండిచ్చేరి తదితర రాష్ట్రాలకు చెందిన వారిని వివిధ పురస్కారాలతో ఘనంగా సత్కరించి, ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ వేడుకల్లో ఉత్తమ జర్నలిస్టుల విభాగంలో జిల్లాలోని మందమర్రి పట్టణానికి చెందిన జాడ క్రాంతి కుమార్ (టైమ్స్ అఫ్ వార్త) కు జాతీయ అవార్డు -2025ను అందజేసి, ఘనంగా సన్మానించారు. క్రాంతి కుమార్ జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు జర్నలిస్టులు, స్నేహితులు, స్థానిక ప్రజలు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన



జాడ క్రాంతి కుమార్ మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు అవగతం అయ్యేలా, నిజాలను వెలికి తీసేందుకు, న్యాయంగా సమాచారం ప్రజలకు, అదేవిధంగా ప్రభుత్వానికి అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ అవార్డుతో జిల్లా జర్నలిస్టులకు దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు లభించినట్లు పలువురు వ్యాఖ్యానించారు. ఈకార్యక్రమంలో అభినృత్య కూచిపూడి కళాశాలకు చెందిన శేర్లి మరియా ఫరాక్, త్రిపుర నృత్య భారతి క్లాసికల్ డాన్స్ అకాడమీ కైరిక నందిని, స్వరవాహిని శిక్షణాలయం చక్రావధామల ప్రసన్నలక్ష్మి, జై భీమ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు ఉమాదేవి, కన్వీనర్ ఇనుముల రాజేశ్వర్ రెడ్డి, హైకోర్టు న్యాయవాది మంజుల మదరం, సోషల్ లిస్ట్ మంజుల పూజారి, సోషల్ వర్కర్ కందన్ జోషి, సినిమా ఆర్టిస్ట్ దోర్నాల హరిబాబు, తెలంగాణ సంస్కృతి సాహిత్య సేవా ట్రస్ట్ సభ్యులు మాచవరం నరసింహ సాయి శ్రీనివాస్, అద్దంకి నాగేశ్వరరావు మాచవరం సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ మాచవరం గౌరీశంకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బట్టు శ్రీనివాస్ రావు లు పాల్గొన్నారు.

# అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తే స్పెషల్ అధికారులే బాధ్యత వహించాలి

## - నిరుపేదలైన అర్హులకే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి- గతంలో ఏదైనా కార్పొరేషన్ లోన్లు లబ్ధి పొందినవారు రాజీవ్ యువకిరణాలకు అనర్హులు:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 5:అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు . ఇందిరమ్మ ఇండ్లలో అనర్హులు రాకుండా మండల ప్రత్యేక అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు . జాబితాలో ఒక్క శాతం అనర్హులు ఉండరాదని ,ఒకవేళ ఉన్నట్లయితే ఎమ్ ఎస్ ఓ (మండల స్పెషల్ ఆఫీసర్) దే పూర్తి బాధ్యత అని అన్నారు. ఎలాంటి అధికారిక, రాజకీయ వత్తిడులకు లోను కాకుండా ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని, రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు ఇవ్వడం ఒక గొప్ప విషయమని తెలిపారు కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్దనుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఇది వరకు వివిధ కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక సహాయం పొందిన వారికి తిరిగి రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆర్థిక సాయం పొందేందుకు అర్హత ఉ ండదని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాస పథకం లక్ష్యాన్ని పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ వారాంతానికి నాగార్జునసాగర్ నియోజకవర్గానికి సంబంధించిన దర్తి ఆబా యోజన పథకం ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో పంపించాలని ఆదేశించారు. ఈ నెల 12న ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనే పోటీదారులు నాగార్జునసాగర్ సమీపంలో ఉన్న బుద్ధవనాన్ని సందర్శిస్తున్న దృష్ట్యా బుద్ధవనం,విజయ విహార్ ల వద్ద శానిటేషన్ , లైటింగ్ ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికారిని ఆదేశించారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు వ్యక్తిగతంగా ఆహ్వానం పలకాలని స్థానిక సంస్థల ఇంఛార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్ ను ఆదేశించారు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని పునరుద్ఘాటించారు. ప్రత్యేకించి ఎండలో పని చేసే వారికి సౌకర్యాలను కల్పించడంలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు .పనిచేసే చోట నీడ, తాగునీరు , ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఉంచాలని తెలిపారు. నీట్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించినందుకు గాను సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు.కాగా సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. ఈ ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ అప్పటికప్పుడే కొన్ని పరిష్కరించగా, సంబంధిత అధికారుల ద్వారా పరిష్కారానికి పంపించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, నల్గొండ ఇన్చార్జి డిఆర్ఓ ,ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజా వాణి కార్యక్రమానికి హాజరై ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## హుజూర్ నగర్ నియోజకవర్గంలో

# బహుజన్ సమాజ్ పార్టీలోకీ చేరికలు

సూర్యాపేట జిల్లా బ్యూరో, మే 05 (తెలంగాణ పత్రిక): సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గలో అధ్యక్షులు అమరారపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ ఎర్ర రాంబాబు మరియు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమీది నరసింహారావు పలువురు కమ్యూనిస్టు పార్టీ వీడి బహుజన సమాజ్ పార్టీలో చేరిన వారికి సుధాకర్,వంశీ లతోపాటు కోదండరాంపురం నుంచి మచ్చ శ్రీకాంత్, నందిపాటి గోవర్ధన్, మచ్చ సాయి, పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మహనీయుల ఆశయ సాధన కోసం ఏర్పాటుచేసిన పార్టీలో బహుజన యువకులు చేరడం హర్షనియం అన్నారు. భారతదేశంలో భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నదని ప్రతి ఒక్క యువకుడు బీసీ ఎస్సీ ఎస్టీలు ఏకమై తెలంగాణ రాష్ట్రంలో బహుజన నీలి జెండాను ఎగిరివేయాలని దేశ సంపదలో మనం భాగస్వామ్యం కావాలని పిలుపునివ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు తీసుకొని అర్హులైన నిరుద్యోగ యువతకు ఏటువంటి సిబిల్ స్కోర్ చూడకుండా వారి అందరికీ ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తోంది అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులను తక్షణమే జారి చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని



డిమాండ్ చేస్తున్నాం రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ అత్యధిక వార్డు మెంబర్లని గెలుచుకుంటుందని అదేవిధంగా ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచ్ స్థానాలను కూడా కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆదిమల బాబురావు నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపవత్ కొండయ్య ట్రెజరర్ సురేష్ బాబు బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మద్దూరి సైదులు పాల్గొన్నారు.

# నిరుపేద అమ్మాయి పెళ్లి కి అండగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా

## ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు

కామారెడ్డి ,మే 5 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా రాజంపేట్ మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంద రాజమణి బాలయ్య కుమార్తె లావణ్య కు వివాహం ఉన్నందున నాగోల్ లోని ఉప్పల క్యాంపు కార్యాలయంలో వారికి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త స్వప్న దంపతులు పుస్తే మట్టెలు,చీర గాజులు అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ మాట్లాడుతూ ఉప్పల శ్రీనివాస్ గుప్తా 53 వ జన్మదినం సందర్భంగా పుస్తె మట్టలను అందజేయడం జరిగిందని,వేలాది మంది పేదింటి ఆడబిడ్డల వివాహానికి పుస్తే మట్టెలు చీర,గాజులను అందజేయడం మానవతా దృక్పథానికి



నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు వెంకటరమణ లు పాల్గొన్నారు

## భూభారతి రెవెన్యూ సదస్సులను

# సద్వినియోగం చేసుకోవాలి

### -ఆధారాలతో దరఖాస్తు సమర్పించండి -సమస్యల సత్వర పరిష్కరానికి సహకరించండి -మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ 05 మే (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా చిల్పిచేడ్ మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం మెదక్ జిల్లా చిలిపి చేడు మండలం రహీం గూడ, రాందాస్ గూడ గ్రామాలలో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను చిల్పిచేడ్ మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పైలెట్ మండలంలో సదస్సులు పూర్తయ్యాక,



జిల్లాలోని అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తారని అన్నారు. ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో భూభారతిలో పైలెట్ ప్రాజెక్టుగా చిలప్ చెడ్ మండలం ఎంపిక కావడం మండల వాసుల అదృష్టం అన్నారు రైతులు యొక్క ప్రతి సమస్య పరిష్కారం కావాలన్నారు.ఎమ్మెల్యే సునీత రెడ్డి మండలంలోని గన్య తాండలో భూ సమస్య బాగుందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సదస్సులో నర్సాపూర్ ఆర్టీవో మహిపాల్ రెడ్డి, తహశీల్దార్ ఆంజనేయులు, సెక్రెటరీ సంజీవులు, డిప్యూటీ తాసిల్దార్ సఫి,రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా :( ప్రతినిధి:-సాయన్న )మే 5 (తెలంగాణ పత్రిక ) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన భూభారతి చట్టం (ఆర్వోఆర్ చట్టం-2025) ద్వారా భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని రైతు వేదికలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని, ఈ చట్టం అమలుతో ధరణి చట్టానికి ముందున్న సాధాబైనమా ప్రక్రియ తిరిగి వినియోగంలోకి రానుందని తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండానే తహసిల్దార్ స్థాయిలోనే సమస్యలు పరిష్కారమవుతాయని వివరించారు. నూతన చట్టం ప్రకారం భూ సమస్యలపై ప్రజలు దరఖాస్తు చేస్తే, సంబంధిత అధికారులు నిర్ణీత గడువులోగా విచారించి, పరిష్కార చర్యలు చేపడతారని పేర్కొన్నారు. నేటి నుండి కుంటాల మండలంలో గ్రామ రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయని, ప్రజల నుంచి భూసంబంధిత దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. అనంతరం సదస్సులో పాల్గొన్న ప్రజలు, రైతుల సమస్యలను కలెక్టర్ స్వయంగా విని, పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ అవగాహనా సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సందీప్ కుమార్, తహసిల్దార్ రాజు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

### - మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి- కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు సరికాదు- తెలంగాణ ప్రజా ఫ్రంట్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయిందాల అంజన్న..

తెలంగాణ పత్రిక ప్రతినిధి,వీణవంక, మే 5: మావోయిస్టులపై అమలు చేస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని. తెలంగాణ ప్రజా ఫ్రంట్ కరీంనగర్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆయిందాల అంజన్న డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... గత కొంతకాలంగా ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా,ప్రజాస్వామ్యనికి వ్యతిరేకంగా అమాయకపు గిరిజనులను చంపుతున్నారని ఆరోపించారు. మావోయిస్టులతో చర్చలు జరిపేది లేదని మాట్లాడుతున్న బండి సంజయ్ వ్యాఖ్యలు హాస్యస్పదంగా ఉన్నాయని ప్రజాస్వామ్యంలో చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. మావోయిస్టులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించారని కర్రెగుట్టల నుండి పోలీసు బలగాలను వెనక్కి రప్పించి శాంతి చర్చలు జరపాలని ఆదివాసీ ప్రాణాల హననాన్ని కాపాడాలని వారు కోరారు.



# జి డి కె.11 ఇంక్లైన్ గని పై టిబిజికెఎస్ ఫిట్ సెక్రటరీ వాసర్ల జోసెఫ్ ఆధ్వర్యంలో గని మేనేజర్ కు వినతి పత్రం


## 24 గంటలు అత్యవసర సేవలకు అంబులెన్స్ ను వెంటనే ఏర్పాటు చేయాలి

గోదావరిఖని:మే5( తెలంగాణ పత్రిక ప్రతినిధి). జిడికె. 11 ఇంక్లైన్ గనిపై టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ వాసర్ల జోసెఫ్ ఆధ్వర్యంలో 24 గంటల అత్యవసర సేవలకు సంబంధించి అంబులెన్స్ ను వెంటనే ఏర్పాటు చేయాలని గని మేనేజర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ఎవరైనా అస్వస్థతకు గురైనప్పుడు, మరియు ప్రమాదం జరిగినప్పుడు కానీ వెంటనే హాస్పటల్ కు చేరవేయలేక అంబులెన్స్ వచ్చేవరకు వేచి చూడడం జరుగుతుందని ,బాదితుడిని 30 నిమిషాలు ఆలస్యంగా హాస్పిటల్ కి తరలించడం ద్వారా సరైన సమయంలో బాధితునికి చికిత్స చేయలేకపోతున్నారని . చికిత్స అందలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులను దృష్టిలో పెట్టుకొని వెంటనే గనిపై ఏర్పాటు చేసి మూడు షిఫ్టులలో అంబులెన్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు... ఇంకా ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు



మోదంపల్లి రాజేశం పల్లె సురేందర్ చంద్రు శ్రీనివాస్ అంబటి శ్రీనివాస్ ఆకారపు వంశీ మీనుగు సురేష్ మాదాసు శ్రావణ్ కోటిలింగం మహేష్ తో పాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## బోథ్ మార్కెట్ యార్డ్ 2 రోజుల పాటు జొన్న కొనుగోళ్లు బంద్....



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ–మే 05 :–బోథ్ మార్కెట్ యార్డ్ రెండు రోజుల పాటు తాత్కాలికంగా జొన్నల కొనుగోలును నిలిపివేస్తున్నట్లు సెంటర్ ఇన్చార్జ్ గోలి స్వామి వెల్లడించారు. జొన్నలు అధిక మొత్తంలో నిల్వ ఉండటం, వాతావరణంలో మార్పుల కారణంగా ఈనెల 6, 7 తేదీల్లో కొనుగోలును నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని రైతులు గమనించి సహకరించాలని తిరిగి ఈనెల 8 నుంచి నుంచి షెడ్యూల్ ప్రకారం యథావిధిగా కొనుగోలు చేబడతామని స్పష్టం చేశారు.

## మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో మాతృ వందనం....



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 5:మాధవ సేవాసమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో భాగంగా బాల సంస్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 5 సంవత్సరాలుగా ప్రతి ఏటా జరుగుతున్న మాతృ వందన సంస్కార కార్యక్రమంలో భాగంగా బాల బాలికలకు తల్లిదండ్రుల విశిష్టతను తెలియజేస్తూ , ప్రథమ దైవము తల్లిదండ్రులేనని , వారిని పూజించే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రోగ్రాం లో భాగంగా నిర్వాహ కులు మధుసూదన్ రావు ఈ శిబిరంలో పాల్గొన్న పిల్లలకు యోగ, ధ్యానం, భజన, దేశభక్తి పాటలు, వేద గణితం లతోపాటు ఆకట్టుకునే , స్ఫూర్తినిచ్చే ఒక కథ అంశంతో , స్ఫూర్తినిచ్చే విషయాలను తెలిపారు. ప్రధాన వక్తగా హాజరైన సుధాకర్ తరిగిపోతున్న కుటుంబ విలువలు పెంపొందించుకోవడం యొక్క ఆవశ్యకత, భారత కుటుంబ వ్యవస్థ, మన ధర్మం పద్ధతుల పై పిల్లలకు అవగాహనను కల్పించే విషయాలను తెలియజేశారు. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన మాధవ సేవా సమితి అధ్యక్షులు సిఏ నిరంజన్ చారి మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ లో ముఖ్యంగా పిల్లలపై టీవీ సీరియల్, సెలబ్రిటీ షోలు వాటి దుష్ప్రభావాలు గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తల్లిదండ్రులు మాట్లాడుతూ ధార్మికత, పెద్దల పట్ల గౌరవం, దేశభక్తి, మంచి క్రమశిక్షణ వంటి మార్పులు తమ పిల్లల కు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఇట్టి కార్యక్రమంలో నగర కార్యవాహ చామా మహేశ్వర్ , తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ చిలువేరి రాజశేఖర్ కు ఆత్మీయ సన్మానం



కోరుట్ల(తెలంగాణ పత్రిక)మే 5.కోరుట్ల లోని కుమ్మరి శాలివాహన యువజన సంఘం ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా గెలిచిన చిలువేరి రాజశేఖర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మారుపాక రాజభూమయ్య మాట్లాడుతూ .. చిలువేరి రాజశేఖర్ భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు స్వీకరించాలని కోరారు. న్యాయవాది చిలువేరి రాజశేఖర్ మాట్లాడుతూ.. శాలివాహన సంఘానికి తన సేవలు అందిస్తానని ,నాపై భాధ్యత పెరిగిందనన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మారుపాక రాజ భూమయ్య, ఉపాధ్యక్షుడు దుంపేట రవి, ప్రధాన కార్యదర్శి కేలేటి రాజారాం ,కోశాధికారి చిలువేరి గంగారాం, రాములు,సుధాకర్, మహేష్, జలపతి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్ ఐ సి డెత్ క్లైమ్ పేమెంట్ డాక్యుమెంటు అందజేత

యాచారం మే 05 (తెలంగాణ పత్రిక):–యాచారం మండలం మేడిపల్లి నకర్త గ్రామ నివాసి అయినటువంటి పేద కుటుంబానికి చెందినటువంటి పోలే యాదయ్య తండ్రి లక్ష్మయ్య టైలర్ వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. యాదయ్య తన పేరు మీదుగా 14 ఫిబ్రవరి 2022 ఎల్ఐసి పాలసీ తీసుకోవడం జరిగింది. ఇతను క్షణికావేశంతో అక్టోబర్ 25 –2024 రోజున మరణించడం జరిగింది. ఇతను తీసుకున్న పాలసీ మూడు సంవత్సరాలు కట్టిన తర్వాత మరణించాడు. ఇట్టి పాలసీకి జీవిత బీమా సంస్థ అయినటువంటి ఎల్ఐసి అతని కుటుంబానికి భరోసాగా నిలవడం జరిగింది. యాదయ్య ఇట్టి పాలసీకి నామిని అయినటువంటి తన భార్య అలివేలుకు డెత్ క్లెయిమ్ పేమెంట్ పేపర్స్ సోమవారం ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ పెండ్యాల వెంకటేష్,ఎల్ఐసి ఏజెంట్ దంతుక రమేష్,మేడిపల్లి నక్కర్త గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మొరుగు శివలీల రమేష్ ఆధ్వర్యంలో దాదాపు 16లక్షల విలువ చేసే డెత్ క్లైమ్ పేమెంట్ డాక్యుమెంట్స్ అందించడం జరిగింది.

# కేంద్ర మంత్రికి ఘన స్వాగతం

### శాలువ కప్పి సన్మానించిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్

### జాతీయ రహదారుల అభివృద్ధికి కృషి చేసిన నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు



శంషాబాద్, మే 5 (%%ప్రత్యేక ప్రతినిధి/తెలంగాణ పత్రిక):తెలంగాణ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి చెందిన పలు జాతీయ రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న కేంద్ర రహదారుల మంత్రివర్యులు నితిన్ గడ్కరీకి శంషాబాద్లో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్ తదితరులు మంత్రివర్యులను ఉభయ హస్తాలతో స్వాగతించి శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్ మాట్లాడుతూ, “శంషాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా ఫ్లైఓవర్లు, రహదారుల నిర్మాణం వేగంగా కొనసాగడంలో కేంద్ర మంత్రిత్వశాఖ పాత్ర అపారమని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చూపిన చొరవ అభినందనీయం. ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు నితిన్ గడ్కరీ,నిరంతరం సహకరించినందుకు ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను,” అని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే ఇలాంటి పథకాల ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగవుతాయని, ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## వడగండ్ల వానతో నేలరాలిన వరి పంట రైతుల ధర్నా - ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలి



దుబ్బాక ప్రతినిధి, మే05(తెలంగాణ పత్రిక):వడగండ్ల వానతో చేతికి వచ్చిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని పంట నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ చేగుంట రోడ్డు మార్గంలో వడ్డేపల్లి గుర్రాల సోఫా వద్ద సోమవారం రైతులు ధర్నా చేపట్టారు. రాయపోల్ మండలంలోని రామార%శీ%, సయ్యద్ నగర్, దౌల్తాబాద్ మండలంలోని ఇందుప్రియాల్ గ్రామాల రైతులు బైఠాయించి రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈదురు గాలులు, వడగండ్ల వానతో తాము వేసిన పంట పూర్తిగా నేలరాలినప్పటికీ అధికారులు ఇటువైపు తొంగి చూడకపోవడంతో ఆగ్రహించిన రైతులు రోడ్డుపై ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆరుగాలం తాము కష్టపడి పండించిన పంట కళ్ళముందే రాళ్ల వర్షాలకు నేలరాలడంతో రైతుల ఆందోళన చెందుతూ తమకు పెట్టుబడులు కూడా రాలేని పరిస్థితులు నెలకొన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న రాయపోల్, దౌల్తాబాద్ పోలీసులు అక్కడికి చేరుకొని రైతులను సముదాయించారు. అయినప్పటికీ వారు శాంతించలేదు. వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి తమకు స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ధర్నాను విరమించేదిలేదని తేల్చి చెప్పారు. దీంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు సంబంధిత అధికారులను అక్కడికి రప్పించి రైతులతో మాట్లాడారు. మండల వ్యవసాయ శాఖ అధికారి నరేష్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ రైతులతో మాట్లాడుతూ వడగండ్ల వానకు నష్టపోయిన పంట వివరాలను సేకరించి నివేదికను పై అధికారులకు అందజేసి, పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించే విధంగా కృషి చేస్తామన్నారు. దీంతో రైతులు ధర్నాను విరమించారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామలలో పంట నష్టపోయిన రైతుల వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగేలా

# అధికారులు విధులు నిర్వహించాలి

### సైబర్ మోసాలకు గురైన బాధితులు వెంటనే 1930 సంప్రదించండి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 5: ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యా దగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. అలాగే డయల్ యువర్ సైబర్ నేస్తం కార్యక్రమం ద్వారా సైబర్ నేరగాళ్ళ చేతిలో



మోసపోయిన బాధితులకు సలహాలు సమస్యలు పరిస్కరించబడును. ఎవరైనా బాధితులు సైబర్ మాసాలకు గురి అయితే వెంటనే 1930 గాని,https: //www.cybercrime.gov.in గాని సమాచారం అందించాలని కోరారు. ప్రతి సోమవారం 11గంటల నుండి 2 గంటల వరకు సైబర్ బాధితుల కొరకు డయల్ యువర్ సైబర్ నేస్తం అనే కార్యక్రమం ఉంటుందని మీ సమస్యలు తెలుసుకొనుటకు ఫోన్ నంబరు 871265 8079 కాల్ చేయగలరని తెలిపారు.

## భారతదేశం లో అక్రమంగా నివసిస్తున్న పాకిస్థానీ జాతీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్యకోసం వినతి పత్రం



భీమారం– మేడిపల్లి (తెలంగాణ పత్రిక ) మే 5జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గావ్ లో తీవ్రవాదులు హిందువులపై చేసిన మారణకాండకు గాను కేంద్ర ప్రభుత్వం అక్రమంగా భారత దేశంలో ఉన్న పాకిస్తాన్ వారు దేశం విడిచి వెళ్లాలని సూచించింది... ఇందుకుగాను తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో ఉన్న పాకిస్తాన్ వారిని దేశం నుంచి పంపించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడిపల్లి మండల కేంద్రంలో రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది... ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల అధ్యక్షుడు ముంజ శ్రీనివాస్ మాట్లాడుతూ కాశ్మీర్ లోని పెహల్గావ్ లో హిందువులపై జరిగిన ఉగ్రదాడి చాలా దారుణం... ఈ మారణకాండ సృష్టించిన ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లో విడిచి పెట్టవద్దని... వారికి సహకరిస్తున్న ఈ దేశంలో ఉంటూ ఈ దేశంలోని సమాన ఫలాలు అనుభవిస్తూ పాకిస్తాన్ కి సహకరిస్తున్న వారి వైఖరి మార్చుకోవాలని లేనిపక్షంలో దేశం విడిచి వెళ్లిపోవాలని తెలిపినారు... ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ క్యాథం దశరథ్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ కాటిపల్లి జగన్ రెడ్డి, మామిడి ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసి ఎస్ ఎన్ రెడ్డి, కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నడి జలపతి రెడ్డి మాజీ సర్పంచ్ చిట్యాల సురేష్, కొప్పెర లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి మేకల రాజు, భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షులు గోస్కి మధు, మండల అధికార ప్రతినిధి దాసరి రఘు, భారతీయ జనతా పార్టీ నాయకులు హనుమండ్లు, రఘు, మధు, రమేష్ మరియు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు...

## ప్రజావాణి దరఖాస్తులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి మే 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (96) ఫిర్యాదులు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో చందర్, ఆర్డీఓ వీణ, పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## లేమామిడి జంగం శేఖరయ్య మృతి బాధాకరం

### బీఆర్ఎస్ యువనేత వై. రవీందర్ యాదవ్



కేశంపేట/మే 05/(తెలంగాణ పత్రిక)కేశంపేట మండలంలోని లేమామిడి గ్రామానికి చెందిన జంగం శేఖరయ్య అనారోగ్యంతో మృతిచెందడం పట్ల బీఆర్ఎస్ యువనేత వై. రవీందర్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం శేఖరయ్య గారి నివాసానికి వెళ్లి, వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “శేఖరయ్య మంచి వ్యక్తిత్వం గల వారు. గ్రామ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించిన నాయకుడు. ఆయన మృతి గ్రామానికి తీరని లోటు” అని అన్నారు. రవీందర్ యాదవ్‌తో పాటు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంజి రెడ్డి, మాజీ సర్పంచులు శ్రీశైలం గౌడ్, వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్, నాయకులు జమాల్ ఖాన్, మన్మథ రెడ్డి, వెంకటయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ ఉద్యోగులు ఒకరికొకరు కోఆర్డినేటర్ చేసుకుంటూ నిరక్షరాస్యులను అక్షరాస్తులుగా తీర్చిదిద్దాలి: కలెక్టర్




కామారెడ్డి, మే 5 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన సోమవారం డిస్టిక్ ఆఫీసర్ల కన్వర్జేన్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ స్కూలింగ్ అడల్ట్ ఎడ్యుకేషన్ ఉల్లాస్ మరియు సెల్ఫ్ ఉద్యోగులు ఒకరికొకరు కోఆర్డినేట్ చేసుకుంటూ నిరక్షరాశులను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని తెలియజేయడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ శ్రీ చందర్ డిఐఈఓ శ్రీ సలాం డిఆర్డిఓ శ్రీ సురేందర్ గారు డి పి ఎం శ్రీ సుధాకర్ గారు శ్రీ శ్రీధర్ రెడ్డి పిడి మెప్మా మొదలగు వారు పాల్గొన్నారు

## సుజాతనగర్ మండలం జాతీయ రహదారిపై రైతుల ధర్నా

సుజాతనగరమండలం(తెలంగాణ పత్రిక) మే5: సుజాతనగర్ మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సొసైటీ కేంద్రాలలో కాటాలు ప్రారంభించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ రోజున సుజాతనగర్ మెయిన్ సెంటర్లో వందలాది మంది రైతులతో ఈరోజు నా ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు నల్ల గోపు పుల్లయ్య గారు దిండు లక్ష్మణ్ తంగెళ్ల వెంకటయ్య గారు కత్తి నరసింహారావు శ్రీనివాస్ గడ్డం లక్ష్మణరావు దేవయ్య కొండ తదితరులు రైతులు పాల్గొన్నారు .



## సి ఎం ఆర్ ఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 5): లోని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి క్యాంప్ కార్యాలయం లో క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి గారు,తెలంగాణ రాష్ట్ర మహిళా నాయకురాలు బేబీ స్వర్ణ కుమారి గారు,ముఖ్య అతిదులుగా పాల్గొని 40 లక్షల విలువ చేసే సి ఎం ఆర్ ఫ్ చెక్కుల పంపిణీ మొత్తం 113 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లా రెడ్డి, భూక్యా సురేష్ నాయక్,ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకట రెడ్డి ఖమ్మం రూరల్ మండల నాయకులు,అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు విలపిస్తుంటే కలెక్టర్‌కు బాధ్యత లేదా..?

## - ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతులకు కడగండ్లు - వడగండ్ల బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి - రాళ్ళ వర్షంతో నష్టపోయిన పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి, మే05 (తెలంగాణ పత్రిక): దుబ్బాక నియోజకవర్గం తొగుట మండలంలో వడగండ్ల వర్షంతో చేతికి వచ్చిన పంట నేల రాలిపోవడంతో రైతులు బోరుమని విలపిస్తుంటే, వారికి భరోసా ఇవ్వాల్సిన జిల్లా కలెక్టర్ భూ భారతి మీటింగ్ కు వెల్లడం చూస్తే రైతులపై పాలకులకు ఏ పాటి శ్రద్ధ వుందో అర్థమవుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. వగగండ్ల వర్షంతో తొగుట మండలంలో పంటలకు తీవ్రనష్టం వాటిల్లగా కాన్గల్, లింగంపేటలలో వరి పంటల ను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. లింగంపేటలో సొసైటీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ లో పుష్కలం గా నీళ్లు ఉన్నప్పటికీ సకాలంలో ప్రభుత్వం నీళ్లు విడుదల చేయకపోవడంతో ఆలస్యంగా వరినాట్లు వేయడంతో పంట ఆలస్యమైందన్నారు. పంట నూర్పిడిలో ఆలస్యం కావడంతో నేడు కురిసిన వడగండ్ల వర్షం మూలంగా వరి పంటకు అపార నష్టం వాటిల్లిందన్నారు. లింగంపేట, కాన్గల్, తొగుట, పెద్దమాసాన్ పల్లి, బండారుపల్లి, ఎల్లారెడ్డిపేట, ఘనపూర్, గుడికందుల, గోవర్ధనగిరి తదితర గ్రామాల్లో పూర్తి స్థాయిలో పంట, ఆస్తినష్టం వాటిల్లిందన్నారు. పంట నష్టపోయిన విషయం తెలియగానే రైతులను పరమార్శించి భరోసా కల్పిద్దామని జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేయగా, తాను హుస్నాబాద్ లో భూ భారతి కార్యక్రమంకు వెల్లడం జరుగుతుందని చెప్పడంతో ఖంగుతిన్నానన్నారు. వడగండ్ల వర్షంతో రైతులు విలపిస్తుంటే పంట పొలాలను సందర్శించి రైతులకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత పాలకులకు లేదా అని ఆయన ప్రశ్నించారు. రైతులు కష్టాల్లో ఉండి రోడ్ల మీద విలపిస్తుంటే పాలకులకు పట్టింపులేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. రైతు బీమాకు 4 మాసాలుగా రిన్యువల్ చేయకపోవడంతో రైతులు ధీమా కోల్పోతున్నారన్నారు. పెట్టుబడి సాయం అందకపోవడంతో రైతులు అల్లాడుతున్నారన్నారు. వడగం వర్షం మూలంగా వరి, మామిడి తోటలు, కూరగాయల తొటలు పూర్తి స్థాయిలో దెబ్బతిన్నాయని, ఇంటి రేకులు, కోళ్ల ఫారాల రేకులు లేచిపోయాయని తీరని ఆస్తి నష్టం వాటిల్లిందన్నారు.. చేతికి వచ్చిన పంట నేల పాలవడంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పంధించి ఎకరాకు రూ.35 వేల పంట నష్టపరిహారం ఇవ్వాలని, ఆస్తినష్టమైన వారిని ఆదుకోవాలన్నారు. వరిధాన్యం కొనుగోళ్ల వద్ద ధాన్యం తడిసి ముద్దయ్యాయని తడిసిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, మండల వ్యవసాయాధికారి మోహన్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ కె.హరికృష్ణారెడ్డి, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, దోమల కొమురయ్య, బోధనం కనకయ్య, వెల్పులస్వామి, సుతారి రమేష్, మంగ నర్సింహులు, గొడుగు అయిలయ్య, మంగ యాదగిరి, ఎల్లం, ప్రవీణ్ రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్, అశోక్, మధుసుదన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీధర్, బైరాగౌడ్, రమేష్, మల్లయ్య, నర్సాగౌడ్, కర్ణాకర్, స్వామిగౌడ్, రాములు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ చర్యలకు నిరసనగా 20న

# బీడీ పరిశ్రమ లో జరిగే సమ్మెను విజయవంతం చేయండి

### సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్

కామారెడ్డి ,మే 5 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మే 20న దేశవ్యాప్తంగా దేశవ్యాప్తంగా బీడీ పరిశ్రమ రక్షణకై 1000 బీడీలకు కూలి 750 ఇవ్వాలని 26 రోజులు కారా?నా నడిపించాలని రాజీనామా చేసిన కార్మికులకు కనీస పెన్షన్ 10000 ఇవ్వాలని కార్మికులకు పక్కా గృహాలు కాలనీలో నిర్మించాలని వారి పిల్లలకు స్కాలర్షిప్లు ఇవ్వాలని బీడీ కంపెనీ యాజమాన్యాలు కార్మికుల దగ్గర గుంజుకునే 2000 బీడీలు మాఫీ చేయాలని జరిగే జాతీయ సమ్మెలో బీడీ కార్మికులు అందరూ కూడా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని చంద్రశేఖర్ కోరారు మే 20న జరిగే సమ్మెకు సంబంధించిన నోటీసులను సోమవారం బీడీ యాజమాన్యాలకు సిఐటియు కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. దేశాయ్ వాణి సూపర్ శివాజీ ఠాగూర్ లంగర్ వి ఎస్ ఠాకూర్ దీపక్ గోట్ మార్క్ ఇండియన్ టొబాకో ఈ అన్ని బీడీ కంపెనీల యజమానులకు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది ఈరోజు కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీడీ పరిశ్రమను నాశనం చేసి సిగ్రెట్ కంపెనీలకు ఉపయోగం జరిగే విధంగా చర్యలు చేపట్టిందని దీనివల్ల బీడీ పరిశ్రమపై ఆధారపడిన లక్షలాదిమంది బీడీ కార్మికులు పని దినాలు తగ్గిపోయి రేట్లు పెరుగక దోపిడీకి గురవుతున్నారని అన్నారు బిజెపి ప్రభుత్వం%ఎ% అధికారంలోకి వచ్చిన తర్వాత బీడీ పరిశ్రమపై 18 శాతం జీఎస్టీ వేసి పరిశ్రమ నడ్డి విరిగొట్టిందని అలాగే కార్మికులకు వచ్చే హౌసింగ్ స్కీమ్ ను రద్దు చేసిందని వారి పిల్లలకు ఇచ్చే స్కాలర్షిప్లను ఆపేసిందని అన్నారు ప్రధానంగా ప్రభుత్వ చర్యల వల్ల పని దినాలు నష్టపోయి 26 రోజులు నడవాల్సిన కారణాలు ఈరోజు 10 11 రోజులు మాత్రమే నడుస్తున్నాయి కనీస వేతనం ఒక 1000 బీడీలకు 750 రూపాయలు ఇవ్వాల్సింది పోయి 250 రూపాయలు మాత్రమే యజమానియాలు చెల్లిస్తున్నాయి ప్రభుత్వము కోబ్రా చట్టం పెట్టి పై నుండి ఇబ్బందుల గురిచేస్తుంది తక్కువ పూలే ఇస్తున్న యజమాన్యాల మీద చర్యలు తీసుకోకపోగా యజమాన్యాలు కార్మికులను వేధించడానికి ఉపయోగపడే చట్టాలను కార్మికులకు అనుకూలంగా ఉన్న వాటిని రద్దుచేసి 44 చట్టాలు ఉ ంటే వాటిని రద్దు చేసి నాలుగు కోడ్ బిల్లులు యజమాన్యం అనుకూలంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం తయారు చేస్తా ఉన్నది ఒక్క మన జిల్లాలోనే 1,50,000 మంది కార్మికులు నష్టం పోతున్నారు కనీసం ఈఎస్ఐ హాస్పిటల్స్ సౌకర్యం లేదు పనిచేసే కార్మికుల నుండి కొన్ని పెద్ద బీడీ కంపెనీలు వాళ్ల కష్టార్జితం నెలకు రెండు వేల బీడీలను ఉంటా గుంజుకుంటున్నది రాజీనామా చేసిన కార్మికులకు కనీస పెన్షన్ 600 ,700 రావడం సిగ్గుచేటు అని అన్నారు మే 20న దేశవ్యాప్తంగా జరుగుతున్న



సార్వత్రిక సమ్మెలో బీడీ కార్మికుల ప్రధాన డిమాండ్లైన కనీస వేతనం ఒక 1000 బీడీలకు 750 రూపాయలు ఇవ్వాలని 26 రోజులు కారా?నాలు నడిపించాలనికార్మికులకు పక్కా ఇండ్లు మంజూరు చేయాలని వారి పిల్లలకు స్కాలర్షిప్లు ఇవ్వాలని ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం మంజూరు చేయాలని యజమాన్యాలు అక్రమంగా వసూలు చేస్తున్న 2000 బీడీలను మాఫీ చేయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అరుణ్ రాజనర్సు పురుషోత్తం చక్రపాణి రాములు ప్రభు తదితరులు పాల్గొన్నారు

## హమీద్ కుటుంబాన్ని పరామర్శించిన గాంధీ బాబు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 5 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో గత 12 రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ సోదరుడు యండి జావీద్ బైకు యాక్సిడెంట్లో అకాల మరణం చెందారు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంఛార్జి కొండూరి గాందీ బాబు ఈ రోజు గంభీరావుపేట లొ హమీద్ నివాసమునకు విచ్చేసి వారికి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ ఓదార్చారు జావీద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్, పార్టీ సోషల్ మీడియా శంకర్, మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య, యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు జంగం రాజులు, ఎయంసి డైరెక్టర్ యడబోయన ప్రబాకర్, మల్లయ్య యాదవ్, బంగ్లా రాజు గౌడ్,వెశాల వెంకటి, యండి యెదుల్, టేకుమల్ల ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 50 వేల రూపాయల విలువచేసే పుస్తకాలను గ్రంధాలయానికి ఉచితంగా అందజేత



గోదావరిఖని:మే5( తెలంగాణ పత్రిక ప్రతినిధి ) జీనియస్ పబ్లికేషన్ అధినేత రఘు దీపక వారి కుమారుడు మరియు కూతురు అన్న ప్రసన్న కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్థానిక గోదావరిఖని ప్రభుత్వ లైబ్రరీలో గ్రూప్స్ మరియు ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న స్థానిక నిరుద్యోగ యువతీ యువకుల కోసం యాభై వేయిల రూపాయలు విలువచేసే పుస్తకాలను లైబ్రరీకి గడ్డం మధు ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా రఘు దేపాక మాట్లాడుతూ తాము అందజేసిన పుస్తకాలను కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు వీలైతే ఇంకా మరిన్ని పుస్తకాలను అందజేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీనియస్ పబ్లికేషన్ ఫౌండర్ రఘు దెపాక , ఏ విష్ణు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఈర్ల రమేష్, గడ్డం మధు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు

## తెలంగాణ చేనేత ఆభరణం ప్రపంచ వేదికపై మెరుస్తుంది



కామారెడ్డి, మే 5 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఒక ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలో భాగస్వాములు అవుతున్న మిస్ వరల్డ్ - 2025 గ్రూప్ -2 పోటీదారులు మే 15న ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామం పోచంపల్లిని సందర్శించనున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ వస్త్ర సంప్రదాయాలలో ఒకటైన పోచంపల్లి ఇకపై ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది.హౌ తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పోచంపల్లి, దాని సంక్లిష్టమైన ఇక్కత్ నేత పద్ధతులకు అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకుంది. పోచంపల్లిని యునెస్కో "ప్రపంచంలోని ఉత్తమ పర్యాటక గ్రామం"గా గుర్తించింది. ఇది చేతిపనులు, సంస్కృతి , వారసత్వానికి సజీవ మ్యూజియం. మిస్ వరల్డ్ పోటీదారులు ఇక్కత్ సాంప్రదాయ టై %-% అండ్ %-% డై ప్రక్రియను అనుభవిస్తారు. నిష్ణాతులైన నేత కార్మికులతో సంభాషిస్తారు. హైదరాబాద్ నిజాంలు ఒకప్పుడు అభిమానించిన డబుల్ ఇకాట్ కళాఖండం అయిన ఐకానిక్ టెలియా రుమల్ తయారీని చూస్తారు. ఆచార్య వినోబా భావే నేతృత్వంలోని భూదాన్ ఉద్యమంలో చారిత్రాత్మక పాత్ర పోషించిన ఈ గ్రామం వస్త్ర కళాత్మకత, సామాజిక-సాంస్కృతిక వారసత్వం యొక్క అరుదైన మిశ్రమాన్ని అందిస్తుంది. మిస్ వరల్డ్ వేదిక అపూర్వమైన అంతర్జాతీయ దృశ్యమానతను అందిస్తున్నందున, ఈ ప్రతిష్టాత్మక సందర్శన తెలంగాణ యొక్క గొప్ప చేనేత వారసత్వాన్ని ప్రపంచ పటంలో ఉంచుతుంది. పోచంపల్లి యొక్క శక్తివంతమైన నేత, గ్రామీణ హస్తకళ, సాంస్కృతిక లోతును ప్రదర్శించడం ద్వారా, ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న చేనేత అభిమానులకు భారతదేశ జీవన సంప్రదాయాల యొక్క శక్తివంతమైన వేడుకగా మారుతుంది. ఈ నెల చివర్లో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే కోసం అంచనాలు పెరుగుతున్న కొద్దీ, పోచంపల్లి సందర్శన ఒక హైలైట్‌గా ఉంటుంది.హౌ

## టార్పలిన్ షీట్లు అందుబాటులో ఉంచుకోవాలి: జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 05 (తెలంగాణ పత్రిక): జిల్లాలోని కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామ వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సెంటర్ లో గన్ని బ్యాగ్ లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, వేయింగ్ మెషిన్స్, పాడి క్లీనర్లు, వేసవి కాలం దృష్టి కుండలో తాగునీటి వసతి, అకాల వర్షాలు వల్ల ధాన్యం తడవకుండా టార్పలిన్ షీట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. తేమశాతం చెక్ చేసి తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ వెరిఫై చేశారు. రైతులతో మాట్లాడారు ధాన్యం లోడ్ చెయ్యడం కోసం లారీలు కొరత ఉందని తెలపగా ట్రాన్స్పోర్ట్ కాంటాక్టర్ లతో మాట్లాడి సరిపడినన్ని లారీలు అందుబాటులో ఉంటే విధంగా చూసుకోవాలని అధికారులు ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, సెంటర్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ గా సాబీర్ పాషా ఎన్నిక

### అభినందించిన జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ మరియు క్రీడాసంఘాల బాధ్యులు



కొత్తగూడెం టౌన్ మే 05( తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్వర్యం కొత్తగూడెంలోని హెూటల్ లేపాక్షి లో జరిగిన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చిఎఫ్ ప్యాట్రన్ గా ఏకగ్రీవం గా ఎన్నుకోవటం జరిగింది.ఈ ప్రతిపాదన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్యక్షులు డాక్టర్ జీ .యుగంధర్ రెడ్డి ప్రతిపాదించగా అన్ని క్రీడాసంఘాలు ఏకగ్రీవం ఆమోదించటం జరిగింది .ఈ సందర్భముగా ఎస్.కె.సాబీర్ పాషా మాట్లడుతూ భద్రాద్రి కొత్తగుడెం జిల్లా లో మంచి ప్రతిభావంతులైన క్రిడాకారులు ఉన్నారని ,జిల్లా లో ఒక్క పెద్ద స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించుకోవాలని దానికి షుమారు 46 ఎకరాలు స్తలం అవసరము వుంటుందని తద్వరా అన్నిక్రిడలకు కోచ్ లు ,క్రీడాపరికరాలూ సాధనకు తనవంతు కృషి ఎప్పటికి ఉంటుందని తెలిపారు . ఈ సందర్భములో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్యక్షులు డాక్టర్ జీ .యుగంధరెడ్డి , చైర్మన్ కె.మహిధర్ ,వైస్ ప్రెశిడెంట్ వై . వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పి. కాశి హుస్సన్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ జాయంట్ సెక్రటరి బరిగెల భూపేష్ కుమార్, మట్టపర్తి రమేశ్, జిల్లా రెజ్లింగ్ గౌరవ అద్యక్షులు నాగ సీతారాములు , జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జాయంట్ సెక్రటరి డి.మల్లికార్జున ,సినియర్ అథ్లెట్ ఎండీ .బాబ్జి ,చిఎఫ్ కోచ్ పి .నగేందర్,జిల్లా తైక్వాండోయ్ కార్యదర్శి ఈ.మోగిలి ,జిల్లా కరాటే సెక్రటరి ఇంద్రాల శ్రీదర్ ,జిల్లా కేంద్రం షూటింగ్ సెక్రటరి ఎండీ .అబ్దుల్ నబీ , బాస్కెట్బాల్ కోచ్ బాబు,జిల్లా టేబుల్ టెన్నిస్ జాయంట్ సెక్రటరి రియాజ్ , జిల్లా జూడో అధ్యక్షుడు ఐ.అదినారాయణ , ,జిల్లా వూషూ సెక్రటరి రఘు ,జాయంట్ సెక్రటరి రమేశ జిల్లా సాఫ్ట్బాల్ జాయంట్ సెక్రటరి ఎం.జస్వంత్ బాక్సింగ్ కోచ్ లు సత్తిబాబు ,ఈశ్వర్ , శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

## గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని గీత మాధురి

558 మార్కులు ప్రతిభ సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 05 తెలంగాణ పత్రిక : కంటోన్మెంట్ నియోజకవర్గం లో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మారేదు పల్లి బుస రెడ్డి గూడ భాస్కరరావు గార్డెన్ కు చెందిన విద్యార్థిని గీత మాధురి, మారేడుపల్లి గౌతమ్ మోడల్ స్కూల్లో చదివి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 558 మార్కులు సాధించి తన ప్రతిభ చాటింది. దీంతో ఇంట్లో విద్యార్థిని తల్లిదండ్రులు సునీల్ గాయత్రి ఆమెను అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.



## రాయికల్ లో స్వల్పంగా భూ ప్రకంపనలు

రాయికల్ మే 5 (తెలంగాణ ప్రతిక) రాయికల్ పట్టణంతోపాటు మండల పలు గ్రామాల్లో సోమవారం సాయంత్రం 6 గంటల 49 నిమిషాల నుండి 6 గంటల 50 నిమిషాల మధ్య సమయంలో స్వల్పంగా సుమారు 4 సెకండ్ల పాటు భూ ప్రకంపన శబ్దం ఏర్పడింది.దీంతో ఇంట్లో ఉన్న వారంతా భారీగా శబ్దం రావడంతో ఇంట్లో నుండి బయటకు పరుగులు తీశారు.బయట ఉన్న కొంతమంది భారీ ఎత్తున శబ్దం రావడంతో టపాకాయలు పేల్చారా, బోర్లు వేశారా, రోడ్డు మరమ్మతులు చేపడుతున్నారన్న ఆశ్చర్యం వ్యక్తం చేశారు.



# రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబాటు

## ఉషాన్నపల్లిలో "రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు



పెద్దపల్లి, ప్రతినిధి మే 05 ( తెలంగాణ పత్రిక) కాల్వశ్రీరాంపూర్ మండలం ఉషాన్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం భాగంగా, కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్ర శాస్త్రవేత్తల బృందం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొని, రైతులకు పలు వినూత్న సూచనలు చేశారు. రైతులను రాజులుగా నిలిపేలా అవగాహన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావుపట్ల రైతుల తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైతులు రసాయనాల వినియోగాన్ని తగ్గించడంతో పాటు, తక్కువ యూరియా వాడి నేల ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నారు. పశుపాలనను ప్రోత్సహిస్తూ, వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలుకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు లభించిందని తెలిపారు. ఈ ఏడాది పంటకాలంలో కూడా సాగునీటి లభ్యతకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని, చివరి ఆయకట్టు వరకు నీరు అందించామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సన్నవడ్లకు రూ. 1234 కోట్లు బోనస్ చెల్లిస్తే, ఒక్క పెద్దపల్లి నియోజకవర్గానికే రూ. 59.62 కోట్లు చెల్లించామని తెలిపారు. ప్రస్తుత యాసంగిలో కూడా సన్నవడ్లకు రూ. 500 బోనస్ అందజేస్తామని వెల్లడించారు. సీడ్ కంపెనీల



ద్వారా సీడ్ సాగు చేసిన రైతులకు అధిక ధర కల్పించడంతో పాటు, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20,000 నష్టపరిహారం అందించనున్నట్లు చెప్పారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రైతు భరోసా పథకంలో నాలుగున్నర ఎకరాల వరకు ఎకరాకు రూ. 6,000 చొప్పున నిధులు జమ చేయడం, రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేయడం వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. గతంలో అధికారంలోఉన్న ప్రభుత్వాలు రైతుల కోసం ఏం చేశాయో ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సెలూన్లను మూసివేయాలి

## నాయి బ్రాహ్మణుల కు రుణాలు రాయితీలు కల్పించాలి

### - కులవృత్తులను కాపాడాలి -నాయి బ్రాహ్మణుల కు పేటెంట్ హక్కులు కల్పించాలి - నాయి బ్రాహ్మణుల ప్రదర్శన - అంబేద్కర్ కు వినతి పత్రం - వినూత్నంగా కటింగ్ చేస్తూ నిరసన అసిస్టెంట్ కలెక్టర్ కు వినతి పత్రం -ధర్నా చౌక్ లో సభ

ఖమ్మం మే 5 : తమ జీవనోపాధిని దెబ్బతీస్తున్న కార్పొరేట్ సెలూన్లను వెంటనే మూసివేయాలని , నాయి బ్రాహ్మణుల ను వృతి భివృద్ధి పరంగా రుణా లు , రాయితీలను అందజేయాలని , దెబ్బతింటున్నవృత్తులను కాపాడాలని కోరుతూ ఖమ్మం నగరంలో సోమవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో హాహార్యాలీని నిర్వహించి , ధర్నా చౌక్ లో నిరసన సభ తలపెట్టారు . అంతకుముందు పెవెలియన్ గ్రౌండ్ నుండి జిల్లా పరిషత్ సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించి , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు . ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు కార్పొరేట్ సెలూన్ ల వ్యవస్థకు వ్యతిరేకంగా కటింగ్ చేస్తూ వినూత్న నిరసన ప్రకటించారు . అనంతరం ధర్నా చౌక్ లో జరిగిన నిరసన సభ ఆ సంఘం ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. తొలుత సంఘం అధ్యక్షులు ఎలమందల జగదీష్ నాయి మాట్లాడారు. వేలాది మంది నాయి బ్రాహ్మణులు శతాబ్దాల నుండి కులవృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని , కార్పొరేట్ సెలూన్ల కారణంగా వారి జీవనోపాధి కోల్పోయే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణుల కులవృత్తి పై వారికే పేటెంట్ హక్కు కల్పించి , ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. అదేవిధంగా వృత్తిదారులకు రుణాలు , రాయితీలు కల్పించాలి , పదిలక్షల రూపాయల మేరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడా పెట్టుబడి దారులు , కార్పొరేట్ సంస్థలు ఏర్పాటు చేస్తున్న సెలూన్ లను మూసి వేసేవరకు పోరాటం ఆగదని తెలిపారు. ధర్నాకు సిపిఐ , టిఆర్ఎస్ , బిజెపి , ప్రజా పంథాహామాస్ లైన్ వంటి పార్టీలతోపాటు వివిధ కుల ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొని , మద్దతు ప్రకటించారు. బిజెపి నుండి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల న్యాయమైన డిమాండ్లకు తమ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. వారి కులవృత్తిపై వారికే పేటెంట్ హక్కు ఉండే విధంగా తమ పార్టీ కృషి చేస్తుందని హామీని ఇచ్చారు. టిఆర్ఎస్ నాయకుడు మురళీకృష్ణ మాట్లాడుతూ మేడిన్ ఇండియా , మేకింగ్ ఇండియా అంటూ నినాదాలు ఇచ్చే పాలకులు నాయి బ్రాహ్మణుల కులవృత్తి దెబ్బ తినకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తమ వంతు మద్దతు , సహకారం ఉంటుందన్నారు. సిపిఐ నాయకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థ సకల కుల వృత్తులను దెబ్బతీస్తుందని , కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా సంఘటిత పోరాటాలు చేయాలని తెలిపారు. ప్రజా పంథా మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల న్యాయమైన డిమాండ్లకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఏ సమయములోనైనాసంఘీభావం ప్రకటించడానికి సిద్ధంగా ఉంటామన్నారు. చాకలి ఎస్సీ సాధన కమిటీ అధ్యక్షురాలుహాకొత్త కుండ్ల శ్రీలక్ష్మిమాట్లాడుతూ ఎలాంటి అనుమతులు మరి ఎలాంటి వృత్తి పన్నులు లేని కారణంగానే అగ్రవర్ణాలు సైతం నాయి బ్రాహ్మణ కులవృత్తిపై దృష్టి సారించి , కార్పొరేట్ స్థాయి సెలూన్లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్పొరేట్ సెలూన్లను మూసివేయాలి అంటే మనం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కులవృత్తుల ఫెడరేషన్లకు నిధులు






ఇచ్చి ఆయన వృత్తులపై ఆధారపడ్డ నిరుపేద వర్గాలను ఆదుకోవాలని కోరారు. ముదిరాజ్ మహాసభహాజిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా నాయి బ్రాహ్మణులు సమస్యల సాధన కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. బూర్జువా పార్టీలు , బూర్జువ సంఘాలు మన సమస్యలు పరిష్కరించవని గమనించాలన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి బి నంగారా బేరి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్ మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో నేపథ్యంలో అన్ని రకాల కుల వృత్తులు దెబ్బ తిన్నాయని , మిగిలిన వృత్తుల పరిరక్షణకు కుల ప్రజా సంఘాలతో పాటు ప్రతి ఒక్కరూ సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. మహబూబాబాద్ కుచెందిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు డాక్టర్ దయానంద్ మాట్లాడుతూ దిశా నిర్దేశం చేసే ఖమ్మం నుండి ఇలాంటి ఉద్యమం మొదలుకావటం అభినందనీయమని , దీనిని రాష్ట్రస్థాయిలో విస్తరింప చేయాల్సిన అవసరం ఉందన్నారు. తొలుత నాయిబ్రాహ్మణుల కులదైవం ధన్వంతరి కిహాపూలమాలలు వేసి , ప్రార్ధన చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి నాయి బ్రాహ్మణుల డిమాండ్ల తో రూపొందించిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలు , ఆయా సంఘాల నాయకులు డాక్టర్ శీలం పాపారావు , సన్నే ఉదయ ప్రతాప్ , ఆవుల అశోక్ , సామాజికవేత్త కొత్తపల్లి రవి ( హైదరాబాద్ ) జిల్లా నాయకులు నగర నాయకులు మండల నాయకులు సంఘ సభ్యులు , తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## ప్రాజెక్టు ప్రాన్ పబ్లిక్ రీడ్రెస్సల్

# అసోసియేటెడ్ ద్వారా ఉచిత వైద్య సేవలు

ఉమ్మడి వరంగల్ జిల్లా మే 05 (తెలంగాణ పత్రిక) ప్రాజెక్ట్ ప్రాన్ పబ్లిక్ రీడ్రెస్సల్ అసోసియేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఉచిత వైద్య సేవలు చట్టపరమైన అవగాహన శిబిరాలు వర్కనెట్‌వర్క్ చక్రవర్తీ హాస్పిటల్ హన్మ కోండ సహకారంతో జికె నామ్ ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుప్రియా రత్న కుమార్ గౌడిపేరు, లండన్, ఎం ఆర్ సి యు ఎస్ ఏ లోని న్యూజెర్సీ నుండి డాక్టరేట్ అందుకుంది, ఎన్జీవో 13 రాష్ట్రాల్లో న్యూఢిల్లీ లోని ప్రధాన కార్యాలయంతో వివిధ ప్రాజెక్టులతో పనిచేస్తోంది, రిగార్డింగ్ నెంబర్.725, తెలంగాణలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సహకారం ద్వారా ఈ ప్రాజెక్టును నిర్వహిస్తోంది. ఈ ప్రాజెక్ట్ సమాజంలో సామాజిక వ్యతిరేక కార్యకలాపాలను నిర్మూలించడానికి వైద్య సేవల ద్వారా ప్రజలకు మద్దతు ఇవ్వడానికి సహాయపడుతుంది. ఆరోగ్య కార్డుతో లభించే సేవలు ఉచిత ఓపిడి కన్సల్టేషన్లు, డయాగ్నస్టిక్ పరీక్షలపై డిస్కౌంట్లు 50%,చికిత్స ఖర్చులపై రాయితీలు 50%, ఉచిత ఆరోగ్య శిబిరాలు అవగాహన కార్యక్రమాల్లో ప్రాధాన్యత అత్యవసర వైద్య సహాయానికి మార్గనిర్దేశం డాక్టర్ తారున్ కుమార్ రెడ్డి (క్రిటికల్ కేర్), డాక్టర్ ఏవి మోహన్ రెడ్డి ఎం.ఎస్ జనరల్ సర్జన్)డాక్టర్ ఎ. చంద్రికా రెడ్డి (ఎంఎస్ జనరల్ సర్జన్), డాక్టర్ రామకృష్ణ (ఎండి జనరల్ మెడిసిన్), డాక్టర్ పాద్మాజా (క్రిటికల్ కేర్)

అర్హత:1. వికలాంగులు 2. అనాథలు 3. అన్ని బిపిఎల్ హోల్డర్లు 4. ఒంటరి మహిళలు 5. డెస్టిట్యూట్స్6. తక్కువ ఆదాయ కుటుంబాలు 7. క్రమమైన ఆరోగ్య సంరక్షణకు నోచుకోలేని వ్యక్తులుగుర్తింపు ఆదాయ పత్రాలు (అవసరమైతే)ఎలా దరఖాస్తు చేయాలి:మే 15 – ఆగస్టు 15, 2025 మధ్య అన్ని మండలాలలో పంచాయతీ కార్యాలయం మా నమోదు




కేంద్రాన్ని సందర్శించండి. తద్వారా అవసరమైన పత్రాలు (గుర్తింపు కార్డు, ఆదాయ ధ్రువీకరణ మొదలైనవి) తీసుకురావాలి. మా లక్ష్యం:ఆర్థిక సమస్యల కారణంగా ఎవ్వరూ మౌలిక ఆరోగ్య సేవలకు, చట్టపరమైన సేవలు దూరంగా ఉండకూడదు అనే నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. మనమంతా కలిసి ఆరోగ్యవంతమైన, చట్టపరమైన సమానత్వమున్న సమాజాన్ని నిర్మించుకుందాం.

మరిన్ని వివరాల కోసం:సంప్రదించండి:
7207024416/9581226703
ఇమెయిల్:
gktrustnaam@gmail.com-www.gktrustnaam.org

# డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రను విజయవంతం చేద్దాం

### - హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపు

### - రైతు వేదికలో పోస్టర్ ఆవిష్కరణ..

చిగురుమామిడి,మే05:(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతు వేదికలో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర గోడ పత్రిక ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా కంది తిరుపతిరెడ్డి హాజరై మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర హుస్నాబాద్ నియోజకవర్గంలోని గత కొన్ని రోజులుగా భీమదేవరపల్లి,సైదాపూర్ మండలాలను లో డ్రగ్స్ నిర్మూలన పోరి యాత్రను విజయవంతం చేసుకుని చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాలకు డ్రగ్స్ పై అవగాహన కల్పించడం కోసం ఒక మహోత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ నాయకులకు అభినందనలు తెలిపారు అదేవిధంగా మన చిగురుమామిడి లోని అన్ని గ్రామాలలో ఉన్న మహిళ లు మరియు ప్రజా ప్రతినిధులు పార్టీలకు అతీతంగా పాల్గొని ఈ డ్రగ్స్ నిర్మూలన పోరి యాత్రలో భాగస్తులు కావాలని కోరారు. ఈ డ్రగ్స్ తీసుకోవడం వల్ల విద్యార్థులు యువతి,యువకులు శారీరకంగా,మానసికంగా,సామాజికంగా నష్టపోతు తల్లిదండ్రుల కష్టాలను గుర్తించకుండా చిన్నతనంలోనే ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ తో పాటు ఆన్లైన్ బెట్టింగ్స్,లోన్ యాప్స్ తదితర అంశాలను వివరించుటకు గ్రామంలోకి వస్తున్నటువంటి జేఏసీ నాయకులు, మహిళా సంఘాల తో పాల్గొని చిగురుమామిడి మండలాన్ని డ్రగ్స్ నిర్మూలన మండలం గా చేయాలని తెలంగాణ రాష్ట్రములోనే ఆదర్శ మండలంగా మారాలని



కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వా లక్ష్మారెడ్డి,నియోజకవర్గ కోఆర్డినేటర్ ద్యాగల సారయ్య,గీకురు రవీందర్, లక్ష్మారెడ్డి సిపిఐ నాయకులు, లక్ష్మీ సిపిఐ నాయకురాలు,అంజయ్య బిఆర్ఎస్ నారాయకులు, జేఏసీ నాయకులు చెప్యాల ప్రకాష్, ఉప్పుల కుమారస్వామి,కోదూరు శ్రీదేవి,వేముల జగదీష్, సత్యనారాయణ రెడ్డి,చిట్టిమల్ల రవీందర్,పోటు మల్లారెడ్డి,ఎపిఎమ్ సంపత్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సంపత్,సత్యనారాయణ వెంకటమల్లు,వెంకటేశ్వర్లు మండల సమాఖ్య నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఐదుగురు పేకాట ఆడుతుండగా అరెస్ట్

### రూ 8,800/- నగదు, పేకాట ముక్కలు, నాలుగు మొబైల్ ఫోన్లో, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం- టూ టౌన్ సీఐ సిహెచ్ కరుణాకర్ రావు

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 05 :– ఆదిలాబాద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, విచారణఆసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపలనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, ఈరోజు ఆదిలాబాద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో లారీ అసోసియేషన్ ఏరియా వద్ద పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేయగా సంఘటన స్థలంలో పేకాట ఆడుతూ ఐదుగురు నిందితులు పట్టబడ్డారని తెలిపారు. వారి వద్ద నుండి రూ 8,800/– నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలు, స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. వారి పేర్లు సిరాజ్ ఖాన్, షేక్ హుసేన్, సందీప్, షబ్బీర్ ఖాన్, షేక్ మునీర్ వీరందరూ లారీ ఓనర్లు డ్రైవర్లు గా ఉన్నారని తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు ఆదిలాబాద్ రెండవ పట్టణ



పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించడానికి లేదని, నిర్వహించిన వారిని ఉపేక్షించేది లేదని, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం

నర్సంపేట మే 05 (తెలంగాణ పత్రిక) భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని డిమాండ్ చేస్తూ... నర్సంపేట డిప్యూటీ తహసిల్దార్ రేణుక కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు గూడూరు సందీప్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో పాకిస్తాన్, బంగ్లాదేశ్ రోహింగ్యా దేశాలకు చెందిన వ్యక్తులు అక్రమంగా నివాసం ఉంటూ, పౌరసత్వం లేని పరిస్థితుల్లో అబద్ధ పత్రాలతో ప్రభుత్వ సేవలను పొందుతున్నారని మాకు సమాచారం అందింది. ఇది రాష్ట్ర భద్రతకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని భావిస్తున్నాము. అందువల్ల మీ అధికార పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న ఈ విదేశీ అక్రమ వలసదారులపై వెంటనే విచారణ జరిపి, వారిని గుర్తించడముతో పాటు, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి వారిని తక్షణమే వెనక్కి పంపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కి విన్నపించుకోవడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు,



సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత సీనియర్ నాయకులు దుగ్యాల సమ్మయ్య మల్యాల సాంబమూర్తి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శి సామల ప్రవీణ్ కుమార్, చేను నరేష్,వేల్పుల విక్రం బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షుడు కొంకిసా విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్, బీజేవైఎం కార్యదర్శి చిలివేరు అన్వేష్, చొప్పరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన

# చేపట్టాలని నిర్ణయం సహాసోపేత నిర్ణయం

### బీజేపీ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కొప్పుల యాదిరెడ్డి వర్కుడుపెల్లి గ్రామం

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 5.: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కుడు పెల్లి గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచడంతో పాటు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రజాభిప్రాయం మేరకు, సామాజిక సమరసతను దృష్టిలో ఉంచుకుని జనగణనలో భాగంగా కులగణన చేయాలని నిర్ణయించడం గొప్ప నిర్ణయమన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా అని విమర్శించారు. అధికారం లేనప్పుడు బీసీల పేరుతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందన్నారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కుల గణన పేరుతో స్వార్థపూరిత రాజకీయాలకు తెరలేపాయన్నారు. దీన్ని రాజకీయ



అస్త్రంగా వాడుకుని ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు ప్రయత్నం చేయడం దుర్మార్గం అన్నారు. ప్రజాప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందన్నారు. అన్ని అగ్ర వర్ణ పేదలకు కూడా రిజర్వేషన్ లో ఇబ్బంది లేకుండా 10 శాతం రిజర్వేషన్ కల్పించి నిజమైన పేదలకు ప్రభుత్వం యొక్క ఫలాలు అందేలా కేంద్రం ప్రభుత్వం అన్ని రకాలుగా పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

# దేశవ్యాప్తంగా కులగణన నిర్ణయం... సాహసోపేతం

## బీజేపీ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కందుల తానేష్ గౌడ్




తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 5. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచడంతో పాటు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రజాభిప్రాయం మేరకు, సామాజిక సమరసతను దృష్టిలో ఉంచుకుని జనగణనలో భాగంగా కులగణన చేయాలని నిర్ణయించడం గొప్ప నిర్ణయమన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా అని విమర్శించారు. అధికారం లేనప్పుడు బీసీల పేరుతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందన్నారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కుల గణన పేరుతో స్వార్థపూరిత రాజకీయాలకు తెరలేపాయన్నారు. దీన్ని రాజకీయ అస్త్రంగా వాడుకుని ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు ప్రయత్నం చేయడం దుర్మార్గం అన్నారు. ప్రజాప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందన్నారు. అన్ని అగ్ర వర్ణ పేదలకు కూడా రిజర్వేషన్ లో ఇబ్బంది లేకుండా 10 శాతం రిజర్వేషన్ కల్పించి నిజమైన పేదలకు ప్రభుత్వం యొక్క ఫలాలు అందేలా కేంద్రం ప్రభుత్వం అన్ని రకాలుగా పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

# ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన గుడుంబా బాధితుల యువకులు

గొల్లపల్లి మే 05(తెలంగాణ పత్రిక) గొల్లపల్లి మండల కేంద్రంలో అక్రమంగా గుడుంబా బట్టీలు కాస్తున్న వారి వలన గొల్లపల్లి పట్టణంలో చాలామంది మధ్యతరగతి కుటుంబాలు గుడుంబా తాగి అనారోగ్యానికి గురి అయ్యి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని మరియు కొందరు దానికి బానిసగా అయి వారి కుటుంబాలను రోడ్డుపై పడే పరిస్థితిలు ఉన్నాయి గుడుంబా వలన ప్రజలు దాన్ని సేవించి అనారోగ్యానికి గురవుతున్నారు వారిని వారి ప్రాణాలను కాపాడవలసిందిగా కోరుతూ,కొందరు అక్రమంగా గుడుంబా కాస్తూ విచ్చలవిడిగా పక్కన ఉన్న గ్రామాలకు సరఫరా చేస్తున్నారు దీనిపై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం శూన్యం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు అందువలన దీనిపై సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధ్యత కుటుంబాల యువకులు ఎవరైతే అక్రమంగా గుడుంబా కాస్తున్నారు వారిపై తూతు మంత్రంగా కాకుండా కఠినంగా వ్యవహరించి గుడుంబా కాయకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన బాధితులు కుటుంబాల యువకులు, కోరుతున్నారు

# అర్జీ1 ఏరియాలో త్వరలో "జాబ్ మేళా"

## - ఆర్జీ. 1 జిఎం డి. లలిత్ కుమార్



గోదావరిఖని:మే5( తెలంగాణ పత్రిక ప్రతినిధి). గోదావరిఖని మరియు పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశములు కల్పించుటకు తెలంగాణా రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం – సింగరేణి సి%ఁ%ఎం.డి ఎన్. బలరాం ఐఆర్ఎస్ సూచనల మేరకు రామగుండం ఏరియా1లో త్వరలో "జాబ్ మేళా" కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించుటకు ఈరోజు ఆర్జీ. 1 జిఎం డి. లలిత్ కుమార్ అధ్యక్షతన సమావేశ హాలు నందు ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా జియం తెలియజేస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా తలపెట్టిన "జాబ్ మేళా" కార్యక్రమానికి సంబందించిన పనుల పురోగతి గురించి చేపట్టవలసిన ప్రణాళికల గురించి అధికారులతో సమీక్షా నిర్వహిచడం జరిగింది. ఇట్టి "జాబ్ మేళా" కు సంబందించి హైదరా బాదుకు చెందిన 80 నుండి 100 ప్రైవేటు కంపెనీలు పాల్గొనటం జరుగుతుందని తెలిపారు. ఈ కంపెనీలలో వివిధ రకాల ఉద్యోగ అవకాశాలకు సంబందించి కంపెనీల యొక్క ప్రతినిధులు పాల్గొనటం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కంపెనీలలో పని చేయుటకు ఆసక్తి అర్హత కలిగిన నిరుద్యోగ యువతను ఎంపిక చేసి వారికి ఉద్యోగ ఆవకాశాలు కల్పించుటకు త్వరలో ఇంటర్వ్యు ఆధారంగా ఎంపిక చేసి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతందని తెలిపారు. ఇట్టి "జాబ్ మేళా" నిర్వహణకు సంబందించిన అన్ని రకాల వసతులు, ఏర్పాట్లను పకడ్బందిగా నిర్వహించాలని ఎక్కడ కూడా ఇబ్బందులు కలుగకుండా సజావుగా జరుగు విధంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జియం లలిత్ కుమార్ సంబంధిత అధికా రులకు ఆదేశాలు జారి చేసారు. కావున ఆసక్తి గల నిరుద్యోగ యువతి యువకులు పదవ తరగతి నుండి పిజి, సాంకేతిక విద్య మరియు ఇతర పై చదువులు చదివిన వారు 2 పాస్ పోర్ట్ సైజ్ పొటోలు, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాఫిలతో అర్జీ .1 జివిటిసి నందు ధరఖాస్తులను స్వయంగా అందజేయగలరని జియం తెలియజేసారు. ఇతర వివరాలకు సెల్ నెం. 9491144252 నెంబరుకు సంప్రదించగలరు. యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులుహో ఆంజనేయులు, ఆంజనేయ ప్రసాద్, వర ప్రసాద్, లక్ష్మి రాజం, ధనలక్ష్మి బాయి, రాజేష్ కుమార్, అశోక్ రావు, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ సేవలకు అభినందలు తెలిపిన నాయకులు



మునగాల – ప్రతినిధి, మే 5, (తెలంగాణ పత్రిక ) రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు, డ్రగ్స్ రహిత మండలంగా ఉండటం కోసం యువత చెడు మార్గాలు పట్టకుండా విధి నిర్వహణలో నిజాయితీగా వారికి సూచనలు సలహాలు ఇస్తూ యువతను మేల్కొల్పే విధంగా పనిచేస్తున్న మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో సన్మానించినారు. రాజకీయాలకతీతంగా చట్టప్రకారం విధులు నిర్వహించాలని ఎస్సై నీ కలిసిన వారిలో సూచనలు చేసి అభినందనల తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెపంగు రమేష్, పాస్టర్ ఇస్మాయిల్,మంద ఏసుపాదం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.




తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 05 :– బోథ్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డులు, సిబ్బంది పనితీరు పై తనిఖీ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట వేయాలని ఆదేశం.సోమవారం సాయంత్రం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ బోథ్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మొదటగా పోలీస్ స్టేషన్ పరిసరాలను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాలపై వాటి ప్రస్తుత స్థితిగతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా గట్టిగా గస్తీ నిర్వహిస్తూ ఆరికట్టాలను సూచించారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రికార్డుల నిర్వహణ తప్పకుండా నవీకరిస్తూ ఉండాలని, ఎటువంటి పెండెన్సీ లేకుండా రికార్డుల నిర్వహణ చేయాలనే సూచించారు. పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించి బాధితుల పట్ల వ్యవహరించే తీరును, ఫిర్యాదులను పరిష్కరించే తీరును పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ క్రమశిక్షణతో విధులను నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో మమేకమై సత్సంబంధాలను మెరుగుపరుచుకుంటూ, ఎలాంటి రిమార్కులు లేకుండా, ప్రజలలో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే విధంగా విధులను నిర్వర్తించాలని సూచించారు. డయల్ 100, బ్లూ కోర్ట్ సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ సమాచార సేకరణలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోథ్ సిఐ వెంకటేశ్వర రావు, ఎస్సై ప్రవీణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి

## వేములవాడ ఆలయ రొడ్డు విస్తరణ, భూ సేకరణ పనుల పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



సిరిసిల్ల,మే 05,(తెలంగాణ పత్రిక) ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వేములవాడ ఆలయ రొడ్డు విస్తరణ, భూ సేకరణ పనుల పై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, వేములవాడ ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి అవసరమైన భూసేకరణ చేసేందుకు తొలగించాల్సిన సర్వే చేసి తొరగ అందించాలని, విధుల్లో అలసత్వం వహించిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 315 ఇండ్ల నిర్మాణాల ప్రతిపాదనలను 4 టీం ల ఇంజనీరింగ్ అధికారుల ద్వారా ఇప్పటి వరకు 257 ఇండ్లకు సంబంధించిన సర్వే పూర్తి చేసినట్లు, మిగిలినవి వీలైనంత త్వరగా అందిస్తామని అధికారులు తెలిపారు. భూ సేకరణ చట్టం 2013 సెక్షన్ 12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు మనకు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకొని వారంలో మొత్తం భూ సేకరణ సర్వే పొరపాట్లు జరగకుండా పూర్తి చేసి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే అవార్డులు అందచేస్తామని అన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధ భాయి, ఈ ఈ ఆర్%ఁ%బి రమణయ్య, వేములవాడ మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఓంకార్ శత జయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– మే 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా,మే 12 న మచ్చాపూర్ లో జరుగు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవ ప్రారంభ సభను విజయవంతం చేయాలని,మే 5– 2025 రోజున గూడూరు మండల కేంద్రంలో, అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సభకు సంబంధించిన వాల్పోస్టర్ (గోడపత్రిక)లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో ఎం సిపిఐ(యు) పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్, కంచ వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, మాట్లాడుతూ.. తెలంగాణ పల్లెల ప్రజలు దశాబ్దాలుగా దొరలు, భూస్వాముల దోపిడీలకు అసమానతలకు వెట్టి చాకిరికి బలవుతున్న సమయంలో, వెట్టి చాకిరి నిర్మూలించాలని భూస్వాముల ఆగడాలు నశించాలని, దున్నేవానికి భూమి కావాలని, ఆంధ్ర మహాసభ పిలుపునిచ్చారు. ప్రపంచ గర్వించదగ్గట్టుగా జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమి, భుక్తి, విముక్తికై సాగుతున్న మహత్తర పోరాటంలో, కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ అమోఘమైన పాత్ర వహించారు. ఆయన జన్మించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా శతాజయంతి వార్షికోత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా, సంవత్సరం పాటు సభలు, సమావేశాలు కామ్రేడ్ ఓంకార్ జ్ఞాపకార్థం చేపట్టాలని, రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. అందులో భాగంగా మే 12 రోజున, కామ్రేడ్ ఓంకార్ భారీ స్తూపం మచ్చాపూర్ లో ప్రారంభ బహిరంగ సభ విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో కుల, మత ప్రాంతీయ, స్వార్థపూరిత రాజకీయాలు స్వైర విహారం చేస్తున్నాయి. రాజకీయం అంటేనే సేవా భావం పోయి, వ్యాపార భావంగా మార్పిడి జరిగిందని, రాజ్యాంగం, రాజ్యాంగ వ్యవస్థ స్వార్థ ప్రయోజనాలకు ధ్వంసం చేయబడుతుంది. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఆకలి చావులు, ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. విద్యా, వైద్యం కార్పొరేట్ బారాలతో బంధించబడింది. మతోన్మాదం పెట్రేగిపోతుంది. కులాల కుంపటి ఇంకా రాసుకుంటూనే ఉంది. ఇలాంటి సంక్లిష్టమైన పరిస్థితుల్లో కుల, మతాల, అసమానతలు లేని నవ సమాజం కోసం, వర్గ రైతు సమాజం కోసం అహర్నిశలు పోరాడిన అమరజీవి, కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి సందర్భంగా ఆయన పోరాట స్ఫూర్తితో ప్రజలను చైతన్యవంతం చేసి, ప్రజా పోరాటాలు నిర్మించాలని ఈ బహిరంగ సభకు గోరేటి వెంకన్న, ఎమ్మెల్సీ ప్రజా వాగ్గేయకారులు కామ్రేడ్ మంగాత్రామ్ పాస్లా, ఆర్ఎంపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి (పంజాబ్) కామ్రేడ్ మద్ది కాయల అశోక్, ఎం సి పి ఐ (యు) జాతీయ కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం ఎమ్మెల్యే ,కామ్రేడ్ జే.వి. చలపతిరావు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు, కామ్రేడ్ జయరాజు ప్రజాకవి, తదితర నాయకులు పాల్గొంటారని, ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈనాటి కార్యక్రమంలో పార్టీ నాయకులు బందేలా వీరస్వామి, కటకం బుచ్చి రామయ్య, గుండగాని సత్తయ్య, చంద్రయ్య, బి. సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజ్పేయి అజాతశత్రువు



కామారెడ్డి ,మే 5,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన బీజేపీ జిల్లా కార్యాలయంలో విరాసత్ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించండం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు లోకా భూపతి రెడ్డి మాట్లాడుతూ భారత రాజకీయాల్లో అజాత శత్రువుగా పేరొంది ప్రతి పక్ష నాయకులతో సైతం మన్ననలు పొందిన గొప్ప నేత అటల్జీ అని, ప్రతిపక్ష నాయకుడిగా ఉండి ఐక్యరాజ్య సమితిలో భారత దేశం తరుపున పాల్గొని అనర్గళంగా మాట్లాడారు అని, దాదాపు 28 రాజకీయ పార్టీలతో పూర్తికాలం సంకీర్ణ ప్రభుత్వం నడిపిన గొప్ప నాయకుడు అని, జాతీయ రహదారుల నిర్మాణం, గ్రామాలను అనుసంధానం చేస్తూ ప్రధాన మంత్రి సడక్ యోజన, రైల్వే వ్యవస్థ పటిష్టం వంటి సాహసోపేత నిర్ణయాల వల్ల వాటి ఫలితాలు ప్రస్తుత సమాజం పొందుతున్నామని అన్నారు. పాకిస్తాన్ తో కార్గిల్ యుద్ధం చేసి విజయం సాధించి సరియైన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. ారతీయ జనతా పార్టీ 2 సీట్ల నుండి దేశం లోనే అత్యధిక సీట్లు పొంది, 17 రాష్ట్రాల్లో అధికారంలో కి వచ్చింది అంటే సిద్ధాంత పరంగా ఆ మహనీయుడు చూపిన బాట వల్లే సాధ్యం అయ్యింది అని అన్నారు. ( ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరుణతార బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి రంజిత్ మోహన్ కార్యదర్శి నరేందర్ రెడ్డి రాము మోటూరి శ్రీకాంత్ సంతోష్ రెడ్డి వేణు సురేష్ శ్రీనివాస్ రవీందర్ లక్ష్మీనారాయణ తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు




చిగురుమామిడి,మే05(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్ తండ్రి నారాయణ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకవరం శివప్రసాద్,గుండ శ్రీనివాస్ లు సోమవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మల్లం సదానందం తల్లి బాలవ్వ,చెరుకు సమ్మయ్య తండ్రి చేరుకు ఐలయ్య ఇటీవల అనారోగ్యాలతో మృతిచెందగా వారి కుటుంబాలను వారు పరామర్శించి మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ఓదార్చారు. ఆధర్య పడొద్దని బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పొలవేణి రాములు, చెరుకు రంజిత్,చెరుకు అభిషేక్ చెరుకు అజయ్,తదితరులు ఉన్నారు.